A-000460

సంపుటము– IX
నెం. 5

21 నవంబరు, 1997
శుక్రవారము,
(శక సం. 1919
కార్తీకం – 30)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | పేజి. నెం. |
|---|---|
| 1. సభాకార్యక్రమం : వాయిదా తీర్మానముల అనుమతి గురించి : | 367 |
| 2. ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు | 380 |
| 3. సభాకార్యక్రమం : | 402 |
| 4. జీరో అవర్ | 409 |
| 5. అర్జీల సమర్పణ | 432 |
| 6. ప్రకటన : గ్రామ పంచాయితీల సమస్యలపై : | 434 |
| 7. సభాసమక్షములో ఉంచిన పత్రములు : | 447 |
| 8. సభాసమక్షములో పెట్టబడిన పత్రములు : | 448 |


(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1998

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల శ్రేణి పట్టిక | : | శ్రీ ఎ. వి. సూర్యనారాయణరాజు |
| | : | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కర్రాసుబ్బారెడ్డి |
| | : | శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ |
| | : | శ్రీ ఢి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | : | శ్రీ అహమద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి. అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. వి. సత్యనారాయణ |
| | : | శ్రీ కె. వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | : | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | : | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | : | శ్రీ ఆర్. అంజయ్య |
| | : | శ్రీ సయ్యద్ అహమద్ |
| | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | : | శ్రీమతి వి. జయకుమారి |
| | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | : | శ్రీ పి. కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ వి. లక్ష్మీనారాయణ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్యలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(పన్నెండవ సమావేశము: ఐదవరోజు)

---

శుక్రవారము, నవంబరు 21, 1997

---

(సభ ఉదయం 9·00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

సభాకార్యక్రమము:
వాయిదా తీర్మానముల గురించి

శ్రీ పి·జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్):– మీరు వాస్తవాలు చెప్పడం లేదు· అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు మోహనబాబుగారితో మాట్లాడతామన్నారు· మాట్లాడలేదు· వారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు· మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి·

శ్రీ ఎం·కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, నిన్న మేము ఈ విషయం చెప్పాము· ఇందులో ముఖ్యమంత్రిగారి ఫోటో వుంది· మేము మీకు నోటీసు యిచ్చాము·

మిస్టర్ స్పీకర్:– నేను ఎలవ్ చేయను· మీరు కూర్చోండి·

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారు మోహన్‌బాబుతో మాట్లాడలేదు· వారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు· ఇందుకు నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలి· రాష్ట్రంలో శాంతిభద్రతలులేవు·

Mr.Speaker:- Yes, I have received three notices for adjournment motion. Let me read out.

(Interruptions)

I don't allow any one. The first notice for adjournment motion was given by Mr.G.Muddu Krishnama Naidu with regard to the allotment of funds to the pending projects of Rayalaseema, particularly, to Galeru-Nagari, Sujala-Sravanthi and Handri-Neeva and to utilise the surplus Krishna water by May, 2000 A.D., according to Bachavat award and it has been disallowed. You give notice under rule 304, I will consider it. The second notice for adjournment motion was given by Sri P.Janaradhan Reddy, Sri M.Kodanda Reddy, Sri K.Lakshmi-narayana, Sri K.Bapi Raju, Dr.D.L.Ravindra Reddy, J.C.Diwakar Reddy, Sri K.R.Suresh Reddy, Sri E.Pratap Reddy, Sri D.S.Redya Naik, Sri N.Venkata Rama Raju, Sri Gade Venkat Reddy, Sri G.Venkat Reddy, Sri S.Sambaiah, Sri T.Jeevan Reddy, Sri N.Varadarajula Reddy and Sri Y.S.Vivekananda Reddy with regard to the statement given by Sri Mohan Babu, M.P., alleging serious allegation on the bomb blast accident which took place at Jubilee Hills. It has been disallowed.

The third notice for adjournment motion was given by Sri P.Ramaiah, Sri N.Raghava Reddy, Sri Ch.Raji Reddy, Sri J.Ranga Reddy, Sri N.Ram Mohan Rao, Sri M.A.Gafoor, Smt.P.Bharati, Sri K.Bojji, Sri K.Ramulu, Sri S.Venkata Veeraiah and Sri T.Chenchaiah with regard to privatisation of A.P.S.E.Board as it would affect the people in the State and are observing dharnas and processions including the one to be held at Hyderabad on 21-11-97. It has been disllosed.

Now, I will take up question hour.

(Interruptions)

శ్రీ వి.జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఈ సభలో అవాస్తవాలు చెప్పారు.

శ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల):- ఇది రాజకీయ కుట్ర.

Mr.Speaker:- You may raise it during Zero hour.

(interruptions)

I will convert it into rule 304 and post it.

(Interruptions)

Every time, I cannot give time, we have got lot of business in the agenda. Eventhough, you may not like it, I don't allow anything today, except the discussion on drought.

(Interruptions)

Already, it has been discussed yesterday and you are not supposed to give notice for adjournment motion.

(Interruptions)

Considering the mood of the House, Yesterday I have suspended the business of the House and we have taken up that issue. Already, discussion was over on that subject.

Sri T.Jeevan Reddy:- It was inconclusive.

Mr.Speaker:- I don't allow any one, I will take up question hour now.

(Interruptions)

That is my prerogative, do what ever you want.

(At this juncture, the Hon'ble Speaker repeatedly made it clear that except question hour he would not allow any thing)

(Interruptions)

I have seen that statement but you cannot disturb the House every day on the same issue. We have got number of issues to be discussed today.

(At this juncture, Sri G.Muddu Krishnama Naidu, Sri K.Bapi Raju, Sri Gade Venkata Reddy, Sri M. Kodanda Reddy, Sri D.Nagender, Sri N.Varadarajula Reddy and other congress Members went to the podium and demanded opportunity to speak on their notice for adjournment motion.)

(Interruptions)

Had you raised it before moving resolution, I would have permitted him yesterday. But after observing two minutes silence, as a principle I did not permit him. I am very sorry, I cannot help.

(Interruptions)

I was keenly observing the proceedings, I know what I have done. You may have different opinions, I am not bothered about it. I am the custodian of the agenda and I will take up the business as per agenda.

(Interruptions)

Even after 50 minutes. I will take up question hour. I will stick to may procedure. Please allow me to take up the question hour.

(Interruptions)

Yesterday, you have given notice, I had suspended the business listed for the day. You have discussed the subject at length. This is not correct. Once two minutes silence is

observed, you cannot raise the supplementary. Today, I will take up the discussion on drought. Atleast, once in a day, you discuss the problems relating to people.

(Interruptions)

We are passing fifth day of the session and you are not bothering about. the peoples' subject, State subject. According to Yesterday's priority I had allowed for discussion. But today's priority is different. I request you to take your seats.

(Interruptions)

Yesterday, I have allowed for six hours discussion. Today, I will confine to only question hour, if time permits the matters under rule 304 will be taken up.

(Interruptions)

I do not yield to any body. I am sorry. Jeevan Reddy, that is my principle. If you are so particular about: it then you can raise it during Zero hour. I do not prevent any Member during Zero hour.

(Interruptions)

Mother Theresa is a different issue.

(Interruptions)

You are a lawyer, you should understand the procedure. After observing two minutes silence, How can I reopen the subject? On a different subject, I would have allowed you.

9.20 ని: (Sri Gali Mudhukrishnam Naidu, Sri Khanna Lakshminarayana Sri N. Varadarajulu Reddy, Sri M.Sikhamani, Sri T.Jeevan Reddy, Sri M.Kondanda Reddy, Sri D.Nagender, Sri Gade Venkata Reddy, Sri R.Venkata Reddy, Sri M.Narayana Reddy stood at the Podium demanding to give them an opportunity to speak on the Adjournment Motion.)

I have assured 20 Members Yesterday. I could not give them the opportunity. I have shown the list to all of you.

(At this Juncture Sri T.Jeevan Reddy insisted for Adjournment Motion)

I have suspended the entire business Yesterday. Today we will go for general issues. Let us discuss about drought in Rayalaseema, Telangana and Andhra Pradesh areas.

(Interruptions)

I am sorry. In Zero Hour, if you want to raise you all raise. I will allow them.

(All the Hon'ble Members standing at the Podium are repeatedly demanding for the Adjournment Motion)

I don't allow the Yesterday's issue again today. I will allow only special Mention about that issue. Let us now go for regular business.

(Interruptions)

I will not come to compromise. I will stick to the principle. Since it was discussed Yesterday, no question of raising it again now.

(Interruptions)

I have to seek opinion of all the Leaders as to how to run the House.

(At this Point of time Sri Ch.Vittal Reddy Hon'ble Member rose attempting to speak)

What is your suggestion Vittal Reddy garu? Not on the subject. What is your Appeal to the Members?

(ఈ దశలో శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, శ్రీ ఎమ్. శిఖామణి, శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ ఎమ్. కోదండరెడ్డి, శ్రీ డి. నాగేందర్, శ్రీ గాదె వెంకటరెడ్డి, శ్రీ ఎమ్. నారాయణరెడ్డి, శ్రీ జి.ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ ఎన్. మధుసూదనాచారి, శ్రీ కె. బాపిరాజు. శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి ప్రభృతులు తమకు కేటాయించిన సీట్ల వద్దకు వెళ్ళారు)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, నేను అప్పీల్ చేస్తున్నాను. ఇంతమంది శాసనసభ్యులున్న ఈ శాసనసభలో 25 మంది సభ్యులు మాత్రమే ఉన్న కాంగ్రెస్ పక్షం ఈనాడు శాసనసభను పూర్తిగా డామినేట్ చేస్తున్నది. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి, ఒక్క ప్రజా సమస్య కూడా ఇంతవరకు పూర్తి డిస్కషన్‌కు నోచుకోలేదు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితిని కూడా చర్చించలేదు, ఇట్లయితే మేము శాసనసభ నుండి వెళ్ళిపోతాము. అధ్యక్షా, ఈ శాసనసభను సక్రమమైన పద్ధతిలో నడపండి.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి (నక్రేకల్):- ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. కరెంట్ సమస్య, కరువు సమస్యలవంటి సమస్యలు ఎన్నో ఉన్నాయి. ఈ సమస్యలన్నీ చర్చించేది పోయి.....

(అంతరాయం)

(At this juncture all the Hon'ble Members belonging to Congress Party were on their legs making persistent demand about the Adjournment Motion.)

**Mr.Speaker:-** If it is a new issue, I would have allowed it. It is not a new issue. I hence rejected it. You are not correct in giving Adjournment Motion. You see the rule position. Once the subject is discussed, again for the same

subject, I am not supposed to allow Adjournment Motion. Next zero Hour follows. If you want to raise, then you raise. I have no objection.

(ఈ దశలో శ్రీ ఎమ్.కోదండరెడ్డి, శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ ఎమ్.శిఖామణి, శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి, శ్రీ కె. బాపిరాజు, శ్రీ ఆర్.వెంకటరెడ్డి, శ్రీ ఎమ్.నారాయణరెడ్డిలు స్పీకర్ పోడియం వద్ద బైఠాయించారు)

I am sorry Kodanda Reddy garu. In Zero Hour you seek clarification. Then, it is for the Government whether to give reply or not. If they voluntarily come to give reply, I have no objection.

(At this time Sri J.C.Diwakara Reddy rose attempting to speak)

(Interruptions)

Yesterday, no comments were made against you (Sri J.C.Diwakara Reddy) in your absence. Yesterday, so many people became absent. I will verify the record. If mention of your name is found....

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, హౌటు ... బిజినెస్ అవే విషయంలో నేను అప్పీలు మాత్రమే చేస్తాను. మొన్న జరిగిన దారుణమైన సంఘటనలో చాలామంది చనిపోయారు. వారివారి బంధువులు, పిల్లలు ఎంతో బాధతో ఉన్నారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రసంచలనం కలిగించినది. ఈ ఇన్సిడెంట్‌కు సంబంధించిన ఇన్‌వెస్టిగేషన్ చేసేది బి.జె.పి.నో, తెలుగుదేశం పార్టీనో, కాంగ్రెస్ పార్టీనో కాదు కాబట్టి ఇన్‌వెస్టిగేషన్ చేసే ఏజన్సీ నిష్పాక్షికంగా ఇన్‌వెస్టిగేట్ చేయుటానికి అవకాశం ఇవ్వాలి. అక్కడ ఉన్నటువంటి చనిపోయిన శవాల మీద . . .

మిస్టర్ స్పీకర్:- నిన్న ఆరుగంటలు ఇదే అంశంపై చర్చ చేసిన తరువాత మరలా లేవనెత్తడం భావ్యం కాదు. జీరో అవర్‌లో కావాలనుకుంటే మీరు లేవనెత్తండి, అవసరం అయితే ప్రభుత్వం వారు సమాధానం ఇస్తారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:- నేను అప్పీలు చేసేదేమంటే హోంమంత్రిగారు......

మిస్టర్ స్పీకర్:- మీరు అప్పీలు చేయదలచుకుంటే సభ్యులకు మాత్రమే చేయాలి, ప్రభుత్వానికి కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- సభ్యులందరికీ నేను చేసే అప్పీలు ఏమంటే నిష్పాక్షికమైన ఎంక్వయిరీ కావాలి. మోహన్‌బాబు చేసిన స్టేట్‌మెంట్ కూడా కాగ్నిజన్స్‌లోకి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి.రామయ్య (నిడుమోలు):- నిన్న మీరు కొంత సమాచారం ఇచ్చారు. వారు, కూడా విచారణా సంఘాన్ని వేశారు, ఎవరో, ఎమిటోముందు విచారణలో తేలనీయండి. ఆ విచారణలో కారకులెవరో. బయటపడతారు. ఆ ఒక్క సమస్యే కాక ఈ రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలు, ఈ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు అయిన కరువు సమస్య, కరెంట్ సమస్య వంటి సమస్యలు ఎన్నో ఉన్నాయి. ఇవి చర్చించకుండా ఈవిధంగా అసంబద్ధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యులు ఈ సభ జరగనీయకుండా ఇంతమంది సభ్యుల సమయాన్ని ఈ విధంగా వృధా చేయటం మంచిది కాదు అని మనవిచేస్తూ ఇకనైనా సభను సక్రమంగా జరిగేందుకు సహకరించాలని కాంగ్రెస్ సభ్యులకు, నాయకులకు అప్పీల్ చేస్తున్నాను.

9.30 ఉ.. Sri R.Chandra Sekhar Reddy:- With your permission Sir, I am quoting the Rule 65. It reads: "The right to move the adjournment of the Assembly for the purpose of discussing a definite matter of urgent public importance shall be subject to the following restrictions namely:....

Mr.Speaker:- That's why, it has been dis allowed after examining the rules. That is not the question now.

Sri R. Chandra Sekhar Reddy:- "not more than one such motion shall be made at the same sitting;"

Mr.Speaker:- There is no question of allowing him to raise again now.

శ్రీ ఆర్.చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి):- నిన్న 27 మంది ఆరు గంటల పాటు మాట్లాడారు.. ఈ రోజు మళ్ళీ పట్టుపట్టడం సమంజసం కాదు. ఆ విషయంపై న్యాయ

విచారణకు కూడా ఆదేశించారు. శాసనసభలో అన్నీ వ్యక్తిగత విషయాలు లేవనెత్తుతున్నారు. మాకు కరువు మీద డిస్కషన్ కావాలి సర్.

(అంతరాయం)

శ్రీ పి.అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, మన శాసనసభను నడపడానికి నిమిషానికి ఐదువేల రూపాయలు ఖర్చవుతుంది. ఆ భారాన్ని రాష్ట్ర ప్రజలు మోస్తున్నారు. బి.ఎ.సి. మీటింగ్‌లో చాలా విషయాలు చర్చకు తీసుకోవాలని గౌరవ మిత్రులు కోరారు. తమరు కరవు, జన్మభూమి, వెనుకబడిన ప్రాంతాలు తదితర ముఖ్యమైన విషయాలపై చర్చ కోసం ఈ రోజు ఎజెండాలో పెట్టారు. ఎజెండా విషయాలు చర్చకు రాకుండా చేయడానికి ఇలాంటి వైఖరి, ప్రవర్తన సభాగౌరవానికి మంచిది కాదు అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. చిన్న పెద్దదైనా ప్రజాస్వామ్యాన్ని పాటించమని, దయచేసి సభా కార్యక్రమాలకు సహకారం అందించమని కోరుతున్నాను. ప్రతి విషయం లేవనెత్తడానికి అవకాశాలున్నాయి. ప్రజాధనాన్ని వృధా చేయకండి. దయచేసి సహకరించండి. మీ సీట్లకు వెళ్లి కూర్చొని సభా కార్యక్రమాలు కొనసాగేలా చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

(At this juncture, Hon'ble Speaker repeatedly requested the Hon'ble Members not to insist on the same.)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సభా సమయం చాలా విలువైనదని, నిముషానికి ఐదువేల ప్రజాధనం ఖర్చవుతుందని శ్రీ అశోక్ గజపతి రాజు గారు సెలవిచ్చారు. నిజమే. కానీ ఒక సెకండ్‌లో ముప్పయి మంది ప్రాణాలు పోయాయి. నిన్న ముఖ్యమంత్రి గారు పరిటాల రవీంద్ర గారితో మాట్లాడినట్లు పేపర్లలో ఫోటో రావడం జరిగింది. కాని మోహన్‌బాబుగారితో మాట్లాడలేదు.

శ్రీ కె. విద్యాధర రావు:- వాటీజ్ దిస్ సర్.

**Mr.Speaker:-** I have already requested him not to insist on the Motion.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్, నిన్న డిస్కషన్ కంప్లీట్ కాలేదు.

**Mr.Speaker:-** I am very sorry.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్, మీరు ఏది న్యాయమనుకుంటే అది చేయండి.

(అంతరాయం)

నిన్న క్లారిఫికేషన్ అడిగితే హౌస్ అడ్జర్న్ చేశారు. ఇంతకుముందు మదర్ థెరెసాకు సంతాప తీర్మానం ప్రకటించాక హౌస్‌ను అడ్జర్న్ చేసి మళ్లీ నడిపించారు.

Sri F. Vidhyadhara Rao:- Again, he is mis leading the House.

Mr.Speaker:- Why do you bother? I am not allowing him.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్ ఇది చాలా ఇంపార్టెంట్. మాకు మాట్లాడడానికి స్పెషల్ మెన్షన్ అయినా ఇవ్వండి.

Mr.Speaker:- I have given you mike with great respect. You confine yourselves either to appeal to the Members or to make demand for it. Don't go into the subject.

శ్రీ పి.రామయ్య:- స్పీకర్‌గారితో అరగంట సేపటి నుంచి వాగ్వివాదం చేయడం సమంజసంగా లేదు.

Mr.Speaker:- Let me answer him. Yesterday discussion took place for about six hours. Thereafter, Condolence Resolution was passed. కండోలెన్స్ మూవ్ చేసి, రెండు నిముషాలు మౌనం పాటించిన తరువాత మళ్లీ దానిని రైజ్ చేయడం సమంజసంగా లేదు. గత పదిహేనేళ్ల నుండి ఇది జరగలేదు.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- స్పీకర్ గారు చెప్పేది వినకపోతే ఎలా?

మిస్టర్ స్పీకర్:- ఈ ఇష్యూ మీద నిన్న ఆరు గంటల పాటు డిస్కస్ చేసినప్పటికీ ఇంకా డిస్కస్ చేయాలంటే ఎలా?

(అంతరాయం)

శ్రీ. పి.జనార్ధన్‌రెడ్డి:- కండోలెన్స్ మూవ్ చేయగానే మేము క్లారిఫికేషన్స్ అడిగితే మాకు అవకాశమివ్వలేదు కదా సార్.

Mr.Speaker:- I am very sorry. I cann't help you.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రి గారు కండోలెన్స్ మోషన్ మూవ్ చేస్తారని మాకు తెలియదు కదాసార్.

Mr.Speaker:- If you want to say anything, you say during the Zero Hour.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- స్పెషల్ మెన్షన్ అయినా ఇవ్వండి సార్.

Mr.Speaker:- Please don't insist.

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి గారు సభాపతి స్థానానికి వెళ్ళి స్పెషల్ మెన్షన్‌కు అనుమతినివ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్:- నిన్న ఆరుగంటల పాటు డిస్కస్ చేసినా స్పెషల్ మెన్షన్ అంటే ఐ డోంట్ ఎలో. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మీరు ఇస్తామన్నారు కదాసార్.

మిస్టర్ స్పీకర్:- ఎస్. మీరు రైజ్ చేసివుంటే నిన్న ఇచ్చి వుండేవాడిని.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- రైజ్ చేశాము సార్.

Mr.Speaker:- Please don't argue with me. Though the list of 20 Members remained incomplete Yesterday, I did not allow them to speak as the debate went on for six hours continuously. Today, demanding and insisting on it again is ridiculous.

(Sri P. Janardhan Reddy was still persisting his demand)

If you want to verify my record, you can verify. I have no objection.

(శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి గారు తమ స్థానానికి తిరిగి వెళ్ళారు)

9.40 ఉ· Mr.Speaker:- I am very sorry. Yesterday the subject was already discussed for more than six hours and there is no question of reviving the same. Let us go to the other business. Let us save the time.

శ్రీ పి·అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, దయచేసి హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి·

Mr.Speaker:- You please listen to me. I am custodian of the business. I have to take-up the drought at any cost. If you feel it more important, you raise it during Zero Hour. I will permit you to speak.

(Interruptions)

Mr.Speaker:- We have discussed the issue by suspending the entire agenda Yesterday. The issues raised in BAC have to be put before the House.

శ్రీ సిహెచ్·విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, నేను కూర్చున్న తర్వాత కూడా హౌస్ సరిగా నడవడం లేదు· మీరు ఎంతో ప్రయత్నం చేస్తున్నారు· ఖచ్చితంగా మీ ఆదేశాలను పాటించాలని మీరు అంటున్నారు· వారు కూడా మీ ఆదేశాలను శిరసావహించడానికి సిద్ధంగా వున్నారు· నాది ఒక చిన్న రిక్వెస్ట్ సార్· వారు చాలా స్పష్టంగా చెబుతున్నారు· హౌస్ సరిగా నడవడం కోసం ఒక్కక్షణం కాలం·······

(అంతరాయం)

Mr.Speaker:- I appeal to the Members to sit in their seats. According to the time, I will permit during the Zero Hour.

శ్రీ సిహెచ్·విద్యాసాగర్‌రావు:- మీరు ఎంతో పెయిన్ తీసుకుంటున్నారు· మాధవరెడ్డి గారు లేచి చెప్పిఉంటే అయిపోయివుండేది· యిన్‌స్టెడ్ ఆఫ్ అశోక్‌గారు, మోహన్‌బాబుగారు యిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం మాధవరెడ్డిగారు ఒక నిముషం మాట్లాడి ఉంటే అయిపోయేది·

Mr.Speaker:- Once again I am telling you that I am the custodian of the agenda which was fixed in the Business Advisory Committee Meeting. It is not my agenda. I want to take-up the agenda and complete it. You discuss the public important issues once in a week. To-day let us take the drought.

(Interruptions)

Mr.Speaker:- You please understand my point. As per the agenda first we have to take-up drought but even after five days of the Session you are all unable to discuss. If this is the situation, I will relieve the agenda and take-up other issues. What is the use of asking so many issues in BAC meeting. I request all the Members to Co-operate with the meeting. I request all the Members to Co-operate with the Chair. To-day at any cost we have to take-up the drought.

ప్రశ్నలు-వాగ్రూపసమాధానములు

ఎగువ సీలేరులో విద్యుదుత్పాదన

31-

6720- సర్వశ్రీ ఎం.అంజనేయులు (పెందుర్తి) కె.సుబ్బరాజు (విజయవాడ పడమర) పి.సారయ్య, (పర్కాల), వి.నారాయణరావు డి.చిన్నమల్లయ్య, (ఇందుర్తి), వి. అబ్బయ్య (ఎల్లందు):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎగువసీలేరువద్దనున్న జలవిద్యుచ్ఛక్తి కేంద్రం రెండవ దశ పూర్తయినప్పటికీ ఇంజనీర్ల అలక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం మున్నగు కారణాలవల్ల లక్ష్యం మేరకు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయలేకపోతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, లోసుగులను తొలగించి విద్యుదుత్పాదనను మెరుగుపరచుటకు ప్రభుత్వం తీసుకుంటున్నా చర్యలెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) లేదండి. నిర్దిష్టపరచిన మేరకు పనులను చేపట్టడం జరిగింది. 3వ యూనిట్‌ను ఇప్పటికే వాణిజ్యపరంగా నిర్వహించడం జరిగింది. 4వ యూనిట్‌ను నెలకొల్పటానికి పరీక్షలను ఇప్పటికే పూర్తి చేయడమయింది. ఫలితాలు విశ్లేషించిన తరువాత 4వ యూనిట్‌ను కూడా వాణిజ్యపరంగా నిర్వహించడం జరుగుతుంది.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం.అంజనేయులు:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు అవాస్తవాలు చెప్పలేదుగాని వాస్తవాలను కప్పిపుచ్చుతున్నారు. నేను సెకండ్ ఫేజ్ సంగతి గురించి ప్రశ్నించాను. 3, 4వ జనరేటర్లను పని చేయించడు కోసం 91 నుంచి 94 దాకా మూడు సంవత్సరాలు

పెట్టి, రూ.55 కోట్లు ఖర్చు చేసి నిర్మాణపనులు పూర్తి చేయబడ్డాయి. నాకు తెలిసిన సమాచారం ప్రకారం మీద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, సెప్టెంబర్ 1994లో అది (థర్డ్) ఉత్పత్తి ప్రారంభించింది. ఒక ఏడు నెలల్లు పనిచేసిన తర్వాత పని చేయడం మానేసింది. ఒక సంవత్సరంన్నర పాటు ఈ థర్డ్ జనరేటర్ పనిచేయకుండా స్తంభించిందా, లేదా? మనం రూ. 55 కోట్లు ఖర్చు పెట్టింది మూడవ, నాలుగవ జనరేటర్లను పనిచేయించడం కోసం. 91 నుంచి 94దాకా నిర్మాణం పనులు చేశాం. సెప్టెంబర్, 1994లో ఈ రెండింటిని ప్రారంభించాం. కాని యింతవరకు నాలుగవ జనరేటర్ ఉత్పత్తి ప్రారంభించలేదు. అందుకే ఈ మూడవ, నాలుగవ జనరేటర్ల విషయంలో ప్రభుత్వం యొక్క లక్ష్యం ఏమిటి? యిన్‌టెక్ డ్యాం నుంచి జలవిద్యుత్ కేంద్రానికి వచ్చే పైపులు లీక్ అయిన కారణంగా ఏదాదిన్నర నుంచి ఉత్పత్తి ఆగిపోయిందా, లేదా, మందం పైపులు లేనికారణంగా ఈ విధంగా లీక్ కావడం జరిగిందా, లేదా? ఈ రిపేర్లను రెండున్నర సంవత్సరాల నుంచి చేస్తూ రూ.55 కోట్లు ఖర్చు పెట్టి, రెండు జనరేటర్లను పెట్టి, ఉత్పత్తి చేయలేక పోవడం వల్ల ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను సాధించలేక నష్టపోయిందా, లేదా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం వాస్తవం. అయితే మూడవ యూనిట్లో యాంకర్స్ బ్లాక్‌దగ్గర అసాధారణమయిన ఫ్లక్చేషన్ జరిగింది. దీన్ని ఐఐడి—ఢిల్లీ, ఎన్‌హెచ్‌పిసి—ఢిల్లీ మరియు సిడబ్ల్యుసి ద్వారా చెక్ చేయించడం జరిగింది. ఏడాదిన్నర నడిచిన తర్వాత దాంట్లో వచ్చిన లీక్ వల్ల ప్రమాదం జరుగుతుందేమోననే ఉద్దేశ్యంతో ఆ సంస్థను ఆశ్రయించడం జరిగింది. వారి సూచనల ప్రకారం రిపేర్లు కూడా చేయడం జరిగింది. రిపేర్లు చేసిన తర్వాత మూడవ యూనిట్ పని చేయడం జరుగుతోంది. నాలుగవ యూనిట్‌కూడా విశ్లేషణా కార్యక్రమము జరుగ వలసివుంది. రెండు మూడు రోజుల్లో అది వస్తుంది. వచ్చిన వెంటనే పని ప్రారంభించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

పవర్‌లో మాత్రం ఎటువంటి నష్టం జరుగలేదు. ఈ రెండు యూనిట్లు ఉన్నా లేకున్నా మనకు రావలసినంత పవరు ఈ ఒకటవ, రెండవ జనరేటర్ల ద్వారా వస్తోంది. పవర్‌లో ఎటువంటి నష్టం లేదు. కేవలం పీక్ అవర్స్‌లో నడుపుకునే సదుపాయం కోసం మాత్రమే వాటిని నిర్మాణం చేయడం జరిగింది. యిందులో ఆలస్యం జరిగిన మాట వాస్తవమే.

శ్రీ డి.చినమల్లయ్య:— అధ్యక్షా, నష్టం జరగలేదని అంటున్నారు. ఎంత ఉత్పత్తి రావలసివుంటే యిపుడు ఎంత వస్తోంది? దాన్ని ఎవరెవరు ఎపుడెపుడు చెక్ చేశారు? ఎప్పటికిగా ఈ ఫలితాలను విశ్లేషించి తెలుపగలరు? ఎప్పటినుంచి దీన్ని వాణిజ్యపరంగా చేయడానికి సిద్ధంగా వున్నారో సెలవిస్తారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— యిపుడు కేవలం 1;2వ యూనిట్ల ద్వారా మాత్రమే పవర్ వస్తోంది. పీక్ అవర్స్‌లో మాత్రమే వాడి, మనకు వున్నటువంటి టి.ఎం.సి. వాటర్ ప్రకారం ఉత్పత్తి చేయవలసిన అవసరం వుంది. రెండు, మూడు రోజుల్లో విశ్లేషణ వస్తుంది. నాల్గవ యూనిట్‌ను కూడా అతిత్వరలో 10, 15 రోజుల్లో ప్రారంభించడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## నెల్లూరు జిల్లాలోని సంగం ఆనకట్ట

32—

*6441— సర్వశ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు), పాటూరు రామయ్య, టి. వెంచయ్య (సంతనూతలపాడు), ఎన్. రాఘవరెడ్డి, ఎన్. రామమోహన్ రావు, (మంగళగిరి), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి), సర్వశ్రీ ఎన్. నరసింహా రెడ్డి (నల్గొండ), జె. రంగారెడి, (మిర్యాలగూడ):—పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో నెల్లూరు జిల్లాలోని సంగం ఆనకట్ట దాదాపు వంద సంవత్సరాల క్రితం నిర్మితమైన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆయకట్టుకు సరిగా నీరు సరఫరా అగునట్లు చూచుటకై ఆ ఆనకట్ట పునర్నిర్మాణం పనిని చేపట్టే ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఇ) అయినచో, నిర్మాణం పనిని ఎప్పుడు చేపడతారు, లేనిచో అందుకుగల కారణములెవ్వి?

భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీతుమ్మల నాగేశ్వరరావు):—(అ) అవునండీ.

(ఆ లేదండీ. అభివృద్ధిపనులను మాత్రమే ప్రతిపాదించడమయింది.

(ఇ) పెన్నార్ డెల్టా ఆధునికీకరణ నివేదికలో సంగం ఆనకట్ట పనులకోసం రూ. 22.22 కోట్ల కేటాయింపు ఉన్నది. ఆనకట్టను పునర్నిర్మించే ప్రతిపాదన ఏదీలేదు. అయితే, ఆనకట్టపై ప్రస్తుతం కూలిపోతున్న షట్టర్ల స్థానే "వ్యా—కో— ఎఫిషియంట్ వెయిర్"ను ప్రతిపాదించడమయింది.

శ్రీ జక్కా వెంకయ్య:— అధ్యక్షా, సంగం ఆనకట్ట నిర్మించి వంద సంవత్సరాలు అయింది. సంగం ఆనకట్ట క్రింద కనిగిరి రిజర్వాయర్ అయితేనేమి, కన్నూర్ కాల్వ క్రింద అయితేనేమి, నెల్లూరు టాంక్ క్రింద కావలి కాల్వ క్రింద అయితేనేమి సుమారు రెండు లక్షల యాభైవేల ఎకరాలకు నీటిపారుదల అవుతోంది. సంగం ఆనకట్టమీద యిపుడున్న షట్టర్లు రెండున్నర అడుగులు మాత్రమే వున్నాయి. అనుకున్నంత నీరు పారడంలేదు. కావలి కాల్వకు మొదటి దశలో 450 క్యూసెక్కుల నీరు పారవలసివుండగా, కేవలం 250 క్యూసెక్కులు పారడం వల్ల టెయిలెండ్ పొలాలకు నీరు అందే పరిస్థితి లేదు. అదేమాదిరి కన్నూర్ కాల్వ క్రింద 40 చెరువులకు నీరు పారవలసివుండగా, హెడ్‌లేక నీరు

9.50 ఉ. ప్రవహం లేదు. రెండు సంవత్సరాల క్రితం డ్రాట్ వచ్చినపుడు నీరు పొందనందున సంగం ఆనకట్ట చెక్కల మీద ఒక అడుగు ఇసుక బస్తాలు వేసినపుడు ఆనకట్ట కొట్టుకుపోతుందని, ఇసుక బస్తాలు వేయడానికి వీలు లేదని నిపుణులు చెప్పారు. ఇసుక బస్తాలు తప్పకుండా వేయవలసి వస్తుంది. అందుకని మోడరనైజేషన్‌కు మినిమమ్ స్కీము పికప్ బ్యారేజిని నిర్మించాలని ప్రతిపాదించి ఉన్నాము సంగం ఆనకట్ట వంద ఏళ్ళ నాటిది. అది అప్పటి నుండి ఉపయోగిస్తున్నపుడు ఆ ఆయకట్టు నిలబడగలుగుతుందా అని ప్రశ్నిస్తున్నాను. ఆనకట్ట ఇంకా తోతు ఉందని, దానిని వాడుకోవచ్చని నిపుణుల అభిప్రాయం ఏమైనా తీసుకున్నారా? సెలవివ్వండి. ఆ ప్రాంతంలో పికప్ బ్యారేజ్ నిర్మిస్తే తప్ప నీరు పారదు. సోమశిలకు, సంగం ఆనకట్టకు మధ్య ప్రదేశములో 30 టి.ఎమ్.సి నీరు బొగ్గేరు, బొక్కారం నుంచి సముద్రములోకి వృధాగా పోతొంది. బ్యారేజ్ నిర్మించినట్లయితే 15 టి.ఎమ్.సి.ల నీరు సంగం ఆనకట్ట సోమశిల నీటికి అదనముగా వాడుకునే అవకాశం ఉంటుంది. ఈ 15 టి.ఎమ్.సి.ల నీటిని కావలి. నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంతాల వారు అదనముగా వాడుకునే అవకాశం ఉంటుందనేది మంత్రివర్యులు పరిశీలించారా? ఏదేమైనా సంగం ఆనకట్టకు రిపేర్లకొరకు 22-1/2 కోట్ల రూపాయలు ఇచ్చారని చెబుతున్నారు. దీని గురించి విశదీకరించి చెప్పండి. నెల్లూరు జిల్లాలో రైతుల ఇబ్బందులు తక్షణము గమనించి పికప్ బ్యారేజ్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోమని, అడుగుతున్నాను. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- శ్రీ జక్కా వెంకయ్యగారు చెప్పినట్లు సంగం ఆనకట్టకు నీటి సప్లై తక్కువగ ఉంది. అయితే హెడ్ రెగ్యులేటర్ లేకపోవడం, అదే విధముగా ఛానెల్స్ పూడిక పడటం వల్ల ఈ ఇబ్బంది కలిగింది. ఈ విషయమై శ్రీ జక్కా వెంకయ్యగారు నన్ను కలిశారు. జన్మభూమిలో రైతులు ఆ కాలువకు పూడిక తీశారు. దాని వల్ల నీరు పారుతుంది. పెన్నా డెల్టాను ఆధునికీకరించే నిమిత్తము 120 కోట్ల రూపాయలు కేటాయించాము. సి.డబ్ల్యు.సి., పికప్ బ్యారేజ్ కట్టడం కోసము ప్రాక్ ఎఫిషియన్సీ పెంచడం కోసం సంగం ఆనకట్టను మోడరనైజేషన్ పథకములో చేర్చాము. సి.డబ్ల్యు.సి అనుమతి రాగానే పూర్తి చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. రెండు లక్షలయాభైవేల ఎకరాలకు ఇబ్బంది లేకుండా నీరు ఇవ్వడం కోసం చర్యలు తీసుకుంటాము.

శ్రీ జక్కా వెంకయ్య:- కావలి కాలువ, కనుపూరుకాలువ ఎమర్జన్సీ కాలంలో త్రవ్వ బడింది. దానికి ఉండవలసిన బెడ్ లెవెల్ కంటే కూడ రెండు అడుగులు పైగా ఉంది. సిల్ట్ తీసినప్పటికి బెడ్ ఉన్న కారణముగా నీరు పారదు. పూడిక తీసినందువల్ల కొద్దిగా నీరు పారుతుంది కాని మొత్తం నీరు రాదు. కాబట్టి బెడ్ లెవెల్ లోతు చేయవలసి ఉంటుంది మరియు షట్టర్స్ ఎత్తు పెంచవలసి ఉంటుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఆ కెనాల్స్‌కు బెడ్ లెవెల్ తీయడం కోసం తప్పకుండా కృషి చేస్తాము. ప్రాక్ ఎఫిషియన్సీ నిర్మాణము గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సంగం ఆనకట్ట మోడరనైజేషన్‌కు చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ వి. రామయ్య:— కావలి, కణుపూరు కాలువల బెడ్ లెవెల్ లోతు తీయవలసిన అవసరం ఉంది. మినిమమ్‌గా టెయిల్ ఎండ్‌కు నీరు వెళ్ళడం లేదు. మోడరనైజేషన్‌లో భాగంగా చేస్తామని చెప్పారు. రు. 22.22 కోట్లు వికప్ బ్యారేజికి ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన ఎప్పటికి పూర్తి అవుతుంది? దాని మీద మెషినరీ అధికారులు ఎవరు? ఆ పని ఏ లెవెల్‌లో ఉంది?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి సి.డబ్ల్యు.సి. నుండి అనుమతి రావాలి. అనుమతి వచ్చాక ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి:— కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలన్నారు. ఎప్పుడు పంపుతారు? ప్రతిపాదన ఇంతవరకు సిద్ధం చేయలేదంటే ఎలాగ? ఆనకట్ట ఆయుష్షు ముగిసింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఎలా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— మూడు సంవత్సరాల క్రితమే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. తెలుగు గంగ, సోమశిలలో అంతర్భాగము అయినప్పటి నుంచి వాటర్ డిస్చార్జ్‌ను దృష్టిలోకి తీసుకుని క్లియరెన్స్ ఇస్తామని కేంద్ర ప్రభుత్వము చెప్పింది. తెలుగు గంగ పథకాన్ని, ఆ వాటర్ లెవల్స్‌ను పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వము చెప్పింది. కేంద్రప్రభుత్వము నుండి అనుమతి రాగానే ప్రారంభిస్తాము.

శ్రీ యన్. రాఘవరెడ్డి:— తమరు అధికారుల వద్దకు స్వయంగా వెళ్ళి క్లియరెన్స్ తీసుకోవాలి. అన్ని సమస్యలతో లంకెపెడితే కుదరదు. కేంద్ర ప్రభుత్వముతో స్వయంగా చర్చించాలి. మీరు వెళ్ళి క్లియరెన్స్ తీసుకోవాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— వాటర్ లెవల్స్, వాటర్ టేబుల్స్ వర్క్ అవుట్ చేయాలి. సంగం ఆనకట్ట గురించి సి.డబ్ల్యు.సి. చెప్పింది. తెలుగు గంగకు, సంగం ఆనకట్టకు సూచనలు ఇచ్చారు. దానిని పరిశీలించి ఒక అధికారిని పంపుతాము.

**వృత్తి విద్యాకళాశాలల్లో ఎన్.ఆర్.ఐ.లకు సీట్ల ప్రత్యేకింపు**

33—

*6228— సర్వశ్రీ డి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట), ఎన్.వి. చిన అప్పలనాయుడు (బొబ్బిలి) టి. భద్రయ్య, (పాలకొండ), బి. లక్ష్మణరావు (నర్సన్నపేట్):- సాంకేతిక విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ఇంజనీరింగ్ వైద్య కళాశాలలలో ఎన్.ఆర్.ఐ.లక్కై ప్రత్యేకించిన సీట్లు ప్రతి సంవత్సరం భర్తీ కాకుండా యుంటున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఎన్.ఆర్.ఐ.లక్కై ప్రత్యేకించిన సీట్లను స్థానిక అభ్యర్థులకు కేటాయిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఎన్.ఆర్.ఐలకు ప్రత్యేకించిన సీట్లలో 1994-95, 1995-96 సంవత్సరాలలో స్థానిక అభ్యర్థులకు కేటాయించిన సీట్లెన్ని?

సాంకేతిక విద్యాశాఖ మంత్రి డాక్టర్ (పి.వి.రత్నయ్య):- (అ) అవునండి.

(ఆ) అవునండి.

| | ప్రవాసభారతీయులకు రిజర్వుచేసిన మొత్తం సీట్ల సంఖ్య. | ప్రవాసభారతీయులతో భర్తీ చేసిన సీట్లు | స్థానికఅభ్యర్థులతో భర్తీచేసిన సీట్లు |
|---|---|---|---|
| | 2 | 3 | 4 |
| <u>ఇంజనీరింగుకళాశాలలు:</u> | | | |
| 1994-95 | 263 | 33 | 230 |
| 1995-96 | 302 | 23 | 277 |

(2 సీట్లు భర్తీకాలేదు)

<u>వైద్యకళాశాలలు:-</u>

| | 2 | 3 | 4 |
|---|---|---|---|
| హైదరాబాదులోని డక్కన్ వైద్య విజ్ఞాన శాస్త్రాల కళాశాల మాత్రమే రాష్ట్రంలోని ఏకైక ప్రయివేటు వైద్య కళాశాల. | | | |
| 1994-95 | 10 | 4 | 6 |
| 1995-96 | 23 | 3 | 20 |

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ:– అధ్యక్షా, ఎన్.ఆర్.ఐ.సీట్లలో స్థానిక అభ్యర్థుల దగ్గర భారీ డొనేషన్లు తీసుకుని కేటాయిస్తున్న మాట వాస్తవమేనా? దానికి ప్రభుత్వ అనుమతి ఏమైనా ఉందా? ఎన్.ఆర్.ఐ. సీట్లు ఎమ్సెట్‌లో పాసైన స్థానిక అభ్యర్థులతో భర్తీ చేస్తున్నారా? లేదా మినిమమ్ ర్యాంక్ రాని వారితో కూడ భర్తీ చేస్తున్నారా?

డాక్టర్ పి.వి.రత్నయ్య:– ఎన్.ఆర్.ఐ. సీట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది కాదు. అయిదు శాతం సీట్లను ఎన్.ఆర్.ఐ.లకు కేటాయించాలని సుప్రీంకోర్టు చెప్పింది. ఎంత ఫీజు వసూలు చేయలనే కంట్రోలు చేయటానికి మనకు అధికారాలు లేవు, అందుకని ఎన్.ఆర్.ఐ.సీట్లను వాళ్ళు మామూలుగా భర్తీ చేస్తున్నారు. ఇకపోతే వారు అడిగిన 10.00 ఉ. మారో ప్రశ్నకు సమాధానం ఏమిటంటే ఎంసెట్‌తో సంబంధంలేకుండా ఇంటర్మీడియట్‌లో 60 శాతం మార్కులు వచ్చిన విద్యార్థులతో ఎన్.ఆర్.ఐ. కోటాలోని సీట్లను భర్తీ చేసుకోవచ్చునని సుప్రీం కోర్టు ఆర్డరు ఇచ్చింది. ఆ ప్రకారం వారు భర్తీ చేసుకొంటున్నారు.

శ్రీ ఎస్.వి.చిన అప్పలనాయుడు:– అధ్యక్షా, ఎంసెట్ వ్రాయవలసిన అవసరం లేకుండా ఇంటర్మీడియట్‌లో 60 శాతం మార్కులు వచ్చిన విద్యార్థులను చేర్చుకోవచ్చు అన్నారు. 60 శాతం మార్కులు ఏ సబ్జెక్టులలో వుండాలనేది ఒక ప్రశ్న. ఇక రెండవది ఎన్.ఆర్.ఐ. కోటాలో చాలా సీట్లే వున్నాయి కాని వాటన్నింటినీ భర్తీ చేయడంలేదు. చాలా తక్కువ సీట్లను భర్తీ చేస్తున్నారు. స్థానిక అభ్యర్థులతో కూడా ఈ సీట్లను భర్తీ చేయవచ్చా? ఇక ప్రతి సంవత్సరం ఈ సీట్ల భర్తీకి ప్రభుత్వం అనుమతిస్తోందా లేక ప్రభుత్వ అనుమతి లేకుండానే వారు భర్తీ చేస్తున్నారా? ఇక డొనేషన్ క్రింద ఒక్కొక్కరినుంచి ఎంత డబ్బు కలక్టు చేస్తున్నారు?

డా. పి.వెంకట రత్నయ్య:– 1994–95, 1995–96 ఈ రెండు సంవత్సరాలలో ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సుప్రీం కోర్టు ఆర్డరు ఇచ్చింది. ఈ సంవత్సరానికి సంబంధించి సుప్రీం కోర్టునుంచి ఇప్పటివరకూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆర్డర్ రాలేదు. అయినప్పటికీ ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి పరిశీలిస్తోంది.

శ్రీ టి.భద్రయ్య:– అధ్యక్షా, మంత్రిగారు సభకు ఇచ్చిన సమాధానం చాలా అనుమానాలకు దారితీస్తోంది. ఎందుకంటే 1994–95 ఎకడమిక్ ఇయర్‌లో 253 సీట్లను కేటాయిస్తే 33 సీట్లను భర్తీ చేయడం జరిగింది. అంటే ఎన్.ఆర్.ఐ.లతో 33 సీట్లనే భర్తీ చేశారంటే మిగతా 230 సీట్లను స్థానిక అభ్యర్థులతో భర్తీ చేయడం జరిగింది. అదేవిధంగా 1995–96 లో ఎన్.ఆర్.ఐ. కోటా క్రింద 302 సీట్లను కేటాయిస్తే ఎన్.ఆర్.ఐ.లతో భర్తీ చేసింది 23 సీట్లు, మిగతా సీట్లలో స్థానికులను భర్తీ చేయడం జరిగింది. దీనివల్ల తెలుస్తోంది ఏమిటంటే ఎన్.ఆర్.ఐ. కోటా పేరుతో స్థానిక విద్యార్థులకు బెనిఫిట్ చేస్తున్నారు. అందులోనూ 'ఎంసెట్'లో ఉత్తీర్ణులైన వారికి అవకాశం లేకుండా కేవలం ఇంటర్మీడియట్లో 60 శాతం మార్కులు వచ్చిన వారికి అవకాశం కల్పిస్తున్నారు.

(గౌరవ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఎస్.సి.,ఎస్.టి., బి.సి. అభ్యర్థులకు రిజర్వేషన్ కల్పించకుండా ఎన్.ఆర్.ఐ. కోటా పేరుతో డబ్బులు ఇచ్చిన వారికి సీట్లు ఇస్తున్నారు.

డా. పి.వెంకట రత్నయ్య:- అధ్యక్షా, ఎన్.ఆర్.ఐ. అభ్యర్థులు లేకుంటే నాన్-ఎన్.ఆర్.ఐ. అభ్యర్థులతో ఈ సీట్లను భర్తీ చేసుకోవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. అందువల్ల నాన్-ఎన్.ఆర్.ఐ.లను తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ టి. భద్రయ్య:- అధ్యక్షా, అందులో రిజర్వేషన్స్ ఇస్తున్నారా లేదా?

శ్రీ కె.రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఎన్.ఆర్.ఐ.కోటా క్రింద కేటాయించిన 263 సీట్లలో 33 మాత్రమే భర్తీ అయ్యాయని అంటున్నారు. ఈ సీట్లలో చేరుతున్న ఎన్.ఆర్.ఐ. అభ్యర్థులు డబ్బు కట్టవలసిన అవసరం ఉందా? అదేవిధంగా ఎన్.ఆర్.ఐ. అభ్యర్థులు లేనప్పుడు ఆ సీట్లను స్థానిక అభ్యర్థులతో భర్తీ చేస్తున్నారు కదా. అలాంటప్పుడు వారి నుంచి ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారు? ఇంజనీరింగ్ కాలేజీలలో వారినుంచి కూడా అంతే ఫీజు వసూలు చేస్తున్నారా లేక తగ్గిస్తున్నారా? ఇకపోతే ఈ ప్రశ్నలో మెడికల్ కాలేజీల సీట్ల విషయం కూడా ఉంది. సంబంధిత మంత్రిగారి సంతకం ఈ సమాధానంలో లేదు కాని మెడికల్ కాలేజీలకు సంబంధించి కూడా ఇందులో సమాధానం ఉంది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మెడికల్ కాలేజీలలో 15 శాతం సీట్లు ఎన్.ఆర్.ఐ.లకు కేటాయించాలి. ఆ రకంగా కేటాయించిన సీట్లను భర్తీ చేయడానికి ఎన్.ఆర్.ఐ. అభ్యర్థుల నుంచి ఎంత డబ్బు వసూలు చేస్తున్నారు? ఆ వివరాలు కూడా చెప్పాలని కోరుతున్నాను. ఇకపోతే ఈ సీట్లకు సంబంధించి ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు రిజర్వేషన్ అమలు చేయవలసిన అవసరం ఉందో లేదో కూడా తెలియచేయాలి. మెడికల్ శాఖ మంత్రిగారు కూడా సమాధానం చెపితే బాగుంటుంది.

Sri P.Nageshwar Rao (Khammam):- How can he answer on behalf of the Minister for Medical and Health?

Sri D.Nagender (Asifnagar):- I think the Minister for Medical and Health might be sleeping.

డా.పి.వెంకట రత్నయ్య:- స్పెసిఫిక్‌గా ఇంత ఫీజు వసూలు చేస్తున్నారని మా దృష్టికి రాలేదు. మీరు మా దృష్టికి తెస్తే ఎంక్వయిరీ చేయిస్తాము. ఇక రిజర్వేషన్ విషయం అడిగారు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- (శ్రీ పి.నాగేశ్వరరావును ఉద్దేశించి) కేబినెట్ మంత్రులది జాయింట్ రెస్పాన్సిబిలిటీ...

శ్రీ పి·నాగేశ్వరరావు:– సంతకం వారిది ఉంది, దీనిని స్పీట్ చేసైనా వుండవలసింది·

Sri P.Nageshwar Rao:- Technical Education is different from Medical Education. Technical Education Minister cannot answer on behalf of Medical and Health Minister.

డాక్టర్ వి·వెంకట రత్నయ్య:– ఫీజు విషయంలో మాకు ఇప్పటివరకూ ఫిర్యాదులు రాలేదు· ఎవర్నైనా స్పెసిఫిక్‌గా అదనంగా ఫీజు వసూలు చేశారని చెపితే తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాము· అదేవిధంగా ఎన్·ఆర్·ఐ· కోటాలో ఎలాంటి రిజర్వేషన్స్ లేవు· 95 పర్సెంట్‌లో మేము రిజర్వేషన్స్‌ను పాటిస్తున్నాం, అందులో 50 పర్సెంట్ ఫ్రీ సీట్లలో రిజర్వేషన్స్‌ను పాటిస్తున్నాం, 45 పర్సెంట్ పేమెంట్ సీట్లలో రిజర్వేషన్స్‌ను పాటిస్తున్నాం· పోతే సుప్రీం కోర్టు తీర్పు మేరకు 5 పర్సెంట్ ఎన్·ఆర్·ఐ· · కోటాలో మాత్రం రిజర్వేషన్స్ లేవు·

(ఇంటరప్షన్స్)

10·10 ఉ· శ్రీ డి·నాగేందర్:– అధ్యక్షా, సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు 5 పర్సెంటు ఎన్·ఆర్·ఐ·లకు కేటాయించడం జరిగింది· మా దగ్గర ఇన్‌ఫర్‌మేషన్ లేదు, మీ దగ్గర వుంటె, మా దృష్టికి తీసుకురావాలని చెపుతున్నారు· ప్రభుత్వంలో వున్న మినిష్టరు గారు యీ రకంగా ఆన్సర్ చెబుతారా? ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వండి· ఏక్షన్ తీసుకుంటాము అనడం ప్రభుత్వం చేతగానితనంగా భావించాలా? ప్రభుత్వానికి లేతకాదా సార్? ఏమిచేస్తున్నది ప్రభుత్వము? ఎన్·ఆర్·ఐ· వారికి కేటాయించిన ఇంజనీరింగు, మెడికల్ కాలేజీ సీట్లకు ప్రత్యేకంగా డాలర్స్ రూపంలో తీసుకోవాలని వుంది· కాని డబ్బులు వసూలు చేస్తున్నారు· హ్యూజ్ ఎమౌంట్ కలెక్టు చేస్తున్నారు· ప్రత్యేకంగా దీంటో, హైదరాబాదు సిటీలో గాని, ఆంధ్రప్రదేశ్‌లో గాని, మెడికల్, ఇంజనీరింగు కాలేజీలలో 20–25 లక్షలు కలక్టు చేస్తున్నారు· 5 పర్సెంటు కోటా వల్ల ఎవరికి లాభం జరుగుతున్నది? నిజంగా జన్యుయన్ ఎన్·ఆర్·ఐ·లు వున్నారో వారికి లభిస్తున్నాయా? డబ్బుగలవారు, డబ్బు పెట్టే కెపాసిటీ వున్నవారికే ఇస్తున్నారని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను· ఈ ప్రభుత్వంలో క్వశ్చన్‌షేస్తే, ఆన్సర్ ఇవ్వడానికి శాసనసభ్యులు మంత్రులు అందరూ లేస్తారు· ఈ ప్రభుత్వం నడుస్తున్నదా? ఏమి చేస్తున్నది సార్?

(ఇంటరప్షన్స్)

లెట్ మీ కంప్లీట్· నాకు చెప్పడానికి పూర్తిగా అవకాశం యివ్వండి? చెయ్యి లేపిన తరువాత ఎంతోసేపటికి నాకు అవకాశం వస్తోంది· శ్రీ టి·భద్రయ్యలాంటి వారు అక్కడే కూర్చుని ఆన్సర్‌చేస్తారు· మెడికల్ మినిష్టరగారు వున్నారు· ప్రాపర్‌గా ఆన్సర్ చేయవలసిన అవసరం వున్నది· టెక్నికల్ మనిష్టరుగారు చెప్పాలని క్వశ్చన్ చేశాము· ఎన్·ఆర్·ఐ·లకు 5 పర్సెంటు కేటాయించిన సీట్లు నిజంగా ఎన్·ఆర్·ఐ·లకు దొరుకు తున్నాయా? వారి దగ్గర ఎంత

డబ్బుకలక్షన్ చేస్తున్నారు స్టూడెంట్స్ దగ్గర? ఎవరు అయితే ర్యాంకు తెచ్చుకున్నారో వారికి సీట్లు దొరకకుండా పోతున్నాయి. ఎంతోమంది దగ్గర డబ్బులు కలక్షన్ చేస్తున్నారు. వారి మీద ఏక్షన్ తీసుకున్నారా? మీకు చేతకాదు అంటె మేము ప్రూవ్ చేస్తాము.

డాక్టర్ పి.వి.రత్నయ్య:— ఈనాడు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్.ఆర్.ఐ. సీటుకు రు.60 వేలు వసూలు చేయాలి. వారికి 5 పర్సెంటు సీట్లు ఇచ్చింది. ఎన్.ఆర్.ఐ. దగ్గర ఎమౌంటు ఎక్కువ తీసుకుంటె, వారు కాలేజి వయబిలిటీ కాపాడుకోవడానికి అవకాశం వుంటుంది. ఇంతకు ముందు గవర్నమెంటులో లక్షల రూపాయలు ఇంజనీరింగు మెడికల్ కాలేజీ సీట్లలో దోచుకునేవారు. యీనాడు యీ ప్రభుత్వం చిత్తశుద్ధితో, 55 పర్సెంటు ఫ్రీ సీట్సు, 45 శాతం మేనేజ్మెంటు సీట్లు యిస్తున్నాము. కాలేజీ రన్ కావాలి; వయబిలిటీ కావాలి అంటె సుప్రీంకోర్టు యీ విధంగా తీర్పు ఇచ్చింది. ఏ విధంగా రన్ చేసుకోవాలని అడిగినప్పుడు ఎన్.ఆర్.ఐ.లకు 5 పర్సెంటు యిస్తూ, 60 వేలు వసూలు చేసుకొండని తీర్పు ఇచ్చారు. ప్రభుత్వం కూడా అటూ, యిటూ, చూడడం లేదు; చట్టబద్ధంగా ఏది చేయాలో అది చేస్తున్నదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. సభ్యులు ఏది అయినా అడిగితే తప్పకుండా మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాం. మీకు తెలుసు యీ ప్రభుత్వం ఏమి చేస్తున్న విషయం ఇంతకు ముందు ఏమి జరిగిందని — యీనాడు ఏమి జరిగిందని ప్రజలకు తెలుసు.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.నాగేందర్:— నాకు సమాధానం రాలేదు సార్?...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):— మంత్రివర్యులు సమాధానం సందర్భంగా ఉకదంపుడు ఉపన్యాసం యిస్తున్నారు. అది బహిరంగా ఉపన్యాసం యివ్వడానికి పనికి వస్తుంది. సక్రమంగా సరిదిద్దడానికి పనికి రావడం లేదు. ఎన్.ఆర్.ఐ. పేరు మీద ఇన్‌స్టిట్యూషన్స్ లక్షలాది రూపాయలను దోచుకుంటుండడం వల్ల పేద విద్యార్థులకు అడ్మిషన్స్ రావడంలేదు, ఇలా 5 లక్షలు, 10 లక్షలు, 20 లక్షలు, డబ్బు ఇస్తేగాని ఎన్.ఆర్.ఐ.లకు సీట్లు యివ్వడానికి మేనేజ్‌మెంట్ ముందుకు వస్తున్నది. యీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటె, ఎన్.ఆర్.ఐ.లకు కాలేజీలో 263; 302 సీట్లు వుంటె, 10 సీట్లు; 23 సీట్లు వున్నాయి. వీటన్నిటిని కూడా మేనేజ్‌మెంటు కాలేని స్థానికులకు ఇవ్వడం లేదు. రు.60 వేలు తీసుకుని స్థానికులకు యివ్వడానికి ధైర్యం చేసిముందుకు వస్తుందా? ఇప్పుడు ఇవ్వగలుగుతారా? మీరు చేతగాని పని చేస్తూ, యీ ఎన్.ఆర్.ఐ. సీట్లను అమ్ముకోవడానికి లక్షలాది రూపాయలు దోచుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు. దొడ్డి దారి కాకుండా, ముక్కుసూటిగా సమాధానం చెప్పాలి. మేనేజ్‌మెంటు కోటా నుంచి 5 పర్సెంటు సీట్లకు 60 వేల రూపాయలు తీసుకుని యివ్వాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి.నాగేందర్:- స్పీకర్‌సార్, మేము [illegible] గారికలోగా మంత్రిగారిని అడుగుతున్నాము. మేము అడిగిన ఎన్.ఆర్.ఐ వారికి [illegible] వేరే రూపంలో డబ్బులు తీసుకుంటున్నారు. ఎన్.ఆర్.ఐ. [illegible] సీటు ఇస్తే డాలర్ రూపంలో తీసుకోవాలి. ఒక్కొక్క వ్యక్తి దగ్గర 25 లక్షలు డాలర్ కాకుండా వసూలు చేస్తున్నారు. ఏరకంగా డబ్బులు తీసుకుంటున్నారు. చెప్పండి. ప్రభుత్వము చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని ప్రజలు చూస్తున్నారు. ఏరకంగా వారు డబ్బులు తీసుకుంటున్నారో మంత్రిగారు చెప్పాలి. ప్రతిదానికి మీరు ఏమిటి? అంటున్నారు. అదిఏమి ఆన్సర్?

శ్రీ కె.సుబ్బరాజు:- ఎన్.ఆర్.ఐ. సీట్లు గురించి అందరు మాట్లాడారు. ఇంజనీరింగు, మెడికల్ కాలేజీ సీట్లకు సంబంధించి మైనారిటీస్ కాలేజిలు ఉన్నాయి. మైనారిటీస్‌కు నిర్దేశించబడిన సీట్లు మైనారిటీ పేరుతో మైనారిటీస్‌కు యివ్వకుండా సీట్లను దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయా? వస్తే ఏరకంగా చర్య తీసుకుంటున్నారు?

శ్రీ బి.భద్రయ్య:- మంత్రిగారు యిచ్చిన సమాధానంలో రాష్ట్రంలో వున్నటువంటి మెడికల్ కాలేజీలో ఏకైక ప్రైవేటుమెడికల్ కాలేజి సిటీలో ఉన్నదని యివ్వడం జరిగింది. ఎన్.ఆర్.ఐ కోటాలో 10 సీట్లు మాత్రమే వారికి వస్తున్నాయి. 1994–95 సంవత్సరంలో కేటాయించడం జరిగింది అది కూడా సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు 5 శాతం మాత్రమే వుందని అంటున్నారు. 1995–96లో 23 సీట్లు ఎట్లా వారికి కేటాయించడం జరిగింది అధ్యక్షా, రెండవ సంవత్సరంలో అదే కాలేజీతో 23 సీట్లు ఎట్లా వచ్చాయి? 10 సీట్లు వుండాలి కదా? కేవలం ఎన్.ఆర్.ఐ పేరుతో స్థానికుల దగ్గర డబ్బులు తీసుకుని ఇవ్వడమే కాకుండా రిజర్వేషన్ అనేది పాటించడం లేదు. ఎన్.ఆర్.ఐ.లకు యిచ్చిన తరువాత మిగిలిన సీట్లు ఏవి అయితే స్థానికులకు యిస్తున్నారో, వాటిలో ఎస్‌సి,ఎస్‌టి, బి.సి రిజర్వేషన్స్ ఎందుకు కేటాయించడం లేదని మీద్వారా అడుగుతున్నాను.

డాక్టర్ పి.వి.రత్నయ్య:- అధ్యక్షా, గౌరవసభ్యులు మైనారిటీస్ కాలేజిల గురించి చెప్పారు. యీ మైనారిటి కాలేజీల్లో సీట్లు మైనారిటీస్‌తో ఫిలప్ చేయాలి. ఇప్పటివరకు యీ సంవత్సరం రెండు కాలేజీల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఆ రెండు కాలేజీల నుంచి కూడా వచ్చిన అప్లికేషన్స్‌ను తీసుకుని లిస్టు తయారు చేసుకుని దాని ప్రకారం మైనారిటీస్‌కు మాత్రమే ఇచ్చారు. మిగతా సీట్లు ఇంకా కొన్ని వున్నాయి. మైనారిటీస్ లిస్టు చేసిన తరువాత మాత్రమే అడ్మిషన్స్ చేయడం జరిగింది. యీ విధంగా ఎక్కడ అయినా ఫిర్యాదులు వస్తే తప్పనిసరిగా అడ్మిషన్స్ స్టాఫ్ చేస్తాము. తప్పనిసరిగా మైనారిటీస్‌కు ఫిలప్ చేసుకునే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

(ఇంటరప్షన్స్)

నెల్లూరు పాలిటెక్నిక్ కాలేజీలో, బద్వేల కాలేజీలకు సంబంధించి రెండు ఫిర్యాదులు వచ్చాయి· యీ రెండింటి మీద ఎంక్వయిరి చేశాము· ఆ లిస్టు ఇక్కడ తెప్పించుకుని కరెక్టు చేసి అడ్మిషన్స్ ఇవ్వడం జరుగుతుంది· ఎప్పుడు అయినా స్పెసిఫిక్ ఫిర్యాదు ఇస్తే తప్పకుండా ఎంక్వయిరి చేయించి, అడ్మిషన్స్ కరెక్టు చేసేవిధంగా చర్య తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను·

10·20 ఉ· | మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ నెం·6784, మినిస్టర్ ఫర్ మునిసిపల్···

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– 6757–సి ఏమయింది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెంబర్ విత్‌డ్రా చేసుకున్నారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఆ ప్రశ్న సభకు వచ్చింది· మీ పర్మిషన్‌తో మెంబర్ విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది· మాకు అభ్యంతరం లేదు· కానీ హౌస్‌కి వచ్చింది· సభలో ఒకసారి ప్రింట్ అయి వచ్చిన తరువాత, సమాధానం చెప్పకపోతే ఎట్లా? హోం మినిస్టర్ గారు, డి·జి·పి·, హోం సెక్రెటరీ ఇజ్రాయిల్ దేశంలో పర్యటించి, పైలెట్ లేని విమానాన్ని కొనుగోలు చేస్తారని వచ్చింది· దానికి లక్షల రూపాయల వ్యయం అయింది· ఏమయిందనేది ప్రజలు కోరుతున్నారు· గాంధీగారు విత్‌డ్రా చేసుకోవచ్చు· శాసనసభకు వచ్చిన తరువాత మంత్రి గారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది· ఇది లా అండ్ ఆర్డర్ ప్రశ్న· పైలెట్ లేని విమానం రాష్ట్రంలో వస్తుందని, శాంతి భద్రతల పరిరక్షణకు ఎగ్జిబిషన్స్ సందర్శించారని పేపర్‌లో వచ్చింది· దానిపైన ప్రశ్న వస్తే, సమాధానం ఇవ్వకపోతే బాగుండదు· మీరు మా రెస్క్యూకి రావాలి· వాయిదా వేయండి· మా పేర్లు పెట్టుకోండి· ఒకే పేరు ఉందని సమాచారం ప్రజలకు ఇవ్వకుండా మంత్రిగారు ప్రయత్నం చేస్తే చాలా దురదృష్టకరం·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గౌరవ సభ్యుడు విత్‌డ్రా చేసుకున్నారు·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– గౌరవ సభ్యుడు విత్‌డ్రా చేసుకుంటే నేనేం చెయ్యాలి?

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:– ఇది హౌస్ ప్రాపర్టీ·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెంబర్ విత్‌డ్రా చేసుకున్నారు· రూల్స్ ప్రకారమే చేశాం కదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– కన్వెన్షన్ ఏమంటే ఒక ప్రధానమైన ఇష్యూ వస్తే, మంత్రిగారు సమాధానం చెప్పాలి. పోస్ట్‌పోన్ చెయ్యండి. మా పేర్లు ఇస్తాము.

వరంగల్ నగరపాలక సంస్థలో అవినీతి ప్రబలముగా నుండుట

35–

*6784– సర్వశ్రీ పి.జనార్ధన్‌రెడ్డి, ఎం.కోదండరెడ్డి, డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్), కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు) జె.సి. దివాకర్‌రెడ్డి, (తాడిపత్రి) టి. జీవన్‌రెడ్డి, ఎన్.వరదరాజులురెడ్డి, (పొద్దుటూరు), డి.నాగేందర్:– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వరంగల్ నగరపాలక సంస్థలో అవినీతి ప్రబలముగానున్న విషయం ప్రభుత్వమునకు విదితమేనా;

(ఆ) ఆ నగరపాలక సంస్థ అధికారులు, అనుజ్ఞ లేకుండా భవనములను నిర్మించుకొనుటకు కొంతమంది వ్యక్తులను అనుమతిస్తూ, వారికి అన్ని సదుపాయములను కల్పిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్య ఏమి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ బి.సత్యనారాయణమూర్తి):– (అ) లేదండీ.

(ఆ) కాదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు 'బి' ప్రశ్నకు లేదు అని చెప్పారు. 'సి'కి ఉత్పన్నం కాదు అన్నారు. ఇంతకంటే దారుణం ఇంకొకటి ఉండదు. దీని విషయంతో మంత్రిగారు చాలా వివరాలు ఇస్తారని అనుకున్నాను. నేను మనవి చేస్తున్నాను. 29మే, 1997లో వరంగల్ మునిసిపాలిటీలో జరుగుతున్న అవకతవకలు, లేఅవుట్ అవినీతి, వాటి గురించి ముఖ్యమంత్రిగారికి హనుమకొండ సిటిజన్స్ ఒక మెమొరాండంను ఇచ్చారు. దానిలో చాలా విషయాలు చెప్పారు. మచ్చుకు కొన్ని విషయాలు సభ దృష్టికి తేదలుచుకున్నాను. హనుమకొండలోని కొన్ని కాలనీలు–రాంనగర్ బ్రాహ్మణవాడి, ఎక్సైజ్ కాలనీ, కాకతీయ కాలనీ, ఎస్.జి.వో. కాలనీ, ఎల్.బి.నగర్,

హంటర్ రోడ్, నవీన్ నగర్, రెడ్డి కాలనీ వంటి చోట్ల అనుమతి లేకుండా పర్మిషన్ ఇచ్చి, లక్షల రూపాయలు వసూలు చేశారు. అంతేకాక ఫర్దర్‌గా వ్యవసాయ భూమి ఒక దానిలో లే అవుట్ లేకుండా పర్మిషన్ ఇచ్చారు. దక్షిణ బాగంలో ఒక గవర్నమెంట్ వేకెంట్ ల్యాండ్ ఉంది. తిరుమల హోటల్ దక్షిణ భాగంలో గల ప్రభుత్వ భూమిలో ఇళ్లు కట్టుకోడానికి మునిసిపల్ కార్పొరేషన్ వారు ప్రభుత్వ భూమిని వారికి పెద్దయెత్తున ధారాదత్తం చేశారు. ఇది దృష్టిలో పెట్టుకుని హనుమకొండ సిటిజన్స్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి మెమొరాండం ఇచ్చారు. ఇంతకు ముందే టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు చెప్పారు. అవినీతికి దూరంగా ఉండే ప్రభుత్వం అన్నారు. దీనిలో డైరెక్టరేటులో రాధాకృష్ణ అనే అతను డి.టి.సిగా డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్‌లో పని చేస్తున్నారు. ఆయన అండతో, ఆయన చలవతో మునిసిపాలిటీలో పెద్దయెత్తున అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నాయి. డి.జి., ఎ.సి.బి ఆయన మీద యాక్షన్ తీసుకోవాలని రిపోర్టు ఇచ్చారు. దాని పైన, ముఖ్యమంత్రిగారు కూడా యాక్షన్ తీసుకోమంటే, ఇంత వరకూ ఆ ఫైలును తొక్కిపెట్టారు. ముఖ్యమంత్రిగారి ఆఫీసులో ఆ ఫైలు తొక్కిపెట్టబడింది. ఏమీ లేదని ముఖ్యమంత్రిగారు బుకాయించి మాట్లాడితే అర్థం లేదు. నా వద్ద చాలా ఆధారాలున్నాయి. టౌన్ ప్లానింగ్‌లో పడగలెత్తిన అవినీతి, ప్రభుత్వ ఆదాయానికి రు:100 కోట్లు గండి అని అన్ని పత్రికలు ఘోషిస్తూ చెబుతున్నాయి. ప్రజలే ప్రభుత్వానికి, సి.ఎం.గారికి మెమొరాండం ఇచ్చారు. ఎ.సి.బి. వారు యాక్షన్ తీసుకోమంటే కూడా ముఖ్యమంత్రిగారి ఆఫీసులో ఫైలు తొక్కిపెట్టారు. ఏమనాలి?

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:– అధ్యక్షా, కోదండరెడ్డిగారు చెప్పేది టౌన్ ప్లానింగ్ విషయం. ఇది పూర్తిగా మునిసిపల్ కార్పొరేషన్‌ది. కార్పొరేషన్ మేయర్ కాంగ్రెస్‌పార్టీ వారు, వారి ఆధీనంలోనే ఉంది అవినీతి గురించి చెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగారి వద్దకు కంప్లయింట్ వచ్చింది. ఎన్.జి.వో కాలనీ, ఎక్సైజ్ కాలనీ, రెడ్డి కాలనీలలో ఎంక్వయిరీ అయింది. ప్లాన్ ప్రకారమే మునిసిపల్ కార్పొరేషన్ పర్మిషన్ ఇచ్చింది. కార్పొరేషన్ విషయంలో రెండే రెండు కంప్లయింట్స్ ఉన్నాయి. కుమారి కూర్మా కొండమ్మ అనే ఆమె టి.పి.వో మీద కంప్లయింట్ ఇచ్చింది. ఆ కంప్లయింట్ కూడా లోకల్ పోలీస్ స్టేషన్‌లో రిజిస్టర్ అయింది. దాని మీద ఎంక్వయిరీ అవుతోంది. మా కార్పొరేషన్ కమీషనర్ ఇన్‌స్పెక్షన్‌లో అనాథరైజ్డ్‌గా ప్లాన్ అప్రూవల్ కాకుండా, పర్మిషన్ ఒకే ఒక ప్లాన్‌కి ఇచ్చినట్లు తెలిసింది. దాని మీద టి.పి.వో. నుంచి ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చెయ్యడం జరిగింది. జోగిరెడ్డి, టి.పి.వో. కేవలం రెండు పిటిషన్స్ మాత్రమే ఉన్నాయి. అవి దర్యాప్తులో ఉన్నాయి. అనాథరైజ్డ్‌గా చాలా ఉన్నాయని అన్నారు. వాస్తవంగా వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో అనాథరైజ్డ్‌వి ఏమీ లేదు. 300 నిర్మాణాలలో మాత్రం ప్లాన్ అప్రూవల్ అయిన తరువాత డివియేషన్స్ ఉన్నాయనే తెలిసింది. 70 నిర్మాణాలకు కేవియెట్ వేసి పీనల్ ఇంట్రెస్ట్ కలెక్ట్ చేశాము. కోదండ రెడ్డిగారు చెప్పిన దానిలో రెండు మాత్రమే కంప్లయింట్స్ ఉన్నాయి. ఎంక్వయిరీ అయింది. ఎటువంటి ఆరోపణలు లేవు. రాధాకృష్ణ డి.టి.పి విషయంలో సెపరేట్‌గా అడిగితే, మీరు పర్మిషన్ ఇస్తే, తెలియచేస్తాను.

శ్రీ ఎం.కోదండ రెడ్డి:- మా ప్రశ్నలో స్పష్టంగా చెప్పాము. అవకతవకలు జరిగాయి. పెద్దయెత్తున కార్పొరేషన్‌లో మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు తేశారా అంటే లేదు అన్నారు. మేము వివరాలు చెబితే మంత్రిగారు కొన్ని చెప్పారు. డి.టి.పి. రాధకృష్ణ మీద ఎ.సి.బి. ఎంక్వయిరీ జరిగింది. రిపోర్టు ముఖ్యమంత్రిగారికి పంపారు. వారు యాక్షన్ తీసుకున్నారా, లేదా? దానికి చెప్పలేదు. రు.100 కోట్లు ప్రభుత్వ ఆదాయానికి గండి పడితే, అది చెబితే లేదు అని చెబితే ఎట్లా ? మేము ఇచ్చిన వివరాలకు మంత్రిగారు స్పందించాలి. రాధాకృష్ణ విషయంలో స్పందించాలి.

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- కోదండరెడ్డిగారు డి.టి.పి. ఎంక్వయిరీ గురించి అడిగారు. లేదు అని అనలేదు. వరంగల్ కార్పొరేషన్ వరకూ లేదు అని అన్నాను. ఆ విషయంలో వేరే ప్రశ్న వేస్తే రిప్లయ్ ఇస్తాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- ఒక్క మాట అధ్యక్షా డి.టి.పి. రాధాకృష్ణ మీద వేరే ప్రశ్న వెయ్యమన్నారు. ఎంత దారుణం అంటే, నేను కీలకమైన విషయం చెప్పాను. డి.టి.పి. ఆశీస్సులతో, వారి ప్రమేయంతో జరుగుతోందని సమాచారం ఇస్తే, వేరే ప్రశ్న వెయ్యమనడం ఎంత వరకూ సమంజసం? ఎ.సి.బి. ఎంక్వయిరీ అయింది. ముఖ్యమంత్రిగారు చర్య తీసుకోమన్నారు. ఏ స్థాయిలో ఆ ఫైలు ఉంది? దీనికి వేరే ప్రశ్న అంటే ఎట్లా? అతడే కీలకమైన వ్యక్తి. కీ పర్సన్.

10.30 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-వరంగల్ కార్పొరేషన్‌కి సంబంధించి ప్రశ్న ఉంది.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- సర్. క్వశ్చన్ మీరు చూడండి. వరంగల్ నగర పాలక సంస్థలో అవినీతికి సంబంధించి. డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ గురించి వేయమనండి. నేను చెబుతాను. క్లియర్‌గా వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ అన్నారు. కాని డైరెక్టరాఫ్ టౌన్ ప్లానింగ్ అనలేదు కదా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వరంగల్ మునిసిపాలిటీకి సంబంధించి ప్రశ్న వేసి డైరెక్టరాఫ్ టౌన్ ప్లానింగ్ అంటే ఎలా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- సర్, క్వశ్చన్ వరంగల్ మునిసిపాలిటీకి సంబంధించే అయినా ఈ రాధాకృష్ణ, డైరెక్టర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎవరైతే ఉన్నారో అతని అండతో వరంగల్ జిల్లాలో జరిగింది. దానికి సంబంధించి మంత్రి గారి వద్ద సమాచారం ఉంది. లేక కాదు. మంత్రిగారి నాలెడ్జిలో ఉంది. మొత్తం ఎ.సి.బి. రిపోర్టు ఉంది. చెప్పమనండి. ఒక అవినీతి అధికారిని డైరెక్టుగా లింక్ లేదని తప్పిస్తూ ఉంటే కుదరదు. కోట్లాది రూపాయలు హైదరాబాదులో ఉండి తీసుకుంటూ ఉంటే ఈ క్వశ్చన్‌కి లింక్ లేదని

అంటున్నారు. ఎ.సి.బి.లో ఒక బాధ్యత కలిగిన అధికారి, ఇద్దరి మీద ఎంక్వయిరీ చేశారు. ఇతనిని ఫిక్స్ చేశారు. మంత్రిగారికి తెలుసు. మంత్రిగారు మొహమాటపడి పోతున్నారెందుకో నాకు అర్థం కావడం లేదు. మంత్రిగారు ఎందుకు దాచడానికి ప్రయత్నం చేస్తున్నారు?

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:— సర్. నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. మొహమాటపడలేదు సపరేట్ ఫారమ్‌లో క్వశ్చన్ వేయమనండి. సమాధానం ఇస్తాను. ఇవ్వనని చెప్పడం లేదు.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:— హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ పేరుతో రాష్ట్రం మొత్తం మీద దోచుకుంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— క్వశ్చన్ నెం. 4719 ఈజ్ పోస్ట్‌పోన్డ్

(అంతరాయం)

ప్లీజ్ 10.30 అయిపోయింది. ఐ విల్ క్లోజ్ ది క్వశ్చనవర్. హియరాఫ్టర్ సింగిల్ సప్లమెంటరీ.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:— సర్ నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:— ఆల్‌రెడీ 10.30 జనార్ధన్‌రెడ్డిగారూ మీకు మాట్లాడలేదా?

శ్రీ పి.జానార్ధన్‌రెడ్డి:— లేదు సర్. రాధాకృష్ణ, డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ ఎవరైతే ఉన్నారో వారు ఇప్పుడు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కి ఛీఫ్ సిటీ ప్లానర్‌గా ఉన్నారు. వేరే జాగాలతో కూడా ఈ డైరెక్టర్ చూస్తున్నారు. రాధాకృష్ణ గారికి మంత్రిగారికి చాలా దగ్గర సంబంధాలున్నాయి. కావున మేము మనవిచేసేదేమంటే ఈయన మీద ఎ.సి.బి. ఎంక్వయిరీ అయింది. కరప్షన్ ఛార్జెస్ చాలా ఉన్నాయి. ఎ.సి.బి. ఎంక్వయిరీ జరిగిందా? లేదా? జరిగితే రిపోర్టు పెట్టండి. ఎందుకు ఆఫీసర్స్‌ను మీరు దాచిపెడుతున్నారు? ఎ.సి.బి. వారు ప్రాసిక్యూషన్ చేయమని మీకు చెప్పారా, లేదా? ఎ.సి.బి. ప్రాసిక్యూషన్ చేయమన్నా ప్రభుత్వం చేయకుండా ఈ విధంగా చాలామంది అధికారులను ఎవరైతే కరప్టడ్ ఆఫీసర్స్ ఉన్నారో వారిని ఎందుకు రక్షిస్తున్నారు? చాలా విషయాలున్నాయి. మంత్రి గారితో సంబంధాలున్నాయి. నేను ప్రూవ్ చేస్తాను. ఒక అధికారి మీద వచ్చింది. ఆ రిపోర్టును టేబిల్ మీద పెట్టించండి.

Mr. Speaker:- Please. Let us not waste the time. The question is different.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:— సర్. తమరు క్వశ్చన్ చూడండి. గౌరవ సభ్యులు జనార్ధన్‌రెడ్డి గారు మా మీద లేనిపోని అభియోగాలు చేపుతున్నారు. ఆ ఫైలు ఏమి ఉన్నదో, నేను ఏమి వ్రాశానో, ఆఫైలు ఏ రకంగా మూవ్ అవుతున్నదో చెబుతాను. దయ ఉంచి వేరే ప్రశ్న వేయమనండి. ఇప్పుడు ప్రశ్న వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ గురించి అడిగారు దాని మీద స్పెసిఫిక్‌గా రెండు కేసులుంటే చెప్పాను. అంతకన్నా ఏమి చెబుతాను. మిగతా వివరాలు కావాలంటే వేరే ప్రశ్న వేయమనండి.

Mr.Speaker:- The question is totally different. This is pertaining to Warangal Municipality Corporation. Q.No.4719 is postponed at the request of the Member.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:— విన్నాను. ప్లీజ్ హియర్ మీ. వేసిన ప్రశ్న వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినంత వరకు మీరు అడిగితే వారు చెప్పారు. వేరే ఉంటే సపరేట్ క్వశ్చన్ వేయండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాధాకృష్ణకు సంబంధం ఉంది. ఆయన ప్రోద్బలం వల్ల వస్తున్నాయి.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:— అధ్యక్షా , టౌన్ ప్లానింగ్ పర్మిషన్ ఇచ్చే విషయం కమీషనర్ పరిధిలో ఉండదు. కార్పొరేషన్ స్థాయిలో ఉంటాయి. కార్పొరేషన్ మేయర్ కూడా వారి పార్టీ వారే. కార్పొరేషన్ నుంచి కంప్లయింట్స్ వచ్చి. ఎంక్వయిరీలో అయినా వరంగల్ యిష్యూ ఉండి ఉంటే నేను దాని మీద సమాధానం చెప్పేవాడిని. స్పెసిఫిక్‌గా రెండు ఉన్నాయి. కమీషనర్ రిపోర్టు ఇచ్చారు. ఒక టి.పి.ఒ.ని సరెండర్ చేశాము. ఇంకో టి.పి.ఒ. మీద కంప్లయింట్ ఇవ్వగా వరంగల్ పోలీసు స్టేషన్‌లో ఎంక్వయిరీ జరుగుతోంది. దీనికి డైరెక్టర్‌కి సంబంధం లేదు. వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ విషయం అడిగారు. స్టేట్‌వైడ్ అడిగితే నేను వేరే సమాధానం చెబుతాను.

(Interruptions)

Mr.Speaker:- Please take your seats. Now, Q.No.6886. Hereafter, single supplementary.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– సర్, ఆ అధికారులను సస్పెండ్ చేయలేదు సర్.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– దానికి సమాధానం చెప్పమనండి.

Mr.Speaker:- You give notice under different head. Let us confine to the Question-Hour. It is already, 10.30 A.M. Hereafter, single supplementary. Different forms are there to give notice. Give notice. Not at this juncture. Let us save the time.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– ఒక నిముషం ఇవ్వండి సర్. వరంగల్ దాని మీద ఎంక్వయిరీ జరిగిందా, లేదా?

మిస్టర్ స్పీకర్:– ఆయన సమాధానం చెప్పారు. ఇద్దరి మీద యాక్షన్ తీసుకున్నామన్నారు. టైం 10.30 అయింది. ఐ యామ్ సారీ.

శ్రీ ఎం.కోదండరెడ్డి:– మేము చెప్పేది రికార్డులోకి రానివ్వండి సర్.

మిస్టర్ స్పీకర్:– మీరు రికార్డులోకి ఏమి వెళతారు. 10.30 గంటలు అయింది. ఒకటే క్వశ్చన్ పట్టుకుంటే ఎలా? It is not good.

శ్రీ ఎం.కోదండ రెడ్డి:– అధ్యక్షా, తమరు అధ్యక్ష స్థానంలో లేరు. వరంగల్ మునిసిపాలిటికి సంబంధించి వరంగల్ మునిసిపాలిటీలో లే అవుట్ లేకుండా ప్రభుత్వ భూముల మీద ఇళ్ళు కట్టుకున్నారు. దీని మీద అవినీతి జరిగింది అని ఆరోపణ. అధికారులను కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. డైరెక్టర్‌గారికి దీనికి లింక్ ఉంది. రాధాకృష్ణ అనే అధికారి వారితో సంబంధాలు పెట్టుకుని వందల కోట్ల రూపాయలు నష్టం చేయడం జరిగింది. దీనిపైన సి.బి.ఐ. ఎంక్వయిరీ జరిగింది. తరువాత ముఖ్యమంత్రిగారు యాక్షన్ తీసుకోమన్నారు. కాని ఫైల్ ఎందుకు పెట్టలేదు? అందువల్ల మేము అడుగుతున్నాము. ఆ రాధాకృష్ణగారిపైన యాక్షన్ తీసుకున్నారు? రిపోర్టు సభ ముందు పెట్టండి. లింక్ ఉంది. ఎవిడెన్స్ ఈజ్ దేర్.

10.40 ఉ. శ్రీ బి.సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, రాధాకృష్ణ మీద ఎంక్వయిరీ అవుతోంది. వరంగల్ ఒక్కటే కాదు కాకినాడ, యింకా చాలా ప్రదేశాలు వున్నాయి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, చాలా వున్నాయని మంత్రిగారే ఒప్పుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- కాకినాడ, యింకా యితర మునిసిపాలిటీస్ వున్నాయని అన్నారు. ప్లీజ్, మీరు కూర్చోండి.

## జూనియర్ కళాశాలలను మంజూరు చేయుట

37-

*6886- సర్వశ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం) రెడ్డి సత్యనారాయణ, (మాడుగుల), జి.విజయరామారావు, (గజ్వేల్), శ్రీమతి వై.సీతాదేవి, (ముదినేపల్లి), సర్వశ్రీ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, జి.వీరశివారెడ్డి (కమలాపురం), కె.చిట్టినాయుడు, (పాడేరు), చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు):- ఉన్నత విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆరున్నర లక్షల రూపాయిల కార్పస్ ఫండు, 8000 చ. గజముల స్థలం, కళాశాల సంఘం పేరిట 10 ఎకరముల భూమి, ప్రయోగశాలలు మున్నగునటువంటి నిబంధనలను సంతృప్తి పరచినట్టి రెండు వందల జూనియర్ కళాశాలలను రాష్ట్రంలో ప్రారంభించుటకు ఇంటర్మీడియెట్ మండలివారి త్రిసభ్య సంఘం సిఫారసు చేసినదా;

(ఆ) అయినచో, కేవలం 40 జూనియర్ కాళాశాలలకే మండలి సంయుక్త కార్యదర్శి మంజూరు తెలిపినారా;

(ఇ) అయినచో, అందుకుగల ప్రాతిపదిక ఏమి; ఆ అధికారిపై ఏమైనా ఫిర్యాదులు అందినవా?

ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ జి.ఎం.సి.బాలయోగి):- త్రిసభ్య సంఘాలు నిబంధనల ఆధారంగా, 279 జూనియర్ కళాశాలలను ప్రారంభించడానికి సిఫారసు చేశాయి.

(ఆ) (ఇ) పైనిబంధనలను నెరవేర్చిన 241 జూనియర్ కళాశాలలకు ఇంటర్మీడియట్ విద్యా బోర్డు మంజూరు నిచ్చింది. మిగిలిన 38 కేసుల విషయంలో, ఆ కళాశాలలు కావలసిన పరిమాణంలో తరగతి గదులను, ప్రయోగశాలలను సమకూర్చనందున, వాటికి మంజూరు ఇవ్వలేదు. బోర్డు సంయుక్త కార్యదర్శి పై ఏ విధమైన పిర్యాదు అందలేదు.

శ్రీ ఎ జె.వి.బుచ్చి మహేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ రాష్ట్రంలోని 23 జిల్లాల నుండి జూనియర్ కాలేజెస్ కొరకు దరఖాస్తు చేయడం జరిగిందని అన్నారు. "ఇంటర్ మీడియేట్ బోర్డులో క్రొత్త భాగోతం ప్రారంభం" అనే హెడ్డింగ్‌తో న్యూస్ ఎడిషన్ రావడం తమరు చూసే వుంటారు. ఇంటర్‌మీడియేట్ బోర్డులో లికేజెస్.

లంచాలు మొదలైనవి కూడా వున్నాయి. ఇంటర్మీడియేట్ బోర్డులోని ఒక జాయింట్ సెక్రటరీ రు.20 వేల నుండి రు.40 వేల దాకా లంచం తీసుకొని కాలేజెస్‌కు పర్మిషన్ యిచ్చినట్లుగా పేపర్లలో వచ్చింది. 241 జూనియర్ కాలేజెస్ కొరకు బోర్డు అనుమతి యిచ్చినట్లుగా చెబుతున్నారు. సరియగు దర్యాప్తు జరపవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. జూనియర్ కలేజెస్ అసలే లేని కొన్ని మండలాలకు అసలే పర్మిషన్ యివ్వలేదు. సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:— అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా 241 జూనియర్ కాలేజెస్ మంజూరు చేయడం జరిగింది. ఇంటర్‌మీడియేట్ బోర్డు కాలెజెస్ మంజూరు చేస్తుంది. ఏ విధమైన కంప్లయింట్స్ సంబంధిత జాయింట్ సెక్రటరీ మీద రాలేదు అని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## సింగరేణి కాలరీస్ కంపెనీ, మణుగూరు డివిజన్‌లో డీజిల్ అపహరణ

38—

*6046— శ్రీ కొనేరు నాగేశ్వరరావు (కొత్తగూడెం):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలపెదరా;

(అ) ఖమ్మం జిల్లా, సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు. డివిజన్‌లోని ఒ.సి., డీజిల్ బంకు నుండి 12,000 లీటర్ల డీజిల్ ఆయిల్ అపహరణకు కారకులైన వ్యక్తులపై ఇప్పటివరకు ఎట్టి చర్యను తీసుకొనని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణము లెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున భారీ, మధ్యతరహా నీటి పారుదలశాఖా మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):— (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కోనేరు నాగేశ్వరరావు:— అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో డీజిల్ దొంగతనం జరిగిందా అంటే లేదు అన్నారు. మంత్రిగారికి అధికారులు సరియగు సమాధానం యివ్వలేదు. అక్కడ దొంగతనం జరిగినట్లు పేపర్లో కూడా వచ్చింది. ఇ.ప్రసాదరావు అనే క్లర్కును ఎంక్వయిరీ తరువాత డిస్మిస్ కూడా చేయడం జరిగింది. రమణమూర్తి, వెంకయ్య అనే యిద్దరు క్లర్కులను రామగుండం ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. పదిమంది ఎన్‌యంఆర్‌లను కూడా ట్రాన్స్‌ఫర్ చేశారు. తరువాత యూనియన్ నాయకుల ఒత్తిడి వల్ల రిటెయిన్ చేయడం జరిగింది. 1994లో ఈయొక్క డీజిల్ దొంగతనం జరిగింది. శ్రీ సిహెచ్. శ్రీనివాసరావు, క్లర్కు, బి.పద్మారావు జనరల్ మజ్దూర్. వీరి పైన ఎంక్వయిరీ పెట్టారు. అయితే యూనియన్ నాయకుల ఒత్తిడివల్ల

మేనేజ్‌మెంట్ భయపడి ఎటువంటి యాక్షన్ తీసుకోకుండా తాత్సారం చేయడం జరుగుతోంది . ఇంకా ఎంక్వయిరీలోనే వుంది. మంత్రిగారేమో ఏమీ లేదని చెబుతున్నారు. ఇది సరి అయిన పద్ధతి కాదు. సరియగు ఎంక్వయిరీ చేసి వారి మీద యాక్షన్ తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సంబంధించి, ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోని విషయం వాస్తవమేనా అని అడిగితే 'లేదండి' అన్నాను. దొంగతనం జరగలేదని చెప్పలేదు. దొంగతనం జరిగిన మాట వాస్తవం. చర్య తీసుకొని డిస్మిస్ చేసిన విషయం కూడా వాస్తవమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Mr.Speaker:- Q.NO.4067 is postponed at the request of the Member.

విజయనగం జిల్లా ప్రజా పరిషత్తులో సిమెంట్ కుంభకోణం

40–

*6758– శ్రీ గద్దె బాబూరావు:– పంచాయితీ రాజ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) విజయనగరం జిల్లా ప్రజాపరిషత్తులో జరిగిన "5 కోట్ల రూపాయిల సిమెంట్ కుంభకోణం" విషయంలో ఆదేశించిన దర్యాప్తు పూర్తయినదా;

(ఆ) లేనిచో, ఎప్పటికోగా అది పూర్తివుతుంది;

(ఇ) ఆ కుంభకోణంలో దోషులపై తీసుకున్న చర్య ఏమి?

పంచాయితీరాజ్ శాఖామంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):– (అ) లేదండి.

(ఆ) (ఇ) హైదరాబాదులోని పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీరు ఇన్–ఛీఫ్ నుండి ప్రాథమిక విచారణ నివేదిక అందిన తరువాత, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వర్కు ఇన్‌స్పెక్టరు, డివిజనల్ అకౌంట్సు అధికారులను సస్పెండు చేయడం జరిగింది. సవివరమైన విచారణ నిమిత్తం ఈ కేసును అవినీతి నిరోధక శాఖకు అప్పగించడమయింది. అవినీతి నిరోధక శాఖ కొన్ని ఆరోపణలపై తన నివేదికను సమర్పించింది. కడపటి నివేదిక అందవలసి ఉంది. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును, అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును ప్రాసిక్యూటు చేయడానికి అనుమతిని ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రమేయమున్న ముగ్గురు ప్రైవేటు వ్యక్తులను కూడా సమర్థ న్యాయ స్థానంలో ప్రాసిక్యూటు చేయడానికి ప్రయత్నం

చేస్తున్నాము. స్థానిక నిధి ఆడిటు డైరెక్టరు నివేదిక ఆధారంగా, నేరం ఆరోపించబడిన 40 మంది అధికారులపై శాఖాపరమైన విచారణను నిర్వహించడానికి కూడా వారిపై అభియోగాలను మోపడమైనది.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):— అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న దయచేసి సమయం యివ్వాలని కోరుతున్నాను. మొదటి ప్రశ్నకు 'లేదండీ' అన్నారు. కుంభకోణం జరిగినట్లు ఒప్పుకుంటున్నారు. రు.5 కోట్ల కుంభకోణం జరిగి ఎన్నేళ్ళయింది? ఎసిబి కి అప్పగించడం జరిగిందని అంటున్నారు. ఎసిబి నివేదికను సమర్పించి ఎన్నాళ్ళయింది? లేదా యింకా నివేదిక రానట్లయితే రావడానికి ఎంత కాలం పడుతుంది? ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతినివ్వడం జరిగిందని అంటున్నారు. ఎప్పుడు ప్రాసిక్యూట్ చేస్తారు?, ఇందులో ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు కూడా వున్నారని అంటున్నారు. ఆ ప్రైవేటు వ్యక్తులు ఎవరు? కంటి తుడుపు చర్యగా చిన్న చిన్న అధికారులను బలి చేసి వూరుకుంటున్నారు. ప్రైవేటు వ్యక్తులు ముగ్గురు ఎవరు? స్థానిక నిధి డైరెక్టర్ నివేదిక ఆధారంగా 40 మంది అధికారులపైన శాఖాపరమైన ఎంక్వయిరీ చేసి అభియోగాలు మోపడం జరిగింది. ఇది చాలా అన్యాయం. రు.5 కోట్ల సిమెంట్, రు.3 కోట్ల ఐరన్ కుంభకోణం జరిగింది. మొత్తం మీద రు.9 కోట్ల కుంభకోణం జరిగింది. 1987—92 మధ్యకాలంలో ఈ కుంభకోణం జరిగింది. ఇది మా జిల్లాకు సంబంధించిన అంశం. ఈ మధ్య మా జిల్లా కుంభకోణాల్లో ముందుకు పోతున్నది. ఈమధ్య పేపర్లలో కూడా వచ్చింది రు.1 కోటికి సంబంధించిన కుంభకోణం. ప్రైవేటు వ్యక్తులు ఎవరు? వారికి మీరు యిస్తున్న అవకాశం ఏమిటి? సరియగు సమాధానం అయినా యివ్వండి. లేదా హౌస్ కమిటీ అయినా వేయండి. లేదా ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండి.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:— అధ్యక్షా, అధికార దుర్వినియోగం జరిగిన మాట వాస్తవం. 1993 లో...

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:— అధ్యక్షా, ఇది అవినీతికి సంబంధించిన యిష్యూ. వాయిదా వేయండి.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:— అధ్యక్షా, విజయనగరం జిల్లాలో 1993లో అధికార దుర్వినియోగం జరిగిన మాట నిజం. 656. 945 మెట్రిక్ టన్స్ స్టీల్. 8743 మెట్రిక్ టన్స్ సిమెంట్ దుర్వినియోగం చేయడం జరిగింది. 1990—91. 1991—92, 1992—93, ఈ మూడు సంవత్సరాలలోనే జరిగింది. ఇది జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్, ఇంజనీర్—ఇన్—చీఫ్ దృష్టికి 1993లో తీసుకురావడం జరిగింది. దాని మీద ప్రాథమిక విచారణ జరిపి నిజానిజాలు నిర్ధారించిన తరువాత, సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోవడం జరిగింది. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజనల్ ఎకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వర్క్స్ యిన్‌స్పెక్టర్, వేరు

ఐదుగురిని 1993 లో సస్పెండ్ చేయడం జరిగింది. ఆ తరువాత కేసును ఎసిబికి అప్పగించడం జరిగింది. వారి ప్రాథమిక విచారణ తరువాత ఐదుగురు అధికారుల మీద ఎలిగేషన్స్ కన్‌ఫర్మ్ చేయడం, ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు శ్రీ ఎ.యస్.జగదీష్, బి.కాళిదాస్, పి.సూర్యనారాయణ, వీరికి సంబంధించి ప్రాసిక్యూషన్ కొరకు ఆరోపణలు చేయడం జరిగింది. వారిని ప్రాసిక్యూట్ కూడా చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈయొక్క విచారణ సమయంలో డి.ఆర్.వో, మోహనరావు అనే వ్యక్తి చనిపోవడం వల్ల ఫర్దర్ విచారణ ఆపడం జరిగింది. లోకల్ ఫండ్ ఆడిట్ వారి ద్వారా విచారణ చేసిన తరువాత 1990-91, 1991-92 1992-93 సంవత్సరాల మధ్య ఆడిట్ లేదు - మూడు సంవత్సరాలకు సంబంధించి ఇంజనీర్-యిన్-ఛీఫ్ వారు లోకల్ ఫండ ఆడిట్ వారికి టోటల్ ఆడిట్ చేయండని చెప్పిన తరువాత ప్రభుత్వం డైరెక్టర్‌ను ఆడిట్ చేయండని కోరింది. ఆడిట్ జరిపిన మీదట 40 మంది అధికారుల మీద ఆరోపణ చేయడం జరిగింది. వారికి ఛార్జ్ మెమోస్ యిస్యూ చేశాము. వారి సమాధానాలు వచ్చిన తరువాత చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రశ్నను సోమవారానికి వాయిదా వేయండి.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, నా దగ్గర పూర్తి సమాచారం వుంది.

Mr.Speaker:- I will try to postpone to Monday.

10.50 ఉ. మిస్టర్ స్పీకర్:- జీరో అవర్....

## సభాకార్యక్రమం

Sri Gade Venkat Reddy (Parchur):- Sir, on the Statement made by the Minister for....

(Interruptions)

Sir, I have taken permission from you to speak. బంజారాహిల్స్ రోడ్ నం.3 విషయమై శాసనసభలో స్టేట్‌మెంట్ చేసినపుడు ఎ.సి.బి. రిపోర్టును మరుసటి రోజే పెడతామని చెప్పడం జరిగింది. అయితే నిన్న సభలో వచ్చిన అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరం కూడా ప్రస్తావించదలచుకోలేదు. అదే విధంగా నాగార్జున యూనివర్సిటిలో జరిగిన శ్రీపతి రవికుమార్ ఆత్మహత్య గురించి రిపోర్టు పెడతామన్నారు.

As per the assurance given by the Hon'ble Minister that be would place the report on the Table of the House...

(Interruptions)

what happened to them? I want to know. The Hon'ble Minister assured that be would place the report given by Sri Smarjit Ray on the incident of the Nagarjuna University along with the action taken report..

Mr.Speaker:- Minister for Higher Education, did you assure that you would place the report on the Table of the House?

శ్రీ జి·ఎం·సి· బాలయోగి:- స్పీకర్ సార్, 20వ తారీఖున సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిపోర్టు ఇస్తారని హౌస్‌లో చెప్పడం జరిగింది· నిన్ననే సబ్మిట్ చేశారు· డిపార్టుమెంట్‌కు చెందిన సెక్రటరీ వాళ్ళు చూస్తున్నారు· ఒకటి, రెండు రోజుల్లో ఎగ్జామిన్ చేసిన తరువాత మీరు పర్మిషన్ ఇచ్చిన తరువాత హౌస్‌లో పెట్టడానికి ఇబ్బంది ఏమి లేదు·

Sri Gade Venkat Reddy:- Sir, he has already agreed to place it on the Table of the House.

శ్రీ జి·ఎం·సి· బాలయోగి:- పెట్టడానికి ఏమీ ఇబ్బంది లేదు·

శ్రీ బి·సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3 గురించి రిపోర్టును హౌస్ ముందు ఉంచుతామని హామీ ఇచ్చాం· హామీ ఇచ్చిన ప్రకారం సభ ముందు ఉంచడం జరుగుతుంది·

Mr.Speaker:- Yes, by the end of this Session Place it on the Table of the House.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నేను ఆ రోజు కూడా అదే చెప్పాను··

శ్రీ పి·జనార్థన్‌రెడ్డి:- సార్, సెకండ్ సార్····

మిస్టర్ స్పీకర్:- రికార్డు పెడతామన్నారు కదండి. ఇంకా ఏమిటి చెప్పండి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్ ఇటువంటి విషయాలు వచ్చినపుడు మంత్రులు ఒకరితో మరొకరు పోటీ పడి కాంపిటేషన్‌కు వచ్చి, రిపోర్టులు పెడతామని చెప్పడం జరిగింది. దేవేందర్‌గౌడ్ గారు ఏమన్నారో సార్ మేము ఈ రోజే రిపోర్ట్ తప్పకుండా పెడతామని చెప్పారు మీరు కూడా ఉన్నారు. నిన్న హౌజ్‌లో డిస్కస్ అవుతున్న చర్చను దృష్టిలో పెట్టుకొని మేము రెయిజ్ చేయలేదు. బాలయోగిగారు ఏమన్నారు సార్-నిన్ననే పెడతామన్నారు. మళ్ళీ ఇప్పుడు వారం రోజుల్లో అని అంటున్నారు. మంత్రులు మాట మీద నిలబడకపోతే ఎట్లా సార్. హౌజ్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు.

Mr.Speaker:- He said that he would place it.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- టేబుల్‌పైన పెట్టండి. మంత్రులు ఎందుకు మాట్లాడాలి పెడతామని. చేత కానప్పుడు ఎందుకు చెప్పాలి సార్? ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు రూలింగ్ ఇవ్వాలి సార్.

Mr.Speaker:- Please take your seats. Yes, today I will give my ruling.

Sri Ch.Vidyasagar Rao:- O.K., thank you, Sir.

Sri Gade Venkat Reddy:- What does the Government say about this, Sir? They agreed to place it on the Table of the House. Hon'ble Minister for Revenue, Mr.Devender Goud said that be would place it on the very next day.

మిస్టర్ స్పీకర్:- రేపు పెడతామన్నారు కదా!

Sri Gade Venkat Reddy:- They promised to place it on very next day.

Mr.Speaker:- Let me verify the record.

Sri Gade Venkat Reddy:- Now they want to place it on the Table of the House by the end of this Session. What is the purpose of the assurance given, Sir?

(Interruptions)

This is a very serious subject; a controversial subject. That is why we requested the Government to place the report on the Table.

Mr.Speaker:- Then let me verify the record.

Sri Gade Venkat Reddy:- On the issue relating to Road No.3, Banjara Hills, the Hon'ble Minister said that be would place the A.C.B. report on the Table of the House.

(Interruptions)

మీరు డైరక్షన్ ఇవ్వండి. సోమవారం పెట్టమని చెప్పండి సార్.

Mr.Speaker:- Yes, I will see. I will verify the report. If they have assured, I will see that those are placed on the Table.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్, మీరు మమ్మల్ని రక్షించండి సార్. మీ ముందు అస్యూరెన్స్ ఇచ్చారు.

Mr.Speaker:- I will see that they are placed.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- రిపోర్టు పెట్టడానికి మాకేమీ అభ్యంతరం లేదు సార్. మీరు డైరెక్షన్ ఇవ్వండి మేము పెడతాం.

Mr.Speaker:- Yes, you have to place it before the House when you have no objection to do so.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్ మంత్రులు ఇంతకు ముందే అస్యూరెన్స్ ఇచ్చారు. మళ్ళీ ఈ రోజు మీరు చెబితే మేము పెడతాం అంటారేమిటి సార్? మీరు వద్దంటారా? మీ మీద తోసేస్తున్నారు. మంత్రులు ఇట్లా మాట్లాడకూడదు అని చెప్పండి సార్.

Mr.Speaker:- Once the Government said that they had no objection to place the record, definitely I will ask them to place the recorde on the Table.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మొన్నటి రోజునే అంతా అయిపోయింది. నిన్ననే పెడతామని చెప్పడం జరిగింది. మీరు పెట్టమని కూడా చెప్పడం జరిగింది. మళ్ళీ ఈ రోజు స్పీకర్‌గారు పెట్టమంటే పెడతామని చెప్పడం ఏమిటి సార్? మీరు వద్దంటారా సార్?

Mr.Speaker:- Let me verify the record then. Let us see the time.

(అంతరాయం)

Yes see the time.

Sri Gade Venkat Reddy:- Sir, let them say whether they said like that or not. Let the Hon'ble Minister say.

(Interruptions)

Mr.Speaker:- He has already said that.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మొన్న దేవేందర్ గౌడ్‌గారు జాయింట్ అండ్ కలెక్టివ్ రిస్పాన్సిబిలిటీ అంటూ ఎగిరి, ఎగిరి మాట్లాడాడు. ఇప్పుడు చెప్పమనండి.

Mr.Speaker:- For a small thing you need not stall the House. Even they wanted to place the record on the Table. Let them place.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మీతో ముందే పర్మిషన్ తీసుకొని మాట్లాడటం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్:- ఇచ్చాను, కాని మీరు 15 నిమిషాలు తీసుకొంటాను అంటే it is not good. I asked the Government to place the record on the Floor of the House by the end of the Session.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మీరు మాకు చెప్పడం కాదు సార్. వాళ్ళకు చెప్పండి.

Mr.Speaker:- I have already asked them.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- నిన్ననే పెడతామని చెప్పారు సార్.

Mr.Speaker:- Then let me check the record.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సభను తప్పుదోవ పట్టిస్తున్నారు సార్.

Mr.Speaker:- You are not observing the time.

(Interruptions)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మినిస్టర్‌ను వార్న్ చేయండి. మీరు రికార్డులుఎందుకు చూడాలి. వాళ్ళు ఎదురుగానే ఉన్నారు కదా ఇవ్వమని చెప్పమనండి.

Mr.Speaker:- You have said one thing. Let me check the record. The Minister for the Municipal Administration has categorically stated that he would place the record before the House. He did not tell the time, as far as my memory goes.

(Interruptions)

Then let me verify the record. If be wants to place the record, let him place it.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఇప్పుడు దేవేందర్ గౌడ్‌గారిని చెప్పమనండి.

Mr.Speaker:- They want to place it.

(అంతరాయం)

It is meaningless; totally meaningless.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సార్, నిన్ననే పెడతామన్నారు.

Mr.Speaker:- Please take your seats. It is very bad. You have raised it. Please take your seats. Don't you want to discuss any other issue? The Minister said that he would place the record.

Sri K.Bapi Raju (Attili):- Sir, verify the record. Let the Minister deny it.

(Interruptions)

Mr.Speaker:- What is this? This is too much. Venkata Reddy Garu, you have asked for permission. Don't you want to dicuss any other issue. No, I am very sorry.

(Interruptions)

Venkata Reddy Garu came to me stating that he wanted to ask something, Then I permitted him to ask. This is not good, You are not supposed to prolong.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దేవేందర్‌గౌడ్ గారిని చెప్పమనండి.

Mr.Speaker:- No, I don't ask him. I am very sorry. Gade Venkata Reddy Garu requested me to give permission to raise some issue. I permitted him. He has asked. How do you continue it?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మేము పర్మిషన్ ఎందుకు అడిగాం? వారు టేబుల్ మీద పెట్టలేదు కాబట్టి అడిగాం. పెట్టి ఉంటే మేము అడగకపోతుంది. దేవేందర్‌గౌడ్‌గారిని చెప్పమనండి.

Mr.Speaker:- Yes, he has asked. Even today the Minister said that he would place it on the Table of the House. Whetherit is today or tomorrow, it does not make much difference. But before the end of the Session they will place it. Please take your seats.

11·00 ఉ· శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:- రెవెన్యూ మినిస్టర్‌గారిని చెప్పమనండి·

Mr.Speaker:- Unnecessarily, You are wasting the time of the House. You have wasted 45 minutes time in the beginning and now another half-an-hour. Why do you waste the time of the House?

(Interruptions)

Let me say. If you want I will check up the proceddings., other wise, we will ask the Minister about the assurance made by him

శ్రీ బి·సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, ఆ రోజు కూడా సభ ముందు ఉంచాలని కోరారు, మీరు కూడా అంగీకరించారు· సభముందు పెడతామని మేము యిచ్చిన హామీ ప్రకారం మంగళవారం ప్రవేశపెడతాము·

## జీరో అవర్

శ్రీ జె·సి·దివాకరరెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వున్నపుడు కొన్ని యిండస్ట్రీకు సేల్సుటాక్సు మినహాయింపులు యిచ్చారు· ఆనాడు కొత్త పరిశ్రమలు ఈ రాష్ట్రానికి రావాలని, అంతకుముందు వున్న పరిశ్రమలతో పోటీ తట్టుకోడానికి ఆనాడు మినహాయింపులు యిచ్చారు· అయితే ఈనాడు ఈ రాష్ట్రప్రభుత్వం 2 సంవత్సరాలలో రూ·1400 కోట్లు మిస్‌యూజ్ చేసింది· తెలుగుదేశం పార్టీ ఎం·పి·గారికి సంబంధించిన చాక్‌లెట్ పరిశ్రమద్వారా ఈ నష్టం వస్తోంది· అలాగే కాఫీ ఉత్పత్తిదారుల విషయంలో ఎలాంటి మినహాయింపులూ యివ్వకుండా ఈ రాష్ట్రప్రభుత్వం తెలుగుదేశం ఎం·పి· శారదగారి పరిశ్రమకు రూ·5 కోట్ల వరకూ మినహాయింపు యిచ్చారు· అట్లాగే స్టీల్ పరిశ్రమలు ఆదునికీకరణ చేయగానే రూ·15 కోట్లు మినహాయింపు యిచ్చారు· స్టీల్ కాస్టింగ్ వంటి పరిశ్రమలకు ఏలాంటి మినిహాయింపులూ కూడా యివ్వకూడదు· కాని యిచ్చారు· స్టీరింగ్ కమిటీ మీద పొలిటికల్ వత్తిడి తీసుకువచ్చి రూ·1400 కోట్ల మినహాయింపులు యిచ్చారు· ఇది దారుణమైన విషయం· అట్లాగే టూరిజం రికగ్నయిజు చేసిన ప్రాంతాలలో ఉన్న హోటల్సుకు కూడా మినహాయింపులు యిస్తున్నారు· హైదరాబాదులో ప్రభుత్వానికి సన్నిహితంగా వుండే ఒక వ్యక్తి యొక్క హోటల్సుకు కూడా చాలా మినహాయింపులు యివ్వడం జరిగింది· ఎక్కడో రూ·135 కోట్ల యూరియా స్కాము జరిగిందని ప్రభుత్వం చెబుతోంది· మరి వీరు చేస్తున్న రూ·1400 కోట్ల నష్టానికి ఎవరు బాధ్యులు? ఎవరి నోట్లో దుమ్ముకొట్టారు? వెంటనే సభా కమిటీని వేయాలని

కోరుతున్నాను. ప్రూవ్ చేయడానికి మేము సిద్ధంగా వున్నాం. మీరు డైరెక్షన్ యివ్వండి అధ్యక్షా, వాళ్ళు ఎలాగూ ఒప్పుకోరు. అందుకే మిమ్మల్ని అడుగుతున్నాను రాష్ట్ర ప్రజల సంక్షేమం దష్ట్యా ప్రజలకు న్యాయం చేయాలని సభా కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.అశోకగజపతిరాజు:- అధ్యక్షా, ఇండస్ట్రీస్ ఇన్సెంటివ్స్, సేల్సుటాక్సు గురించి పెద్దలు మాట్లాడేరు. There is a standard central rule. We are competent like other States in the country. He has laso alleged about certain irregularities. The matter has been noted. If there are any irregularities, we will definitely take action.

(గౌరవసభ్యులు శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి, శ్రీ ఎం.కోదండరెడ్డి, శ్రీ కె.లక్ష్మినారాయణ, శ్రీ జె.సి. దివాకరరెడ్డి లేచి హౌస్ కమిటీ వేయాలని కోరారు.)

Mr.Speaker:- There must be some procedure. During zero hour one Member from each party would get opportunity. You cannot demand reply during zero hour, if the Government is prepared then they can give reply. Further, you cannot substantiate what the other Member has already said.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎప్పుడో చెప్పమనండి.

Mr.Speaker:- Please do follow the rules.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- 14 వందల కోట్ల రూపాయల కుంభకోణమండీ.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, వారికి అన్నిటిల్లో కుంభకోణం కనిపిస్తుంది. అంతకన్న చెప్పేది లేదు.

Mr.Speaker:- During zero hour the Members who have been permitted only should speak.

శ్రీ పి.రామయ్య:- ప్రజలపై భారం వేస్తారు, పెట్టుబడిదారులకు మినహాయింపులు యిస్తారు.

Mr Speaker:- You give notice under a different rule జీరోఅవర్ ఒకే యిష్యూ మీద మాట్లాడి, యిలాగే జీరో అవర్ను ఉపయోగించుకుంటామంటే ఉపయోగించుకోండి. ఒక సిస్టం ఫాలోకండి. మీరు మాట్లాడాలంటే, తీసుకుని

మాట్లాడండి. నాకు అబ్జెక్షను లేదు. I don't allow to substantiate it. You are wasting 20-30 minutes on every issue.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- ఇంతకంటే ఘోరంయింకేం వుంటుంది?

Mr.Speaker:- You have demanded and the Government has replied to some extent. If you want to discuss in the detail then you give notice.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- కోట్ల రూపాయలు కమీషను తీసుకున్నారు. ముడుపులు తీసుకున్నారు. అందుకోసమే యిచ్చారు మినహాయింపులు.

Mr.Speaker:- I cannot run the House like this.

(Interruptions)

Then I have to bring certain new rules for zero hour.

11.10 ఉ. శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- జీరో అవర్ అయితే ఏమిటి? మాపార్టీ తరపున మేము ప్రొటెస్ట్ చేస్తాము.

Mr.Speaker:- There are other rules under which you can give notice.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ప్రొటెస్ట్ చేసేప్పుడు ఒక మాట చెప్పి చేయవద్దా?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ అంటే ఏమిటి చెప్పండి? జీరో అవర్లో సమాధానం ఉండదు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- 14 వందల కోట్ల రూపాయలు....

Mr.Speaker:- Might be. You cannot argue with the Chair like this. What is your protest?

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ప్రజలమీద 5 వేల కోట్ల రూపాయల పన్నులు వేశారు. చిన్నపని కావాలంటే జన్మభూమి, రోడ్లు కావాలంటే జన్మభూమి, మరుగుదొడ్లు కావాలంటే

జన్మభూమి అంటారు. 50 శాతం కంట్రిబ్యూషన్ వసూలు చేస్తారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని మధ్యపెట్టి కార్యక్రమాలన్నీ ఆపివేయడం జరుగుతోంది. అన్ని కార్యక్రమాలు మూసి వేస్తున్నారు. ప్రజలమీద 5 వేల కోట్ల రూపాయల పన్నులు వేశారు. మధ్యపాన నిషేధం తీసివేసినందున 5 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. రెండు రూపాయల కిలో బియ్యం పథకం తీసివేసి 13 వందల కోట్ల రూపాయలు ఆదా చేసకొన్నారు. 14 వందల కోట్లు ఇండస్ట్రీలకు, వారికి కావలసిన బంధువులకు, ఎం.పి.లకు రాయితీ ఇచ్చి, దానిపైన పర్సంటేజి పెట్టుకొని పెద్దఎత్తున...

(అంతరాయం)

14 వందల కోట్ల రూపాయలు మింగుతున్నారు. సిగ్గు లేదు.

Mr.Speaker:- Venkat Reddy Garu, is it the way to behave in the House. How can I permit? He is passing sweeping remarks without giving notice. This is zero hour.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- నేను వాస్తవాలు చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- వాస్తవాలు చెప్పినా ఏమి చెప్పినా మీరు నిస్సం అబ్జర్వ్ చేయవలసి ఉంటుంది. మీరు మీరే రిమార్క్స్ పాస్ చేసుకొంటే ఎలా ? ప్రస్తుతం మనం జీరో అవర్లో ఉన్నాము.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 14 వందల కోట్ల రూపాయలు ఇండస్ట్రియలిస్టులకు వారికి కావలసిన వారికి రాయితీలు ఇచ్చారు. రాష్ట్రప్రజలు ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ వారికి ఆర్థికంగా సహాయంగా చేయకుండా ముఖ్యంగా దళితులు, బలహీనవర్గాలు కార్మికులు, రైతుకూలీలు వంటి వర్గాలకు ఎటువంటి కార్యక్రమాలు చేయకుండా తమకు కావలసిన ఎం.పి.లకు బంధువులకు 14 వందల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తున్నదానికి హౌస్‌కమిటీ వేయాలని కోరుతున్నాము రాష్ట్ర ఖజానాను ఖాళీచేస్తున్నదానికి హౌస్‌కమిటీ వేయాలని కోరుతున్నాము. మేము దీనిని నిరూపిస్తాము అని ధైర్యంగా చెబుతున్నాను. హౌస్‌కమిటీ వేయనిదానికి నిరసనగా మేము సభనుండి ప్రొటెస్టు చేస్తున్నాము.

(కాంగ్రెస్-ఐ పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభనుండి నిష్క్రమించారు)

శ్రీ పి.అశోక గజపతి రాజు:- అధ్యక్షా, నిస్సం ఏమిటంటే, గౌరవ కాంగ్రెస్‌పార్టీల సభ్యులు రెయిజ్ చేసిన ఇస్యూ జీరో అవర్లో క్వాంటిఫైటివ్ అవుతుందా?

Mr.Speaker:- It cannot be quantified.

శ్రీ పి·రామయ్య:- అధ్యక్షా, ముందు నన్ను ఒక్క నిముషం మాట్లాడనివ్వండి· తరువాత మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి· నేను మాట్లాడేది కూడా అదే ఇష్యూ·

శ్రీ పి· అశోక గజపతి రాజు:- వారికి రిప్లయి కావాలంటే చెబుతాను· నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- రిప్లయి కావాలంటే నోటీసు ఇవ్వండి వస్తుంది· జీరో అవర్లో ఊరికే రెయిజ్ చేస్తే ఎట్లా వస్తుంది?

శ్రీ పి·అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, 14 వందల కోట్ల రూపాయలు ఖజానాకు గండిపడుతోందని అభూత కల్పనలు సృష్టించడానికి కాంగ్రెస్‌పార్టీ వారు ప్రయత్నం చేస్తున్నారు· ఇది మంచి పద్ధతి కాదు· నిజానికి సేల్స్‌ట్యాక్స్ ఇన్సెంటివ్స్ అన్ని రాష్ట్రాలలో వున్నాయి· మన రాష్ట్రంలో కూడా ఉంది· అది ఎందుకు ఇస్తున్నామంటే, మన రాష్ట్రంలో ఇంకా పరిశ్రమలు రావాలనీ, విపరీతంగా వున్న మన నిరుద్యోగ సమస్యను కొంత తొలగించడానికి మేము పూనుకొంటున్నాము· దేశం మొత్తం మీద ఒకప్పుడు 5వ స్థానంలో వుండే మన ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ ఈరోజు 4వ స్థానంలోకి రావడం జరిగింది· ఈ విధంగా మేము ప్రయత్నం చేస్తుంటే, మేము 14 వందల కోట్ల రూపాయలు మింగివేశామని కాంగ్రెస్ మిత్రులు ఆరోపణ చేయడం సత్యదూరమయిన మాట· ఎప్పుడు లేచి మాట్లాడినా బంధువులు, మిత్రులు ఎం·పీ·లు ఎం·ఎల్·ఏలు ప్రజా ప్రతినిధులు అని ఆరోపించడం మంచి పద్ధతి కాదు· దీనివలన సభాసమయం వృధాకావడం తప్ప ఏమీ లేదు· If they wanted to get information they would not have raised it during zero hour. They would have given notice under relative rules. They had misused the time of the august House. This is what I want to submit to the House.

శ్రీ సిహెచ్· విఠల్ రెడ్డి:- ఇదే సంగతి ముందే చెబితే సరిపోయేది కదా?

శ్రీ పి·రామయ్య:- అధ్యక్షా, వాళ్ళు ఇన్సెంటివ్ అని చెబుతున్నారు· మేము ఎగ్జంప్షన్ అని అంటున్నాము· 14 వందల కోట్లు కాదని అన్నారు· ఎంతో చెప్పండి·

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్లో క్లారిఫికేషన్ అడిగితే ఎట్లా?

శ్రీ పి·రామయ్య:- మంత్రిగారు చెప్పారు· ఇన్సెంటివ్ అని వారంటే మేము ఎగ్జంప్షన్ అని అంటున్నాము· ప్రజల మీద రెండు వేల కోట్ల రూపాయల భారం పెట్టి వారికి ఎగ్జంప్షన్ ఇవ్వడం ఏమిటి? 14 వందల కోట్లు కాదని అన్నారు· ఎంతో చెప్పండి·

శ్రీ పి·అశోక గజపతి రాజు:- ఎవరికీ ఎగ్జంప్షన్ ఇవ్వలేదు· స్టాండర్డ్ జీ·వో అన్ని రాష్ట్రాలకు ఉంటుంది· కాపీ కావాలంటే మీకు కూడా పంపుతాను· మీరు అనుమానం పెట్టుకోనక్కరలేదు· ఎవరికీ స్పెషల్ ఎగ్జంప్షన్ లేదు· మీరు అందరం సమానమే· దయచేసి కాంగ్రెస్‌వారి అభూతకల్పనలు మనసులో పెట్టుకోకండి· వారు సమయాన్ని వృధా చేస్తారు·

శ్రీ కె· సుబ్బరాజు.- అధ్యక్షా, కృష్ణాజిల్లా ముసునూరు గ్రామంలో ఈనెల 13వ తేదీన అనుమానస్పద పరిస్థితిలో మృతిచెందిన వెనుకబడిన తరగతులకు చెందిన పేదరాలు కంజిరాల భారతి మరణం తరువాత జరిగిన పరిస్థితులలో దళితులపైన దాడి జరిగింది· ఆ పరిస్థితిని సమీక్షించడానికి సి·పి·ఐ పార్టీ రాష్ట్ర ప్రతినిధులుగా నేను, నా తోటి శాసనసభ్యుడు ప్రసాద్‌గారు నిన్న ముసునూరు గ్రామం వెళ్లి నాలుగయిదు గంటలపాటు గ్రామంలో పర్యటించి ప్రజల పరిస్థితులు, విషయాలు తెలుసుకొని రావడం జరిగింది· చాలా దారుణమయిన విషయం· ఈనాటివరకు వారం రోజుల అయినా, ఏ రకమయిన పద్ధతిలో మృతిచెందిందో నిర్ధారణ చేయలేని పరిస్థితి· కంజిరాల భారతి అనే మహిళ కేవలం ఒక బాతును దొంగిలించింది అనే నేరంమీద పోలీసుస్టేషనుకు తీసుకొని వెళ్లారు· ఆమె ఏ రకమయిన పరిస్థితిలో ఇంటికి వచ్చిందో తెలియకుండా ఇంట్లో శవమై తీవ్రమయిన అనుమానాలకు దారితీస్తున్న విషయం· దీనికి సంబంధం లేని వర్గాలు కూడా పేదరాలికి అన్యాయం జరిగిందనే అభిప్రాయంతో ఆందోళన చేస్తున్నారు· ఈ సందర్భంలో ఎన్నడూ రోడ్డుమీదకు రానివాళ్లను 200 మంది దళిత మహిళలపై కనీసం మహిళలు అనే విచక్షణ లేకుండా చాలా తీవ్రమయిన పద్ధతిలో పోలీసులు వారి ఇండ్లపై దాడిచేశారు· గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ జిల్లాకు వచ్చిన తరువాత ప్రశాంత వాతవరణం ఏర్పడింది రెండు మూడు రోజుల తరువాత కూడా బాధితులను పరామర్శించడానికి, గోగులు చూడడానికి ఎవరు రాకపోవడం చాలా తీవ్రమయిన విషయం· దాదాపు రెండు వందల మంది దళితుల మీద దాడి జరిగితే ఇంతవరకు చర్య తీసుకోలేదు· దళితులపై దాడి జరిగిన 24 గంటలోపల విచారణ జరపాల్సిన అవసరం ఉందనే చట్టం ఉంది· కాని దళితుల మీద దాడి

11·20 ఉ· జరిగి 7 రోజులు గడుస్తున్నప్పటికీ, ఈనాటికీ కదల లేని పరిస్థితులలో వున్నటువంటి వారిని ఎవరూ చూసే పరిస్థితి లేదు· తిండిలేని వారికి తిండి పెట్టే పరిస్థితి లేదు· రెవిన్యూ యంత్రాంగం సరియైన పద్ధతిలో చర్యలు తీసుకోవడం జరగలేదు ఇది చాలా తీవ్రమైన విషయం పోలీసు స్టేషనుకు సంబంధించి బాధ్యులైన వారిని ఒకటి అరా సస్పెండు చేయడం జరిగింది· అక్కడ వున్నవారందరిని బదిలీ చేస్తామని అన్నారు కాని అది జరగలేదు· సి·బి·సి·ఐ·డి· ఎంక్వైరీ వేశారు· పోలీసులు చేసిన దారుణాలపై సి·బి·సి·ఐ·డి· ఎంక్వైరీ వేయడంవల్ల న్యాయం జరగదు, జుడిషియల్ ఎంక్వైరీతో న్యాయం జరుగుతుంది· చనిపోయిన ఆమె భర్త ఇచ్చిన రిపోర్టులో నా భార్య మరణానికి పోలీసువారు, మరో ఆరుగురు వ్యక్తులు కారణమని పేర్కొంటే ఈనాటి వరకూ ఆ ఆరుగురినీ అరెస్టు చేయడానికి కానీ, విచారించడానికి కాని ఎటువంటి చర్యతీసుకోలేదంటే ఎంత దారుణమైన పరిస్థితి వుందో అర్థమవుతుంది·

ఆనాడు బందిపోట్లు, రజాకార్లు బీభత్సాన్ని సృష్టించిన విధంగానే పోలీసులు ఆ గ్రామంలో విచక్షణారహితంగా మహిళలపై దాడిచేశారు. అక్కడ వున్న కొట్లలోకి జొరబడి అన్నీ ధ్వంసం చేశారు, ఇళ్ళల్లోని టి.వి.లు ట్యూబులైట్లు పగలగొట్టారు. అక్కడి షాపులలో వున్న తినుబండారాలను తిని, మంచినీరు ఇచ్చిన మహిళను కూడా చితకబాదిన సంఘటన జరిగింది. ఈ జరిగిన దారుణాలన్నిటికీ బాధ్యులైన వారిపైన చర్య తీసుకోవాలి. గ్రామం మొత్తం మీద దళితులు తినడానికి కూడా ఏమీ లేదు. వారికి రేషన్ ఇప్పించడం ద్వారా దీనిపై న్యాయ విచారణ చేయడం ద్వారా, ఇటువంటి దుర్మార్గమైన సంఘటన పునరావృతం కాకుండా వుండేందుకు పోలీసులపై ఖచ్చితమైన చర్యలు తీసుకోవడం ద్వారా వారికి న్యాయం చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు విషయాన్ని వివరంగా చెప్పారు. ముసునూరు గ్రామానికి నేను వెళ్ళడం జరిగింది. అక్కడ స్థానిక శాసనసభ్యులు, హనుమంతరావుగారు ఎం.పి.పి., సి.పి.ఐ. సి.పి.ఎం. కాంగ్రెసు పార్టీలకు సంబంధించిన నాయకులు అందరూ నేను అక్కడకు వెళ్ళినపుడు వున్నారు. చనిపోయిన మహిళ ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులతో నేను మాట్లాడడం జరిగింది. అలాగే ఎస్.సి. వాడలకు కూడా నేను వెళ్ళాను, వారందరితో మాట్లాడి, ఇళ్ళలో జరిగిన నష్టాన్ని కూడా పరిశీలించడం జరిగింది. ఆ రోజే నేను వెంటనే ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. వుమన్ డాక్టర్స్ కూడా వెళ్ళారు. అక్కడ ఎస్.సి.లకు తినడానికి తిండి కూడా లేదని అంటున్నారు. వెంటనే 10 కిలోల బియ్యం ఒక్కొక్క కుటుంబానికి ఇవ్వడం జరిగింది. చనిపోయిన వారి కుటుంబానికి రు.1.00 లక్ష ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రకటించడం జరిగింది. ఈ సంఘటన జరగగానే ముఖ్యమంత్రిగారు నన్ను వెళ్ళమని అన్నారు. వెంటనే నేను అక్కడకు వెళ్ళాను, సంబంధిత శాసనసభ్యులు కాని, వివిధ పార్టీలకు చెందిన నాయకులందరితో చర్చించిన తరువాత, వారు చెప్పిన అభిప్రాయాలను వెంటనే అమలు చేయాలనే ఆలోచనతో కొన్ని నిర్ణయాలను తీసుకోవడం జరిగింది.

బాధ్యులైన హెడ్ కానిస్టేబుల్‌ను వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది. ఎస్.ఐ.ను, ఇతర సిబ్బందని షిఫ్టు చేయడానికి ఆదేశాలు ఇచ్చాము.

అక్కడకు వెళ్ళిన సందర్భంలో అన్ని పార్టీల వారితో చర్చించిన తరువాతనే నిర్ణయాలు తీసుకుని దానిని అమలు చేయడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. ఎస్.పి.గారు రెండు మూడు రోజులు అక్కడనే వున్నారు. కలెక్టర్‌గారు రెండు మూడు సార్లు ఆ గ్రామాన్ని విజిట్ చేయడం జరిగింది. ఇప్పుడు అక్కడ ప్రశాంతమైన పరిస్థితి వుంది. సుబ్బరాజుగారికి తెలుసు, వారి పార్టీవారు చెప్తే వుంటారు అందరితో చర్చించిన తరువాతనే అన్ని నిర్ణయాలూ తీసుకున్నాము.

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

Sri Ch. Vidyasagar Rao:- It is a serious issue.

Sri P.Nageswara Rao:- That is not correct. We prove it.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- సర్, నేను నిన్న కలెక్టర్‌గారితో మాట్లాడాను. వారు 10 కిలోల బియ్యం ఇచ్చామని చెప్పారు. వీరు ఇవ్వలేదని చెబుతున్నారు. నేను మరొకసారి వెరిఫై చేస్తాను.

Mr.Speaker:- You verify and say it.

(అంతరాయం)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- స్థానిక శాసనసభ్యులు 2 రోజులు అక్కడనే వున్నారు. అన్ని పార్టీల వారితో మాట్లాడిన తరువాత వారి నిర్ణయాలు ఏమైతే వున్నాయో, ఆ మేరకే నేను ఆదేశాలు ఇచ్చాను.

(తిరిగి అంతరాయం)

నేను మళ్లీ వెరిఫై చేసి మీకు ఒక అరగంటలో చెబుతాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- (ప్రతిపక్ష సభ్యులవైపు చూస్తూ) అరగంటలో వెరిఫై చేసి చెబుతాను అంటున్నారు కదా.

శ్రీ సిహెచ్.విద్యాసాగర రావు:- మంత్రిగారు అందరితో మాట్లాడామని అంటున్నారు. గ్రామ ప్రజల ఆలోచన మంత్రిగారి ప్రకటనకు పూర్తిగా విరుద్ధంగా వుంది. మాల, మాదిగ కులాలకు చెందిన దళితులు వందలు, వేలాది మంది గ్రామంలో వున్నారు. వారు చాలా స్పష్టంగా డిమాండు చేస్తున్నారు. దళితులను పోలీసులు పేర్లు పెట్టి తిట్టారు, కొట్టారు. అటువంటి వారిపై ఎస్.సి. ఎస్.టి. యాక్టు క్రింద కేసులు పెట్టాలి. వారికి ఒక్క బియ్యపు గింజ కూడా రాలేదు. అక్కడ 144వ సెక్షను విధించారు. అంత చిన్న గ్రామంలో 144వ సెక్షను విధించి గ్రామమంతా పోలీసులతో నింపివేసారు. ఇంత దారుణమైన సంఘటన రాష్ట్రంలో ఎక్కడా జరగలేదు. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలి.

శ్రీ కె.సుబ్బరాజు:- గౌరవ మంత్రిగారు అక్కడకు వచ్చిన తరువాత మంచి వాతావరణం వచ్చింది. కాని వారు వెళ్లిన తరువాత ఈ రోజు వరకూ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది తప్ప, ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. నిన్న సాయంత్రం వరకూ

వారికి బియ్యమే కాదు, ఏ రకమైన సహాయమూ అందలేదు. నేను ఛాలెంజ్ చేసి చెప్పగలను. మీకు ఫోన్ ద్వారా సమాచారం వచ్చి వుంటే నాకు తెలియదు. రెవిన్యూ అధికారుల గురించి చెబుతున్నారు. కలెక్టర్‌గారు మినిస్టర్‌గారితో వచ్చారు. ఆర్.డి.ఒ. కాని, ఎం.ఆర్.ఒ. కాని ఇంటింటికీ వెళ్ళి విచారించవలసింది నిన్న సాయంత్రం వరకూ - మేము అక్కడ వున్నంత వరకూ జరగలేదు. అమాయకులు 39 మంది మీద కేసులు పెట్టారు. ఇళ్ళ మీద పడి దాడి చేసిన పోలీసులపై ఏరకమైన కేసులు పెట్టి శిక్షిస్తారనేది తేల్చవలసి వుంది. పోలీసులు చేసిన దౌర్జన్యాలపై సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ సరిపోదు, జుడిషియల్ ఎంక్వైరీ చేయాలి. దాని మీద నిర్ణయం చెప్పాలి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- కలెక్టర్ గారితో నేను మాట్లాడాను. ఎవరూ అక్కడకు వెళ్ళలేదని వారంటున్నారు. నిన్న కలెక్టరుగారు కూడా అక్కడకు వెళ్ళి వచ్చారు. మీరు 10 కె.జి.ల బియ్యం ఇవ్వలేదని అన్నారు. నేను వెరిఫై చేస్తాను. మీరు కూడా వెరిఫై చేయండి. నేను అన్ని పార్టీల నాయకులతో మాట్లాడాను.

(అంతరాయం)

స్థానిక శాసనసభ్యులు అక్కడే రెండు రోజులు వున్నారు. డాక్టర్లను పంపించాము, సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేశాము. ఎక్స్‌గ్రేషియా ఇచ్చాము, కొందరిని సస్పెండ్ చేశాము. కలెక్టర్‌గారికి అవసరమైన ఆదేశాలు ఇచ్చాము. అన్ని పార్టీల వారి అభిప్రాయాలు తీసుకుని, ఆమేరకు యాక్టు చేశాము. దయచేసి దీనిని రాజకీయం చేయవద్దని కోరుతున్నాను.

(ప్రతిపక్ష పార్టీల సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఇట్లా చేస్తే హౌజ్ ఎట్లా నడుస్తుందో చెప్పండి. అసలు వారు చెప్పవలసిన అవసరం లేదు జీరో అవర్‌లో. మీరు అర్థం చేసుకోకపోతే ఎట్లా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఒక ఎస్.సి.స్త్రీని హత్య చేయడం జరిగింది. ఎస్.సి.వాడకు వెళ్ళివారిని కొట్టడం జరిగింది. సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేశారు. వారు కూడా ఇంతవరకు అక్కడకు వెళ్ళి విచారణ చెయ్యలేదు. ఎవరిపైన చర్య తీసుకోలేదు. బియ్యం కూడా ఇవ్వలేదు. వారి గుడిసెలు పోయాయి, వాటిపై ఎంక్వైరీ చెయ్యలేదు. ఇంత దారుణ మారణకాండ జరిగితే సకాలంలో ప్రభుత్వం చర్య తీసుకోనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. కు చెందిన సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- వారికి విషయాలు సరిగా తెలియనట్లుగా వుంది. నేను గ్రామానికి వెళ్ళి 2 గంటలు వుండి వచ్చాను.....

Mr.Speaker:- They are protesting. Why do you (Sri A. Madhava Reddy) stand?

11·30 ఉ· శ్రీ పి·రామయ్య:- దళితులపై దాడి చేశారు, కేసులు పెట్టారు· మీరు కేసులు ఉపసంహరిస్తామని చెప్పారు కానీ ఉపసంహరించలేదు· ఎక్స్‌గ్రేషియా వీరికి ఇస్తారా? పోలీసులపై ఐ·పి·సి· సెక్షన్ 302 క్రింద కేసులు పెడతామన్నారు· ఇంత వరకు పెట్టలేదు· పోలీసు దాడులలో ఆస్తులు పోగొట్టుకొన్న దళిత బలహీనవర్గాల వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు ఇవ్వలేదు· ఈ విషయాలపై హోం శాఖ మంత్రి గారు సమాధానం చెప్పాలి·

శ్రీ ఎ·మాధవరెడ్డి:- అధ్యక్షా, రామయ్య గారిదీ అదే జిల్లా· ఆ వడ్డెర మహిళ ఎలా చనిపోయిందో తెలుసుకోవడానికి జిల్లా ఎస్·పి·అడిషనల్ ఎస్·పి·వెళ్లినప్పుడు కారు పగలకొట్టడం జరిగింది· అడిషనల్ ఎస్·పి·ని కొట్టడం జరిగింది· అక్కడ 144 సెక్షన్ పెట్టినప్పుడు ఆందోళన జరిగినప్పుడు లాఠీ చార్జ్ చేయడం జరిగింది· కొంత మందికి దెబ్బలు తగిలాయి· నేను ఆ ప్రాంతానికి వెళ్లి చూశాను· ట్రీట్‌మెంట్ నిమిత్తం డాక్టర్‌ని పంపించాము· ప్రభుత్వం వెంటనే స్పందించింది· సి·పి·ఐ· సి·పి·ఎం· కాంగ్రెస్ మరియు బి·జె·పి· వారితో చర్చించే నిర్ణయం తీసుకొన్నాము·

(అంతరాయం)

శ్రీ పి·రామయ్య:- భారతి మృతికి కారణమైన పోలీసులపై ఐ·పి·సి· సెక్షన్ 302 క్రింద కేసులు పెడతామని చెప్పారు·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి· ఇది జీరో అవర్ మీరు ఏ అంశాన్నైనా రెయిజ్ చేయవచ్చు· మీరు డిస్కస్ చేయాలంటే నోటీస్ ఇవ్వండి· జీరో అవర్‌ని ప్రొలాంగ్ చేస్తూ వెళితే ఎట్లా? మనం ప్రొసీజరుని కూడా ఫాలో కావాలి·

(అంతరాయం)

శ్రీ పి·రామయ్య:- మేము నోటీస్ ఇచ్చామండి·

(అంతరాయం)

శ్రీ సిహెచ్·విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, మంత్రిగారు పదే పదే అన్ని పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకొన్నామని అంటున్నారు· అది సరైనది కాదు· భారతి వెనుకబడిన కులానికి చెందిన మహిళ భారతి హత్యకి సంబంధించిన అంశం ఒకటి అది చేరు· మాల, మాదిగ

కులస్థులపై తీవ్రంగా లాఠీ చార్జీ చేయడం జరిగింది. వారిపైన ఎందుకు జరిగిందో ఆ విషయాలు మంత్రికి తెలియవు. జుడీషియల్ యింక్వయిరీ చేస్తేనే తప్ప ఆ విషయాలు బయటకు రావు. మూడు వందల రూపాయల జరిమాన పోలీస్ స్టేషన్‌లో వేశారు. బాతు దొంగతనమైతే మీరు కేసులు పెట్టాలి. ఒక వేళ మీరు డిమాండ్ చేస్తే ఆమె బ్రతికేది. మీరు రిమాండ్ చేయకుండా పంచాయితీ జరిపి 300 రూపాయల జరిమానా అన్నారు. జరిమానా వేసే అధికారం వారికి ఎవరిచ్చారు. ఇది ప్రభుత్వం పొరపాటు కాబట్టి మీరు బాధ్యత వహించి ఆ ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, జుడీషియల్ యింక్వయిరీ వేయించాలని కోరుతున్నాను. అలాగే ఎస్.సి. ఎస్.టి.లపై పెట్టిన కేసులను కూడా విత్‌డ్రా చేయాలి. మాల మాదిగ కులస్థులను బూతులతో తిట్టి లాఠీ చార్జి చేశారు.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, జరిగిన సంఘటన బి.సి. ఎస్.సి. ఎస్.టి. కమ్యూనిటీలదని కాదు. ఒక మహిళను రాత్రిపూట పోలీస్ స్టేషన్‌కి తీసుకువెళ్ళడం అన్నది తప్పు, పోయింది ఒక రూపాయి బాతు. దాని కోసం ఒక మహిళ ప్రాణం తీయడం ఎంతోఅమానుషమైనది. ఈ ప్రభుత్వం దీని విషయమై సీరియస్‌గా యాక్షన్ తీసుకోకుండా ప్రతిపక్షాలతో మాట్లాడామనీ, దీనికి పరిష్కారం కుదుర్చుకొంటున్నా మనీ అంటున్నారు. జరిగిన సంఘటనలో బాధ్యులైన వారిని సస్పెండ్ చేసి, వారిపైన కేసులు పెట్టి అరెస్టు చేయాల్సినది. ఇంతవరకు శిక్షించలేదు. బియ్యం పంపించామని మీరు అంటున్నారు అవి వారికి చేరలేదని వారంటున్నారు. దారిలో మీ పార్టీ వారు ఎవరు కొట్టేశారో ఆలోచించండి.

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, సుబ్బరాజు గారు, విద్యాసాగర్‌రావు గారు, లక్ష్మీపార్వతి గారు మాట్లాడారు. నేను ఆ గ్రామానికి వెళ్ళి రెండు గంటల పాటు అక్కడ అందరితో మాట్లాడాను. అక్కడ లోకల్ ఎం.ఎల్.ఎ. మండల ప్రెసిడెంటు కూడా ఉన్నారు. అక్కడ ఉన్న పరిస్థితి వివరించారు. శ్రీ విద్యాసాగర్‌రావు నిన్న ఇక్కడ అశాంతి విషయమై చర్చ జరుగుతుంటే కనిపించలేదు. ఇక్కడ అశాంతి విషయమై చర్చ జరుగుతుంటే విజయశాంతిని తీసుకొని ఆయన అక్కడికి వెళ్ళారు. ఆ విషయం తరువాత తెలిసింది. బహుశా వారికి ఆ విషయం అంతా తెలిసి ఉండాలి. వారికి విషయం అర్థమై ఉండాలి. మీ పార్టీ వారు నన్ను కలిసి మాట్లాడారు. అందరితో చర్చించిన తరువాత కొన్ని నిర్ణయాలు అమలు చేస్తున్నాము. కొందరిని సస్పెండ్ చేశారు. కొందరిని ట్రాన్స్‌ఫర్ చేయమని ఆదేశాలు ఇచ్చాము. ట్రీట్‌మెంట్ నిమిత్తమై డాక్టర్స్‌ని పంపాము. ఎక్స్‌గ్రేషియా ప్రకటించాము. ఇవన్నీ చేశామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీమతి ఎన్·లక్ష్మీపార్వతి:- జుడీషియల్ యింక్వయిరీ వేయమనండి·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీస్ ఇవ్వండి· సోమవారానికి పోస్ట్ చేస్తాను· అప్పుడు డిస్కస్ చేయండి·

Sri Ch.Vidyasagar Rao:- In the meanwhile...

Mr.Speaker:- NO question of meanwhile. Minister will talk to you in his Chambers.

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:- 304 క్రింద వారు నోటీస్ ఇచ్చారని చెప్పారు· తమరు పోస్ట్ చేస్తున్నారా?

మిస్టర్ స్పీకర్:- నోటీస్ వారు మామూలుగా ఇచ్చారు· మీకు ఇంపార్టెంట్ అంటే చేస్తాను· సోమవారం పోస్ట్ చేస్తాను· మీరు డిస్కస్ చేసుకోండి· దేనికైనా ప్రొసీజరనేది ఉంటుంది· ఊరకే లేచేసి డిస్కషన్ అంటే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తముగా విద్యుత్ బోర్డునే విభజించి, రైతులపైన, గృహ వినియోగదారులపైన భారం పెడుతున్నారన్న దానిని···

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో రైజ్ చేశారు· మిగతా డిస్కషన్ ఎందుకు?

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:- రాష్ట్ర వ్యాప్తముగా విద్యుత్ బోర్డుని విభజించాలని చూస్తున్నారు· దాని విషయమై రాష్ట్ర వ్యాప్తముగా వేలాది మంది రైతులు ఉద్యోగులు వచ్చి ఇక్కడ ప్రొసెషన్‌లో పాల్గొంటామంటే మీరు నిషేధించారు· బహిరంగ సభ చేసుకోమన్నారు· ఈ సమస్య రైతాంగానికి చావు బ్రతుకుల సమస్యగా మారింది· అధ్యక్షా, మీరు వినడం లేదు·

మిస్టర్ స్పీకర్:- నేను వింటున్నాను· మిమ్మల్నే చూస్తున్నాను·

11·40 ఉ· శ్రీ ఎన్·రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఈ విషయమై ఉద్యోగులు, రైతులు వేలాదిమంది ప్రదర్శన యిచ్చేందుకు ఇక్కడకు వస్తే, వారిని ప్రదర్శన కూడదని నిషేధించారు· బహిరంగ సభకు మాత్రం అనుమతించారు· మీరు రైతుల పరిస్థితిని ఏమి

చేస్తున్నారు? రైతాంగం మీద ఎనర్జీ చార్జీలు పెంచడం అన్నది ఏమిటి? విద్యుత్ బోర్డును విభజించి రైతుల మీద భారం వేయడానికి మీరు నిర్ణయించిన దానికి నిరశనగా రైతులు, ఉద్యోగులు వేలాది మంది ప్రదర్శన యివ్వడానికి యిక్కడకు వచ్చారు. ప్రభుత్వ విధానం ఏమిటి అన్నది తమ ద్వారా మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. రైతాంగం ఉద్యోగస్తులు వేలాది మంది యిక్కడకు వస్తే వారి సమస్యలను చెప్పుకోనీయకుండా ప్రదర్శనను నిషేధించడం, సభకు మాత్రం అనుమతించడం గూర్చి తెలుపండి. వారి వాక్కులు మీరు కాలరాస్తున్నారు.

శ్రీ పి.అశోక గజపతి రాజు:- అధ్యక్షా, గౌరవసభ్యులు కొన్ని విషయాలు లేవనెత్తారు. అందులో అగ్రికల్చరిస్టుల ప్రాబ్లం, ఎంప్లాయీస్ ప్రాబ్లం, వినియోగందారుల ప్రాబ్లం మొదలైనవి. Nobody's employment is going to be removed. ఇది ప్రాబ్లం కాదు. ఎంప్లాయీస్‌కు ఒక గ్యారంటీ కూడా ఇవ్వడం జరిగింది. We have entered into agreements also with certain unions and the copies of the agreements will be available with us and there is no question of hiding anything. వ్యవసాయదారుల గురించి ఎనర్జీ గురించి, ఇండస్ట్రీస్ గురించి మనం ఎదుర్కొంటున్న సమస్యలు, పవర్ పార్చేజెస్ గురించి మనం ఈ హౌస్‌లో చాలా సార్లు చెప్పుకోవడం జరిగింది. Even in the last Session a document was placed before them and their suggestions were also sought for. Now the question is of restructuring of the Electricity Board some of us feel that restructuring of the Electricity Board will entail a larger quantity of energy which is required for the development of the state. As far as tariffs are concerned they are not linked with restructuring. The Electricity Board was started in the year 1959-60 and the tarrifs that existed at that time are not existing today and there has been upward revision. Since the last tarrifs rivision took-place, transportation and coal costs have considerably gone-up. But, still the Government has not enhanced the tarrifs in the agricultural sector. We have been addressing curselves to the problems of energy theft and we are trying to arrest this problem and in this direction we have also sought the cooperation of the Members.

(Interruptions)

Sri P.Ashoka Gajapathi Raju:- We are trying to balance everything and there is no doubt about it and it is also not the Government's intention to put any section of the people in a disadvantage position.

(Interruptions)

They should know the parliamentary behaviour. They can hold a public meeting and they can discuss on any issue.

Sri P.Nageswara Rao:- Where they can hold? They have been stopped at Hayatnagar. We have no objection if the Minister concerned go and see the situation.

Sri P.Ashoka Gajapathi Raju:- We are not stopping anybody and anyhere and infact we have requested for their suggestions. There is no question of neglecting anybody's interest. At any rate till the Act is amended nothing can be done and as of now oly the Legislation will have to come so that we can keept the Members'suggestions at the time of taking final decision.

Sri P.Nageswara Rao:- Are you allowing the procession?

Sri P.Ashok Gajapathi Raju:- With regard to procession, my colleague will answer. But as far as the energy is concerned we have the responsibility to create more energy and more basic infrastructural facilities in the state and we are working in that direction.

(Interruptions)

Mr.Speaker:- Please take your seats. It is Zero Hour I cann't help.

శ్రీ పి.అశోక గజపతి రాజు:- అధ్యక్షా, రైతులకు వారి హక్కులను కాపాడేందుకు ఈ ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తున్నది. అది మా బాధ్యతగా పెట్టుకున్నాము. ఇందుమూలంగా రైతులకు ఎటువంటి హాని కలుగదు. ఉద్యోగస్తులకు ఎటువంటి హాని కలుగదు. రాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి హాని కలుగదు. ఆవిధమైన చర్యలు తీసుకుంటున్నాము. ఇంకా ఎక్కువ ఎనర్జీ తెచ్చుకునే అవకాశం వుంది ప్రపంచ బ్యాంకుగానీ, మరొకరి డిక్టేషన్ పైన ఏమీ చేయడంలేదు. మన రాష్ట్ర అభివృద్ధికోసం మనం చేస్తున్నాము.

అక్కడ రైతుల హక్కులను, మరొకరి హక్కులను కాలరాయడం కాదు. నిన్న జరిగిన బ్లాస్టింగును దృష్టిలో పెట్టుకుని పోలీసు కమీషనర్‌గారు వారికి ప్రదర్శన జరుపవద్దని, పర్మీషను క్యాన్సిల్ చేయడం జరిగింది. పబ్లిక్ మీటింగుకు మాత్రం ఎటువంటి ఆంక్ష పెట్టలేదు.

(అంతరాయం)

Sri P.Nageswara Rao:- Why the procession is stopped? let them be allowed.

11.50 ఉ. (అంతరాయం)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు సంబంధించి 1104 యూనియన్ వాళ్లతో చర్చ చేయడం జరిగింది. మొన్న జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని ఊరేగింపు నిషేధించడం జరిగిందని విజ్ఞప్తి చేస్తే ఆ యూనియన్‌వాళ్ళు అందరూ కూడా ఒప్పుకొన్నారు. మొదలు ఎర్రగడ్డలో సమావేశము అని అన్నారు. చర్చలు జరిగిన తరువాత మింట్ కాంపౌండులో సమావేశము జరపడానికి వాళ్ళు ఒప్పుకున్నారు. ఈ రోజు చాలా మంది మింట్ కాంపౌండుకు వచ్చారు, ఎవరిని ఆటంకపరచడం జరగలేదు.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఊరేగింపును ప్రభుత్వం వారు నిషేధిస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మొన్న జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని 1104 యూనియన్ వాళ్ళు ఛీఫ్ సెక్రటరీతో సంబంధిత పోలీసు అధికారులతో చర్చలు జరిపారు. ఊరేగింపులను నిషేధించామని వివరంగా నేను చెప్పాను. ఈ రోజు వాళ్ళు సమావేశం పెట్టుకొంటున్నారు వాళ్ళు సమావేశం పెట్టుకొంటే దానిని కూడా రాజకీయం చేస్తామంటే ఎట్లా?

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూల్):- అధ్యక్షా, హాయత్‌నగర్ దగ్గరే ఆపుతున్నారు.

శ్రీ ఎం. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఎర్రగడ్డ దగ్గర మీటింగ్ లేదు, మింట్ కాంపౌండులో మీటింగు అని చెప్పారు, అంతే ఎవరిని ఆపలేదు, వాళ్ళు అందరూ వచ్చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం లేదా?

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, దారుణమైన హత్య గురించి మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. 25–10–97 నాడు సైదాబాదు పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రీన్ పార్కు కాలనీలో ఎ.పి.ఒ.–4, 3333 నెంబరు గల టాటా సుమో వ్యాన్‌లో కుమారస్వామి కడప జిల్లాకు చెందిన అతను, వేణుగోపాల్ జడ్చర్లకు చెందిన అతను మొత్తం ఆరుగురు కిరాయి గుండాలు వచ్చి ఒక పథకం ప్రకారం మాధవరెడ్డి అనే కానిస్టేబులును హత్య చేశారు. ఆ వ్యాన్ కడప జిల్లాకు చెందినది జడ్చర్ల ఎం.ఎల్.ఎ ఇన్‌వాల్వ్ అయినట్లు పోలీస్ ఇన్‌వెస్టిగేషన్‌లో తేలినట్లు తెలుస్తోంది. మాధవరెడ్డి ఒక సస్పెండు అయిన కానిస్టేబులు. అతను ఎస్.పి.కి ఒక పే గన్‌మెన్‌ను ఇవ్వమని కోరినాడు కాని ఇవ్వలేకపోయినారు. ఇతనికి ఉన్న రివాల్వరుకు ఉన్న లైసెన్సును కలక్టరు క్యాన్సిల్ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అక్కడ ఉన్న బి.జె.పి. కార్యకర్తలను కొంతమంది హొట్టనపెట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లకు పోలీసులు ఒత్తాసు పలుకుతున్నారు. డాక్టర్ మధుసూదనరెడ్డి పైన మొన్న బాంబులు వేశారు, అదృష్టవశాత్తు బ్రతికాడు. రాయలసీమలో ఉన్న బాంబుల సంస్కృతి మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్య ప్రజలను బ్రతకనీయకుండా ఏ రకంగా పాలుపడుతున్నదో అనేది మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. జడ్చర్ల ఎం.ఎల్.ఎ పేరు ఎఫ్.ఐ.ఆర్‌లో వచ్చినప్పటికి పట్టుకోనీయకుండా ఎవరు సహాయపడుతున్నారు? కామారెడ్డి పోలీసు స్టేషన్‌లో సి.ఐ.గా పనిచేస్తున్న రాజయ్య ఆధీనంలో ఉన్నట్లు మాకు తెలిసిన సమాచారం. నెల రోజులు అయినది ఇక్కడ ఉన్నటువంటి ఎస్.బి. ఏమి చేస్తోంది, ఇంటలిజెన్సు ఏమి చేస్తోంది? ఎర్రసత్యం హత్య కేసులో మాధవరెడ్డిని ఇరికించారు, జడ్జిమెంటు రావలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

మేము ధైర్యంగా చెబుతున్నాను ఎఫ్.ఐ.ఆర్‌లో ఎం.ఎల్.ఎ పేరు ఉన్నది. దీని వెనుక మంత్రివర్యుల హస్తం ఉందని మేము భావిస్తున్నాము. అక్కడ ఎస్.పి.ని ఎందుకు ట్రాన్సఫర్ చేశారో చెప్పండి. పోలీసును మీ చెప్పుచేతలో పెట్టుకొంటారా? మీ ఇష్టం వచ్చినట్లు కాల్చి చూస్తారా? మాధవరెడ్డి ప్రాణాపాయం ఉన్నది అని పే గన్‌మెన్ ఇవ్వమని 7–7–97 రోజున ఎస్.పి.కి అప్లికేషన్ పెట్టుకొంటే కూడా ఇవ్వలేదు. మాధవరెడ్డిని బాంబులు వేసి కాల్చి చంపడం కాదు, రివాల్వర్ పిస్తోలుతో కాల్చారు, ఆ రివాల్వర్, పిస్తోలు ఎవరిదో ప్రభుత్వం తేల్చలేదు. ఎఫ్.ఐ.ఆర్.లో ఎం.ఎల్.ఎ పేరు ఉన్నప్పటికి ఇంతవరకు అరెస్టు చేయలేదు. స్పీకర్ అనుమతి తీసుకొని అరెస్టు చేస్తామని అన్నట్లు నేను పేపర్లో చదివాను ఎంతవరకు జాప్యం చేస్తారని నేను అడుగుతున్నాను? తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహబూబ్‌నగర్ జిల్లాలో బి.జె.పి. కార్యకర్తలను హొట్టనపెట్టుకొంటున్నారు. డా. మధుసూదనరెడ్డిపై హత్యా ప్రయత్నం చేశారు. మా కార్యకర్తలపైన తప్పుడు కేసులు పెడుతున్నారు. అక్కడ బి.జె.పి.ని అంతమొందించడానికి ఇవాళ పన్నాగం పన్నారు. అక్కడ సామాన్య ప్రజలను కాని బి.జె.పి. కార్యకర్తలను కాని

రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి హోం మంత్రిగారికి ఉన్నది. వే గన్‌మెన్‌ను ఇవ్వకుండా చంపడానికి వేసేటటువంటి ప్లానింగ్ మంచి పద్ధతి కాదు.

శ్రీ ఆర్.చంద్రశేఖర రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్లో ఇష్యూ లేవనెత్తినప్పుడు ఒక మంత్రి మీద ఆరోపణలు చేస్తూవుంటే నోటీసు లేదు, ఏమీ లేదు. కనీసం ఎక్స్‌ప్లయిన్ చేసే దానికి అవకాశం ఇవ్వాలి.

Mr.Speaker:- I am preventing him from levelling allegations against the Minister.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు మర్డరు కేసులో ఉన్నారని ఆరోపణ చేయలేదు. శాసన సభ్యుని మీద ఎఫ్.ఐ.ఆర్.లో కంబెంట్సు ఉన్నాయి కాబట్టి దీని విషయంలో చెప్పమని అన్నాము అంతే.

Mr.Speaker:- Yes, he is responsible person in the Government.

డా.ఎన్.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఈ సభలో ఉన్న వ్యక్తిని మర్డరు చేస్తే జరగలేదని వాళ్ళు అంటున్నారు. ఆ చేసింది ఎవరో నిర్ధారణ జరుగుతూ వుంది. మాధవరెడ్డిగారిని చంపిన దాంట్లో ఎం.ఎల్.ఎ. పేరు చెబుతున్నారు. నోటీసు ఇచ్చారా? మా జిల్లాలో మండలాధ్యక్షుడు చిన్నయ్యను చంపడం జరిగింది. అది ఎవరు చంపింది కూడా వారికి తెలుసు. మా జిల్లా లోపల హత్యా రాజకీయాలను ప్రేరేపిస్తున్నది ముఖ్యంగా ఈ బి.జె.పి. వాళ్ళే అని చెప్పి నేను మనవి చేసుకొంటున్నాను. ఏవిధమైనటువంటి సంబంధాలు మా ఎం.ఎల్.ఎకు లేవనిచెప్పి మీకు నేను సవినయంగా మనవిచేసు కొంటున్నాను.

12.00 మ. శ్రీ సిహెచ్.విద్యాసాగర్ రావు:- సమాధానం హోం మంత్రిగారు చెప్పాలా? మేము చెప్పాలా? ఇటీజ్ ప్రాపర్ టు ఆన్సర్ హోం మినిస్టర్.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, బాల్‌రెడ్డిగారు గతంలో కానిస్టేబుల్‌గా ఉన్న మాధవరెడ్డి హత్యా విషయం ప్రస్తావించారు. దాని విషయంలో తగు చర్యలు తీసుకున్నాము. ఇప్పుడు వారు చెప్పిన విషయాలు కూడా నోట్ చేసుకున్నాను, తగిన చర్యలు తీసుకుంటాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, రాష్ట్రంలో గత 60 రోజులుగా సెలెక్టెడ్ ఎక్సైజ్ కానిస్టేబుల్స్ నిరాహారదీక్షలు, ధర్నాలు, మెమొరాండం ఇవ్వటాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఆఫీసులో దొరక్కపోతే జన్మభూమిలో కష్టపడి పనిచేస్తున్న వారికి అక్కడే మెమొరాండం ఇవ్వటం జరిగింది. అయినా ఇంతవరకు ఎటువంటి చర్యలూ

తీసుకోలేదు. 1994 సెప్టెంబర్‌లో ప్రభుత్వం స్వయంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ నుండి సుమారు 30,000 మంది అభ్యర్థులను పిలవటం జరిగింది. రిటెన్ టెస్ట్, ఓరల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, మొదలైన అన్ని టెస్ట్‌లు జరిపి సుమారు 25,000 మంది అభ్యర్థులను సెలక్ట్ చేయటం జరిగింది. కాని తరువాత ఎలక్షన్లకు నోటిఫికేషన్ రావటంతో వాటిని తాత్కాలికంగా వాయిదా వేశారు. ఇప్పటికి నాలుగు సంవత్సరములకు పైగా దాటిపోయింది. ఈ ఉద్యోగాలు వస్తాయన్న నమ్మకంతో కానిస్టేబుల్స్‌గా సెలెక్ట్ అయినవారు పెళ్ళిలు, చేసుకొని ఒక్కొక్కరు నలుగురు పిల్లలకు తండ్రులు కూడా అయ్యారు. సంవత్సరాలు దాటిపోతున్నా వారికి మాత్రం ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదు. కోర్టు కూడా తీర్పు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ 27-10-97న ఇచ్చిన తన ఆర్డర్‌లో ప్రభుత్వం ఎవరినైతే ముందు సెలెక్ట్ చేసిందో వారికి ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పటం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో కొట్టుమిట్టాడుతున్నది కావున ఉద్యోగాలు ఇవ్వలేమని చెప్పటానికి కూడా అవకాశం లేదు. ఎందుకంటే 28,000 మంది పోలీస్ డిపార్ట్‌మెంట్ కానిస్టేబుల్స్‌ను ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు తీసుకువచ్చి ఇక్కడ పనిచేయిస్తున్నారు. ఈ రోజు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో 65,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డెప్యూటేషన్ మీద ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు తెచ్చిన 28,000 మంది కానిస్టేబుల్స్‌ను వెనెక్కు పంపించి సెలెక్ట్ చేసిన ఈ 25,000 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తే సరిపోతుంది. ఒక్క రూపాయి కూడా ఖర్చు కాదు. కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రభుత్వం వెంటనే దీనిని పరిష్కరించాలి. లేకపోతే వారిని మోసం చేసినట్లు అవుతుంది. దీని మీద ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నెట్టెం రఘురాం:- అధ్యక్షా, గౌరవసభ్యురాలు ఎక్సైజ్ కానిస్టేబుల్స్ విషయంలో సభ దృష్టికి తీసుకువచ్చిన అంశంపై ప్రభుత్వానికి కూడా వారు విజ్ఞప్తులు చేయటం జరిగింది. వారు ట్రిబ్యునల్ ఆర్డర్ కూడా సబ్‌మిట్ చేయటం జరిగింది. ఇవన్నీ కూడా ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తెలియచేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఆల్‌రెడీ 1994 సెప్టెంబర్‌లో సుమారు 25,000 మందిని సెలెక్ట్ చేయటం జరిగింది. కేవలం ఎన్నికల నోటిఫికేషన్ రావటంతో దీనిని తాత్కాలికంగా వాయిదా వేశారు. ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరములు అయినది, ఇంకా నిర్ణయం చేయలేదంటే ఎట్లా? ఇస్తారో, ఇవ్వరో స్పష్టంగా చెప్పమనండి. సెలెక్ట్ అయిన ఎక్సైజ్ కానిస్టేబుల్స్ భవిష్యత్తు ఏమిటి? ఎప్పటిలోగా నిర్ణయం చేస్తారు?

శ్రీ నెట్టెం రఘురాం:- అధ్యక్షా, గౌరవసభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన విషయంకు సంబంధించి ప్రభుత్వానికి విజ్ఞప్తులు కూడా అందాయి. పరిశీలనలో ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, ఈ విషయంలో కోర్టు డైరెక్షన్ కూడా ఉంది.

మిస్టర్ స్పీకర్:- ఉన్నట్టయితే ప్రభుత్వంవారు చూస్తారు. ప్లీజ్ మీరు కూర్చోండి.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:- ఈ సమస్య వైద్య, ఆరోగ్యశాఖకు సంబంధించినది. చిత్తూరు జిల్లా వాయలపాడు నియోజకవర్గం, కలికిరి మండలం, కలికిరి గ్రామంలో ఉన్న 30 పడకల ఆస్పత్రి......

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, ఎక్సైజ్ మంత్రిగారిని కనీసం ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టమని చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మీరు ఇంటర్‌వెన్ అయితే సమస్య పరిష్కారం అవుతుంది.

Mr.Speaker:- For every issue, you are spoiling fifteen minutes. What can I do? Let us scrap all Rules and take up only Zero Hour.

శ్రీ నెట్టెం రఘురాం:- అధ్యక్షా, ట్రిబ్యునల్ ఆర్డర్ ప్రభుత్వం వద్ద ఉందని ముందే చెప్పాను. అది కూడా పరిశీలనలో ఉందని తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెడతారా?

శ్రీ నెట్టెం రఘురాం:- ట్రిబ్యునల్ ఆర్డర్ ప్రభుత్వానికి అందింది. కోర్టు ఆర్డర్ మాత్రం అందలేదు. ఒకవేళ అటువంటిది ఏమైనా ఉంటే అది కూడా పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టమనండి సర్.

Mr.Speaker:- I am sorry. Everything is important. It is already 12 O' clock and we are not able to complete Zero Hour. You cannot demand during Zero Hour.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మీరు డైరెక్షన్ ఇవ్వండి.

Mr.Speaker:- No direction. No demand during Zero Hour.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- కోర్టు డైరెక్షన్ ఇదిగో సర్.

(శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి పంపిన కోర్ట్ డైరెక్షన్ కాపీని మిస్టర్ స్పీకర్ అందుకున్నారు)

మిస్టర్ స్పీకర్:- కోర్ట్ డైరెక్షన్‌ను మీరు ప్రభుత్వానికి పంపించాలంటే పంపించండి. This is not the time.

శ్రీ కె.బాపిరాజు:- ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టండి.

Mr.Speaker:- I can't ask the Government. Government has replies to some extent.

(Interruptions)

Then we will do like this. Let us have Zero Hour only. Why do you give notices under so many Rules on different issues? I am very sorry. We have to take up matters under Rule 304. We have to take up discussion on drought. It is already 12 O' clock.

12.10 మ. శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- సి.ఎం. గారు కూడా ఎస్యూరెన్స్ ఇచ్చారు.

Mr.Speaker;- Please. This is very bad. You have got lot of experience. During Zero Hour how can you demand? How can you substantiate? You should understand. No, I am sorry. It is already 12.10 P.M.

శ్రీమతి కె.ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా, జీరో అవర్‌లో మాకు అవకాశం లేదా?

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- రిప్లయి ఇచ్చారు, దానిమీద మీటింగ్ పెట్టమని అడుగుతున్నాం...

మిస్టర్ స్పీకర్:- మీరు రెయిజ్ చేయడానికి వేరే రూల్స్ ఉన్నాయి, వాటి ప్రకారం రెయిజ్ చేయండి, అన్నీ జీరో అవర్‌లో అడిగితే ఎట్లా?

Sri Ch. Vidya Sagar Rao:- Chief Minister also assured.

Mr.Speaker:- You don't understand the system. This is Zero Hour. You go through the Rules once again. You remember the traditions.

శ్రీ యం.కోదండ రెడ్డి:- సర్, ఒక మనవి....

Mr.Speaker:- How can I run the House without the cooperation of the leaders? I can understand if any other Member does it. If the leaders also do the samething, it is very unfortunate. Atleast the leaders have to teach others.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:- నిన్న గొడవ చేశారు, ఈరోజు కూడా గొడవ చేస్తున్నారు. ఇక ప్రజల సమస్య గురించి మాట్లాడేది ఎప్పుడు?

శ్రీ యం.కోదండరెడ్డి:- ఒక మాట చెప్పనివ్వండి.

Mr.Speaker:- I am sorry. You give notice and discuss in detail. If I don't bring it, then you can blame the Chair. It is already 12 O' clock. How many times I have to repeat. I can't repeat so many times. Let us follow the procedure. If you want to discuss in detail, you give notice. I will admit in whose name you want me to admit.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇది హెల్త్ మినిస్టరుగారికి సంబంధించిన విషయం. చిత్తూరు జిల్లా వాయల్పాడు నియోజకవర్గం కలికిరి మండలంలోని కలికిరి గ్రామంలో రెండున్నర సంవత్సరాల క్రితం 30 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రారంభించి స్టాప్ చేశారు. అక్కడి కాంట్రాక్టరు ఏమి చెపుతున్నారంటే మాకు ప్రభుత్వంనుంచి డబ్బు రాలేదు, నిధులు రాగానే పనులు పూర్తి చేస్తామని చెపుతున్నారు, ఈ విషయమై రెండున్నర సంతవ్సరాలుగా అనేక దఫాలుగా ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయడం జరిగింది. హాస్పిటల్ నిర్మాణం నిలిచిపోయినందున కలికిరి మండలంలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల హాస్పిటల్ నిర్మాణానికి ఎప్పుడు నిధులు విడుదల చేస్తారో, ఎప్పుడు నిర్మాణాన్ని ప్రారంభిస్తారో స్పష్టంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను. దయచేసి దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎన్.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకొన్నాను, వెంటనే చర్య తీసుకొంటాను.

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు:- అధ్యక్షా, కోనసీమ ప్రాంతంలో ఏడు నియోజక వర్గాలు ఉన్నాయి. అక్కడినుంచి రోజూ దాదాపు 50 బస్సులు హైదరాబాదుకు రావడం, వెళ్లడం జరుగుతోంది. కాని దురదృష్టం ఏమిటంటే వెస్ట్ గోదావరి జిల్లాలో ఏలూరు ప్రక్కన వట్లూరు దగ్గర ఎన్.హెచ్.- 5 మీద రైల్వే క్రాసింగ్ వుండడం వల్ల గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో చికిత్స కోసం హాస్పిటల్స్‌కు వెళ్లేవారికి, అదేవిధంగా కోర్టులకు వెళ్లేవారికి తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ట్రాఫిక్ గంటల తరబడి ఆగిపోవడం వల్ల వైద్య చికిత్సకోసం వెళ్లేవారు కొంత మంది చనిపోవడం కూడా జరిగింది. అందువల్ల మన ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి తొందరలో రైల్వే క్రాసింగ్ దగ్గర ఓవర్ బ్రిడ్జ్‌ను నిర్మించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఫ్లైఓవర్ నిర్మాణాన్ని గురించి అడుగుతున్నారు. వారు ఒక రిప్రజెంటేషన్ పంపిస్తే ఎంక్వయిరీ చేయిస్తాము. ఎందుకంటే అక్కడ ట్రాఫిక్ ఎంత మూవ్ అవుతోందో ఇన్‌ఫర్మేషన్ లేకుంటే ఆర్ అండ్ బి టేకప్ చేయడానికి వీలులేదు. అందువల్ల రిప్రజెంటేషన్ ఇవ్వమనండి.

శ్రీ పి.పురుషోత్తమరావు (సిర్‌పూర్):- అధ్యక్షా, సభలో రెవెన్యూ మినిస్టరుగారు లేరు. మా ఆదిలాబాద్ జిల్లాలో కరువు పరిస్థితి గురించి వారి దృష్టికి తేవాలని మూడు, నాలుగు రోజులుగా ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పుడు అశోక్ గజపతి రాజుగారు, ఇతర పెద్దలు ఉన్నారు కాబట్టి వారి దృష్టికి తెస్తున్నాను. ఆదిలాబాద్ జిల్లాలోని 52 మండలాలలో 51 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని నివేదికను పంపిస్తే అందులో రెండు విడతలుగా 41 మండలాలనే కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలో పరిస్థితి ఏ విధంగా వుందంటే అసలు చాలా చోట్ల పంటలే వేయలేదు, వేసిన చోట్ల 30, 40 శాతం మాత్రం కూడా సర్వైవ్ కాలేదు. అలాంటి పరిస్థితి వున్నప్పుడు కరువు ప్రాంతాలుగా ప్రకటించడానికి రెయిన్ ఫాల్ అనీ, గ్రేడ్ లైన్స్ అనీ, ఇంకోటి అనీ రాష్ట్ర స్థాయిలో ఒక లెక్కలు, జిల్లాలో ఒక లెక్కలు, మండల స్థాయిలో ఒక రకమైన లెక్కలు చూపించి 11 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయలేదు. అక్కడ 60 శాతం మంది ప్రజలు గ్రామాలలో పనులు లేకపోవడంతో తలుపులకు తాళాలు పెట్టి సింగరేణి ప్రాంతానికి, మహారాష్ట్రలోని బొంబాయి తదితర ప్రాంతాలకు వలసపోయారు. ఆ రకంగా గోదావరి ఖని ప్రాంతానికి పనుల కోసం వలసపోయిన వారిలో పిడుగు పడినందువల్ల నలుగురు వ్యక్తులు మరణించారు. వారు నా నియోజక వర్గంనుంచి వలసవెళ్లారు.

(ఈ సందర్భంలో రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ టి.దేవేందర్ గౌడ్‌గారు సభలో ప్రవేశించారు)

అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు వచ్చారు. మాజిల్లాలో వున్న తీవ్రమైన కరువు గురించి జిల్లా పరిషత్ సమావేశంలో, మండల పరిషత్‌ల సమావేశాలలో చర్చించడం జరిగింది. జిల్లా కలక్టరునుంచి కరువు పరిస్థితి గురించి నివేదికలు వచ్చినా రాష్ట్ర

స్థాయిలో ఏరకంగా లెక్కలు కడుతున్నారో కాని ఒక మండలాన్ని కరువు మండలంగా డిక్లేర్ చేసి ఆ మండలంకంటే తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు వున్న ప్రక్క మండలాన్ని కరువు మండలంగా డిక్లేర్ చేయలేదు. నా నియోజకవర్గంలోని సిర్పూర్ మొదలైన ప్రాంతాలతో పాటు ఆదిలాబాద్ జిల్లాలోని 11 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించవలసిన అవసరం వుంది. మా జిల్లానుంచి 3, 4 నివేదికలు కూడా తెప్పించుకున్నారు, అయినా వాటిని కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేయలేదు. ఇప్పటికైనా ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించి వెంటనే మిగతా 11 మండలాలను కూడా కరువు ప్రాంతాలుగా ప్రకటించి ప్రజలనూ, రైతులనూ ఆదుకోవాలని కోరుతున్నాను.

12.20 మ. శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, యిపుడు కరువు గురించి చర్చించబోతున్నాం. కరువు ప్రాంతంగా ప్రకటించడానికి ఒక క్రైటీరియా వుంది. దాని ఆధారంగా కరువు ప్రాంతంగా ప్రకటిస్తాం. ఏదయినా ఒక ప్రాంతం ఆ క్రైటేరియా క్రిందకు, వచ్చినట్లయితే దాన్ని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ పి.పురుషోత్తమరావు:- అధ్యక్షా, మా అదిలాబాదు జిల్లాలో ప్రక్కన వున్న మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి మరికొన్నింటిని ప్రకటించలేదు. ఏ క్రైటేరియా ప్రకారం ప్రకటించారో తెలియదు కాని, వాస్తవంగా యిది అధికార్ల నిర్లక్ష్యమని చెప్పవచ్చు. జిల్లా కలెక్టర్‌గారు క్లియర్‌గా చెప్పారు. జిల్లాలో 52 మండలాలను సెలెక్ట్ చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. గైడ్‌లైన్స్ ప్రకారం ప్రభుత్వం కరువు ప్రాంతాలుగా ప్రకటిస్తుందని ఆయన క్లియర్‌గా చెప్పారు. ప్రకటించబడని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఎ.పి.ఎస్.రెడ్డి రిపోర్టును అన్ని జిల్లాల కలెక్టర్లకు సర్క్యులేట్ చేయడం జరిగింది. దాని ఆధారంగా రిపోర్టులను పంపించమని వారికి చెప్పాం. కలెక్టర్లు పంపించిన లిస్ట్ ప్రకారం కరువు ప్రాంతాలుగా ప్రకటించడం జరిగింది. యిపుడు గౌరవసభ్యులు చెప్పినటువంటి మండలాలు క్రైటేరియా క్రిందకు వస్తే, వాటిని పరిశీలించి కరువు ప్రాంతాలుగా ప్రకటించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- స్పీకర్ సార్, ఎలక్ట్రిసిటీ వాళ్ళు పబ్లిక్‌ను చాలా హెరాస్ చేస్తున్నారు, ప్రత్యేకంగా హైదరాబాదులో ఈవిధంగా చేస్తున్నారు. బిల్లు కట్టిన తర్వాత కూడా మీటర్లను సీజ్ చేస్తున్నారు. పోలీసువాళ్ళను వెంటబెట్టుకొని వచ్చి హెరాస్ చేస్తున్నారు. రెండు నెలలకు రూ. 500 నుంచి 600 పే చేయడం జరుగుతోంది. బిల్లు కట్టిన తర్వాత కూడా సర్‌ఛార్జ్ బిల్లని అంటున్నారు. ఈవిధంగా ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్ళు ప్రిన్స్క్రైబ్ చేస్తున్నారు. దీనికి సంబంధించి ఫైనాన్స్ మినిష్టర్‌గారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, he has raised the issue of harassment by electricity staff in Hyderabad City. I have noted what he has said. Before we introduced this energy audit system in Hyderabad City, there was 40 per cent billing

Now it is close to 70 per cent. Harassment is not intention. Whatever should be charged. We have given instructions. If there are any specific cases, bring them to our notice. We will check up Our intention is to bill the consumed units so that the Board will become viable, services become better and tariffs will not increase.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎం.ఎ.గఫూర్:- అధ్యక్షా, యిది రాష్ట్ర వ్యాప్తంగా వున్నటువంటి 10 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు కార్మికులను సంబంధించిన పిటిషను యిది. నిన్నకూడా తమరిని స్వయంగా కలిసి వారు పిటిషన్ యివ్వడం జరిగింది. చాలా కాలం నుంచి ఈ ప్రభుత్వ విధానాలు తమకు యిబ్బంది కలిగిస్తున్నాయని తమకు న్యాయంగా రావలసిన పి.ఆర్.సి.ను య్యింతవరకు ఏర్పాటు చేయలేదని, కాబట్టి తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వం పెట్టిన మెడికల్ యిన్వ్యాలిడేషన్ను ఎత్తివేయాలని కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి యిక్కడికి వచ్చారు. 10వ తారీఖు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతున్నట్లు హెచ్చరిక చేస్తూ నోటీసు యిచ్చారు. రాష్ట్ర యంత్రాంగం స్తంభించిపోయే ప్రమాదం వుంది. కాబట్టి వారిని ప్రభుత్వం చర్చలకు పిలిపించి, వారి యిబ్బందులను తెలుసుకొని, వారి న్యాయమైన కోర్కెలను తీర్చి రాష్ట్ర యంత్రాంగాన్ని కాపాడవలసిందిగా కోరుతున్నాను.

(సభాపతికి పిటిషన్ను పంపించారు)

శ్రీ సి. ముత్యంరెడ్డి (దొమ్మాట్) :- అధ్యక్షా, నాకు సమయం యిచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ శాసనసభలో చాలా మంది సమస్యల గురించి మాట్లాడుతున్నారు. మాబాధలు ఎవరికి చెప్పుకోవాలి సార్ మీరు సమయం యివ్వకపోతే. రైతుల గురించి ఈ శాసనసభలో చాలామంది నాయకులు మాట్లాడేవారున్నారు. ఒక్కొరొక్కరు గంటలకొద్ది మాట్లాడుతున్నారు. యితరులకు అవకాశం యివ్వకుండా ఆవిధంగా చేస్తే ఎలా అన్నది ఆ మేధావులకే తెలుసు. మేము మేధావులం కాదా సార్.

తెలంగాణా ప్రాంతంలో జొన్న, మొక్కజొన్న అనే పంటలను రైతులు పండిస్తున్నారు. క్వింటాలుకు రూ.360 ప్రకారం గవర్నమెంటు ఫిక్స్ చేస్తే, యిపుడు వాటిని రూ.280,260కు కూడా కొనే పరిస్థితి లేదు. గౌరవ మంత్రిగారు స్పందించి ఎఫ్.సి.ఐ. వారికి కూడా ఈ విషయం గురించి చెప్పడం జరిగింది. యిపుడు దానికి మార్కెట్లేదు. రైతులు దీనావస్థలో వున్నారు. మార్కెట్యార్డులో రైతుబంధు పథకం కూడా వుంది. రైతులను కాపాడమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అంతే తప్ప యిందులో మరే ఉద్దేశ్యం లేదు

మార్క్‌ఫెడ్ ద్వారా ప్రత్తి, మిర్చి కొనుగోలు చేసినపుడు రూ. 19కోట్ల నష్టం రావడం జరిగింది. అగ్రికల్చర్ మినిష్టర్ ఈ జొన్న కొనుగోలు విషయం గురించి ఎఫ్.సి.ఐ.కు చెప్పారు. సన్నగున్నదని, పోడవున్నదని, నాణ్యత లేదని కొనడం లేదు. కాబట్టి రైతులను కాపాడాలని కోరుతున్నాను.

(సభాపతికి పిటీషన్‌ను పంపించారు)

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, చిత్తూరు జిల్లా, వాయల్పాడు నియోజకవర్గంలోని కె.వి.పల్లికి సంబంధించిన విషయం యిది. ఈ మండలంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడా లేదు. ఈ మండలం మా నియోజకవర్గంలోనే చాలా వెనుకబడిన ప్రాంతం. దయచేసి కె.వి.పల్లి మండలంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు ఈ పిటీషన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కాబట్టి ప్రభుత్వం తరఫున కె.వి.పల్లి మండలంలో ఒక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను సభాపతికి పంపించారు)

కె.సుబ్బరాజు:- అధ్యక్షా, యిది విజయవాడ నగర బాలబాలికలు పెట్టుకున్న పిటీషన్ యిది. విజయవాడ నగర పాలకసంస్థలో గత మూడేళ్ళ నుంచి ఖాళీగా వున్న 180 టీచర్ పోస్టులను భర్తీచేయడం లేదు. అక్కడ ఫలితాలు తగ్గిపోతున్నాయి. విద్యార్థులు చాలా ఆందోళన చెందుతున్నారు. కార్పొరేషన్ ఈ విషయంలో ముందుకు వచ్చినప్పటికి ప్రభుత్వం అనుమతించడం లేదు. కాబట్టి వీలైనంత త్వరగా ఆ పోస్టులను భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

(సభాపతికి పిటీషన్‌ను సమర్పించారు)

శ్రీ జె.రంగారెడ్డి:- అధ్యక్షా, యిది నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి ఆర్.టి.సి. డిపోలో పని చేస్తున్నటువంటి కార్మికులు, యూనియన్లు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మె కారణంగా ప్రయాణీకులు యిబ్బందులకు గురవుతున్నారు. నిన్నటి నుంచి వారు సమ్మెలో వున్నారు. ఒకటి, రెండు చిన్నచిన్న కారణాల వల్ల యిద్దరిని సస్పెండ్ చేయడం జరిగింది. దీనికి నిరసనగా వాళ్ళు సమ్మె చేస్తున్నారు. కాబట్టి రవాణా మంత్రిగారు జోక్యం చేసుకొని సమ్మెను విరమింపజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(సభాపతికి పిటీషన్‌ను పంపించారు)

శ్రీ ఇ.పెద్దిరెడ్డి (హుజూరాబాద్) :- అధ్యక్షా, రామగుండం ఎరువుల కార్మాగారాన్ని మూసివేయాలని కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అక్కడ ఉద్యోగులు,

కార్మికులు నిరసన తెలియజేస్తూ సమ్మె చేస్తున్నారు. సమృద్ధిగా నీరు, బొగ్గు, విద్యుత్ వున్నప్పటికీ కృత్రిమంగా నష్టాల ఊబిలో కూరుకుపోయేటట్లు చేయడం జరిగింది. కావున దీనిపైన ఈ శాసనసభలో ఒక తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి పంపాలని కోరుతున్నాను. గౌరవ శాసనసభ్యులందరూ ఫ్లోర్‌లీడర్స్ ఈ విషయంపై స్పందించి ఆ ఎరువుల కర్మాగారాన్ని కాపాడాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను సభాపతికి పంపించారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, బీజీనేపల్లి మండలం, పటేల్‌నగర్‌లో వున్నటువంటి నవోదయ స్కూల్‌లో ఎల్.డి.సి.గా పని చేస్తున్న సురేష్ గత మూడు మాసాల నుంచి కనబడడం లేదు. అతని తల్లిదండ్రులు ఎంతో ఆవేదన చెందుతున్నారు. అతను కిడ్నాప్ చేయబడ్డాడో లేక హత్య చేయబడ్డాడో తెలియదు. కాబట్టి సురేష్‌ఆచూకీని తెలుసుకొని, అతన్ని తల్లిదండ్రులకు అప్పజెప్పేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా హోం మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

## ప్రకటన
## గ్రామ పంచాయితీల సమస్యలపై

12.30 మ. డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల సమస్యలకు సంబంధించిన విషయము. ప్రజా స్వామ్యంలో స్థానిక సంస్థలకు ముఖ్యముగా పంచాయితీరాజ్ సంస్థలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. గ్రామీణాభివృద్ధిలో పంచాయితీరాజ్ సంస్థలకు పటిష్టమైన, సమర్థవంతమైన పరిపాలన ఎంతో ఉపయోగపడుతుంది. 1992లో దీనికోసం రాజ్యంగంలో 72, 73, 74 సవరణలు చేయడం జరిగింది. అందువల్ల వ్యవస్థ కొద్దిగా వికేంద్రీకరించడం జరిగింది. దాని ఫలితముగా మండలాలు, పంచాయితీరాజ్ సంస్థలన్నీ పటిష్టముగా పని చేస్తున్నాయి. 73వ రాజ్యాంగ సవరణను అనుసరించి1994లో ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టాన్ని తీసుకువచ్చారు. దానిలో భాగంగా ఎన్నికలు జరిపారు. పంచాయితీరాజ్ సంస్థల నిధుల వ్యవహారంలో కాని, విధుల నిర్వహణలో కాని సరిగా పనిచేయాలంటే పూర్తి అవగాహన, స్వేచ్ఛ, అధికారం ఉండాలని ప్రభుత్వము భావిస్తోంది. ఈనాడు పంచాయితీరాజ్ వ్యవస్థలో రిజర్వేషన్లు అమలు జరిపి 50 శాతం పైగా మహిళలకు, బలహీన వర్గాలకు ప్రాధాన్యము ఇవ్వడం జరిగింది. వారిలో కొంతమంది నిరక్షరాస్యులు, పరిపాలన అనుభవం లేని వారి కోసం పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ గ్రామ పంచాయితీ సభ్యుల నుంచి జిల్లాపరిషత్తు ఛైర్మన్‌ల వరకు ఇవ్వడం జరుగుతుంది. దాపరికం లేని పరిపాలన కోసం సోషల్ ఆడిట్ ప్రవేశపెట్టి జన్మభూమిలో అందరిని భాగస్వాములను చేసి గ్రామీణాభివృద్ధి సాధించడం జరుగుతుంది. నిర్దిష్టమైన సమయం ప్రకారం ఆలస్యం చేయకుండా వీటికి ఎన్నికలు జరపడం వల్ల ఈ సంస్థలను పటిష్టపరచవచ్చు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించడం కోసం జిల్లా పరిషత్ అధ్యక్షుల

దగ్గర నుంచి వివిధ స్థాయిలలో ఉన్న ప్రజాప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాము. ఈ నెల 14వ తేదీన గ్రామ పంచాయితీల సర్పంచ్‌లతో సమావేశం జరిగింది. ఆ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన సర్పంచ్‌లు వారి సమస్యలను తెలియచేశారు. ఆ మేరకు కొన్ని సమస్యలు పరిష్కరించడం జరిగింది. వాటిని సభ దృష్టికి తీసుకువస్తాను. కేంద్ర పథకాలకు సంబంధించిన నిధుల నిర్వహణ విషయంలో తప్ప మిగిలిన అన్నింటిలో గ్రామ సర్పంచ్‌లకు చెక్ డ్రాయింగు అధికారం ఇవ్వడం జరిగింది. బిల్లు కలెక్టర్లు, ఆపై వర్గానికి చెందిన వారికి స్థానికులను కాకుండా ఆ ఉద్యోగాలలో బయట వారిని నియమించాలని ప్రభుత్వము ఆమోదించడం జరిగింది. గ్రామ సర్పంచ్‌ల నిధుల నిర్వహణకు, గౌరవానికి గుర్తింపు కలుగజేయటం కోసం గుర్తింపు కార్డులను ఇవ్వడం జరుగుతుంది.

గ్రామ పారిశుధ్య కార్యక్రమాలకు స్టాఫ్ చాలకపోతే ప్రయివేటు వ్యక్తుల ద్వారా కాని ప్రయివేటు సంస్థల ద్వారా కాని గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు. పరిపాలక మంజూరు కొరకు గ్రామపంచాయతీలు చేసే ప్రతిపాదనలను పరిశీలించడం కొరకు నెలకు మించని కాల వ్యవధిని ఖచ్చితంగా నిర్ణయించడం జరిగింది. టెక్నికల్ శాంక్షన్ నిమిత్తం గ్రామ పంచాయతీలు చేసే ప్రతిపాదనలను పరిశీలించడం కొరకు ఒక నెలకు మించని కాల వ్యవధి ఖచ్చితంగా నిర్ణయించాలి. అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసే విధానాలను మెరుగుపరచడానికి కృషి చేస్తామని తెలియచేస్తున్నాను. గ్రామ పంచాయితీల పరిపాలన మంజూరు అధికారాన్ని గతంలో కంటే ఈనాడు రు.50 వేలకు పెంచడం జరిగింది. గ్రామ పంచాయితీ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యుత్ బోర్డు అధికారులను ఆదేశించడం జరిగింది. గ్రామ పంచాయతీలకు తప్పకుండా గ్రాంట్లు విడుదల చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. వృత్తి పని వారికి జీతాలు, గ్రాంట్లు విడుదల చేయడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. గ్రామ పంచాయతీలలో జరిగే వివిధ కార్యక్రమాలకు ప్రోటోకాల్‌ను అనుసరించి వారిని ఆహ్వానించడం ఆహ్వాన పత్రాలలో వారి పేరు వేయటం జరుగుతుంది. పి.డబ్ల్యు.ఎస్. పథకాలలో రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ కోసం ఇంటి పన్నులో భాగంగా నీటి పన్నును విధించటానికి గ్రామ పంచాయతీలకు అధికారాలు ఇస్తున్నాము. పరిపాలనలో అవినీతిని రూపుమాపడానికి సర్పంచ్‌లతో పాటు ప్రభుత్వం కూడా ఒక భాగంగా ఉంటుంది. చౌకధరల దుకాణాల స్థాయిలోను, గ్రామ పంచాయతీల సలహా సంఘంలో ఛైర్మన్‌లుగా గ్రామ సర్పంచ్‌లను నియమించడం జరుగుతుంది. ఎన్నికలు కాని కొన్ని గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుపవలసి ఉంది. ఆ ఎన్నికలను త్వరగా జరపాలని, త్వరగా జరిగేలా చూడాలని తెలియజేస్తున్నాను. ఎలక్ట్రికల్ సరుకుల రేట్లను అప్‌డేట్ చేయడం జరిగింది. గ్రామ పంచాయతీల పనుల విషయంలో తాజా ఎస్.ఎస్.ఆర్ రేట్లను అనుసరించడం జరుగుతుంది.

దీని వల్ల అనేక ఇబ్బందులను తొలగించడానికి అవకాశం ఉంటుంది. గుంటూరు జిల్లాలో 96 మంది సర్పంచులకు చెక్ డ్రాయిల్ అధికారాన్ని అనేక కారణాల వల్ల తొలగించడం జరిగింది. వాటిని పునరుద్ధరించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న బిల్డింగు అప్లికేషన్ ఫీజులు, లే అవుట్ ఫీజులు కాలానుగుణంగా సవరించడం జరుగుతుంది. గ్రామ పంచాయితీ ఉద్యోగుల బదిలీ విషయానికి సంబంధించి సర్పంచులకు సకాలంలో తెలియజేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీల పరిధిలో చేపల చెరువులను వాస్తవ మత్స్యకారుల సహకార సంఘాలకు మాత్రమే కౌలుకు ఇవ్వడం జరుగుతుంది. మిగిలిన వాటిని గ్రామ పంచాయతీ పరిధిలో ఆక్షన్ చేయడానికి అవకాశం ఇవ్వడం జరిగింది. ఎలక్ట్రికల్ సరకుల కొనుగోలుపై గరిష్ఠ పరిమితి 15 శాతానికి పెంచే విషయం ప్రయత్నం చేస్తున్నాము. ఎంతవరకు వీలైతే అంతవరకు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని పెంచడానికి ఆదేశాలు ఇస్తాము. నోటిఫైడ్ గ్రామ పంచాయతీల విషయంలో వార్షికంగా పదివేల రూపాయలను, నాన్ నోటిఫైడ్ గ్రామ పంచాయతీల విషయంలో వార్షికంగా ఐదు వేల రూపాయలు అసాధరణ వ్యయం చేసుకొనేందుకు గ్రామ పంచాయతీ సర్పంచులకు అవకాశం ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీ రికార్డులను, గ్రామ పంచాయతీ కార్యాలయాలలోనే ఉంచడానికి ఆదేశాలు ఇస్తున్నాము. నాన్-నోటిఫైడ్ గ్రామ పంచాయతీల దైనందిన పరిపాలనకు వీలుగా ఉండేందుకు గ్రామ నాన్-నోటిఫైడ్ గ్రామ పంచాయతీల సర్పంచులను సంబంధిత గ్రామ పంచాయతీల కార్యనిర్వాహక అధికారులుగా చేయాలని ప్రతిపాదిస్తున్నాము. ఇందువల్ల గ్రూపు ఎగ్జిక్యూటివ్ అధికారుల వ్యవస్థ లేకుండా ఉంటుంది. పదవ ఆర్థిక సంఘం గ్రాంట్లు గౌరవ సభ్యులకు కేటాయించిన నిధులను వారి పరిధిలోకి తీసుకురావడం. వారి పరిధిలోనే ఖర్చు చేయడం జరుగుతుంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం కేటాయించిన మొత్తాన్ని పంచాయతీ పరిధిలోని మొత్తాన్ని జోడించి ఖర్చు చేసుకోవచ్చని ఆమోదం ఉంది. అందులో ఏజన్సీ ప్రాంతాల వారికి కంట్రిబ్యూషన్ లేకుండా, ఎస్.సి., ఎస్.టి. ప్రాంతంలో పనులకు 15 శాతం, మిగతా ప్రాంతాల వారికి 30 శాతం విరాళం ఇస్తూ మిగిలిన ప్రాంతాలకు గ్రామ పంచాయతీ నిధుల నుంచి కాని, ప్రజల నుంచి కాని కంట్రిబ్యూషన్ చేయించి కార్యక్రమాలను అమలుజరిపే అవకాశం ఇవ్వాలి. సర్పంచులను కార్యనిర్వాహక అధికారులుగా చేసినపుడు బిల్లు పాస్ చేసే అధికారులుగాను, డ్రాయింగు అధికారులుగాను గ్రామ సర్పంచులు ఉంటారు. గ్రామంలో సమైక్యతను ప్రోత్సహించేందుకు గాను, ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్టి గ్రామ పంచాయతీలకు ఇన్‌సెంటివ్‌గా ఐదు వేల రూపాయలు ఇవ్వవలసి ఉంది. ఆ బకాయిలను వెంటనే చెల్లిస్తామని మీ ద్వారా మనవి చేసుకుంటూ ఉన్నాను. గ్రామ సర్పంచులకు గ్రామ పరిపాలనకు సంబంధించి, స్థానిక సంస్థలకు సంబంధించి, పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన ప్రజాప్రతినిధుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని పరిష్కారం చేయడం కొరకు ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అందుకోసం వివిధ స్థాయిలలో సమావేశాలను ఏర్పాటు చేస్తామని కూడా తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(శ్రీ జి.అప్పల సూర్యనారాయణ అధ్యక్షా స్థానములో ఉన్నారు)

12.40 మ. శ్రీ పి.నాగేశ్వరరావు:- అధ్యక్ష, మొన్ననే నేను ఈ అంశాన్ని రెయిజ్ చేశాను. ఏమైనా పంచాయతీ రాజ్ మంత్రిగారిని అభినంధిస్తున్నాను..

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మేము ప్రధాన ప్రతిపక్షంగా వున్నాం. మాకు ముందు అవకాశం ఇవ్వాలి.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, point of order. The Hon'ble group leader has said that he has a right to raise the issue.

శ్రీ కె.బాపిరాజు:- గ్రూప్ లీడర్ ఏమిటి?

Sri P.Ashok Gajapathi Raju:- నేను గ్రూప్ లీడర్ అన్నాను కాని గ్యాంగ్ లీడర్ అని అనలేదు. పార్లమెంటరీ ప్రాక్టీస్ తెలియకుండా వున్న పెద్దల దగ్గర మాట్లాడడం చాలా కష్టం. A Floor Leader is a leader who gets 10% of the strength of concerned House. Others are all group leaders. ప్రజలు వారిని గౌరవించకపోతే నేను ఏంచేసేది? నన్ను తిడితే నేను ఏం చేసేది అధ్యక్షా?

శ్రీ కె. బాపిరాజు:- గ్రూప్ లీడర్ కాదు, అది కరెక్టు కాదు...

ఛైర్మన్:- వారిని చెప్పనివ్వండి.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, the parliamentary practices and Kaul and Shakdher are very clear. I draw you attention to rule 298 which says, 'A Statement may be made by the Minister or a matter of public importance with the consent of the Speaker, but no question shall be asked at the time the statement is made. It is very very clear. This is my point of order.

ఛైర్మన్:- ప్రిసిడెంట్ వుంది, క్లారిఫికేషన్‌కు మాత్రం పర్మిషన్ ఇవ్వడం జరుతోంది. నో స్పీచెస్....

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, అశోక గజపతి రాజుగారు రూల్ 298ను చదివారు....

(అంతరాయం)

వారు ఏ రూల్‌ను చదివారో దానిని బాగా ఉల్లంఘించింది తెలుగుదేశం పార్టీనే. రూల్‌కు కట్టుబడకుండా ఎప్పుడు పడితే అప్పుడు ముఖ్యమంత్రిగారు లేచి స్టేట్‌మెంట్ చేయడం, మంత్రులు ఎప్పుడు పడితే అప్పుడు లేచి స్టేట్‌మెంట్స్ ఇవ్వడం, దానిమీద డిస్కషన్‌కు ఎలౌ చేయడం సాంప్రదాయంగా నడుస్తోంది. అశోక గజపతి రాజుగారు ఇప్పుడు రూల్ 298ను చదివారు, కాని మూడు సంవత్సరాలనుంచి పార్లమెంటరీ ఎఫైయిర్స్ మినిస్టరుగా వుండి ఈ అసెంబ్లీని నడుపుతున్నారు. ఇప్పుడు ఎందుకు ఈ రూల్ అడ్డు వస్తోందో నాకు అర్థం కావడంలేదు. అందువల్ల సాంప్రదాయానికి కట్టుబడి వుండాలని అశోక్ గజపతిరాజు గారిని కోరుతున్నాను. ఇక పంచాయతీ రాజ్ మంత్రిగారు సర్పంచుల అధికారాలు, తదితర అంశాలపై చాలా సుదీర్ఘమైన స్టేట్‌మెంట్ చేశారు. అసలు 73, 74 కానిస్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ ఎమండ్‌మెంట్ ఏదైతే జరిగిందో దాని ప్రకారమే ఇక్కడ పంచాయతీ రాజ్ బిల్లును పెట్టడం జరిగిందన్న విషయాన్ని మనవిచేస్తున్నాను. కాని వారు పదే పదే ఏం చెపుతున్నారంటే మా ప్రభుత్వం ఎన్నికలు జరిపించి, మీ ప్రభుత్వం జరపలేకపోయింది అంటున్నారు....

శ్రీ కె. శ్రీహరి:- ఇట్ ఈజ్ ఎ ఫ్యాక్ట్....

శ్రీ గాదె వెంకటరెడ్డి:- పంచాయతీ రాజ్ బిల్ ఎప్పుడు పాస్ అయిందో మీకు తెలియదేమో అది పాస్ అయింది 1994 మార్చిలో అని మీకు జ్ఞాపకం చేస్తున్నాను.

ఛైర్మన్:- బి బ్రీఫ్...

శ్రీ గాదె వెంకటరెడ్డి:- బ్రీఫ్ అంటే ఎట్లా? మేం చేసింది చెప్పవద్దంటే ఎట్లా? రాజ్యంగ సవరణ చట్టాన్ని ఆధారం చేసుకొని 1994 లో సమగ్ర పంచాయతీ రాజ్ చట్టాన్ని తెచ్చామన్న విషయం మీరు మర్చిపోయారు. చట్టం తెచ్చిన సంవత్సరం లోపల ఎన్నికలు జరగవలసి వుండింది.

శ్రీ యం. శేషగిరిరావు (బాపట్ల):- అధ్యక్షా,

Chairman:- Is there any point of order Seshagiri Rao Garu?...

Sri Gade Venkat Reddy:- If you don't want my speech, then I will keep quiet.

శ్రీ యం.శేషగిరి రావు:- అధ్యక్షా, నేను రూల్స్‌కు కాంట్రవర్షియల్‌గా వున్న యాస్పెక్ట్‌లోకి వెళ్లడం లేదు. మేము రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చాం. ప్రతి సంవత్సరం ఫ్లడ్స్ వల్ల లక్షలాది ఎకరాల్లో పంట పోతోంది...

ఛైర్మన్:- ఇది అయ్యాక టేకప్ చేద్దాం...

శ్రీ యం.శేషగిరిరావు:- మూడు రోజుల నుంచి పోస్ట్ చేస్తున్నారు కాని అది రావడంలేదు. మాకు కూడా మీరు అవకాశం ఇవ్వాలి కదా? వెంకటరెడ్డిగారు మాట్లాడిన తరువాత ఇంకొకరికి, ఆ తరువాత మరొకరికి ఇస్తారు. మాకు అవకాశం రాదు.

ఛైర్మన్:- తరువాత మీకు ఇస్తాను...

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, మాట్లాడకుండా కూర్చోమంటే కూర్చుంటాను. What is this? I could not understand your point. శేషగిరిరావుగారు దేనిగురించి అయితే ప్రస్తావిస్తున్నారో ఆ 304 నోటీసుపై చర్చను వాయిదా వేయాలని స్పీకర్‌గారు ప్రొద్దుట మమ్మలను పిలిచినప్పుడు అన్నారు. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ అని నేను చెప్పాను. అందుకు వారు కూడా ఒప్పుకొన్నారు. ఇకపోతే 1994వ సంవత్సరంలో ఎన్నికలు జరపవలసి వుండింది. అయితే ఆగస్టులోనో సెప్టెంబరులోనో జనరల్ ఎన్నికలు కూడా వచ్చాయి. చట్టం అమలులోకి వచ్చేసరికి జూన్, జులై అయితే ఎన్నికలు జరపాలంటే కనీసం రెండు మాసాలైనా గాప్ కావాలి, అయితే గాప్ సరిపోనందువల్ల అప్పుడు ఎన్నికలు జరపలేదు. అంతే తప్ప వేరే కాదు. ప్రజాస్వామ్యం మీద మీకే నమ్మకం వుంది, మాకు నమ్మకం లేదు అనేవిధంగా మీరు చెప్పడంలో అర్థం లేదని చెపుతున్నాను. ఏది ఏమైనా కోడెల శివప్రసాద్ రావు గారు కొన్ని ఫ్యాక్ట్స్ చెప్పారు. ఖచ్చితంగా అధికారాలు ఇవ్వాలనే అభిప్రాయం ఉందని వారు చెపుతున్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా సర్పంచులకు సంపూర్ణమైన అధికారాలను సంక్రమింపజేసే అవకాశం వుంది. అయితే మీరు చేసింది ఏమిటి? జన్మభూమి కార్యక్రమం పేరుతో నోడల్ ఆఫీసర్‌ను పెట్టి....

(అంతరాయం)

డాక్టర్ డి.శివరాం (కందుకూరు):- వారు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు, వేరే ఇష్యూస్ కూడా వున్నాయి, వాటికి టైం కావాలి.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- సర్పంచుల అధికారాల గురించి మాట్లాడేటప్పుడు వీళ్లు ఇట్లా ఎందుకు ఇంటరప్ట్ చేస్తున్నారో అర్థం కావడంలేదు. యూ ఆస్క్ హిం టు సిట్... మేము చెప్పవలసింది చెప్పే వీలులేదా? ఇక తనకు సంక్రమించిన అధికారాలను ఈ ప్రభుత్వం సక్రమంగా అమలుపరచలేదని రాష్ట్ర వ్యాపితంగా వున్న సర్పంచులందరూ -

* An astrisk before the name indicates confirmation by the member.

ఒక యూనియన్‌గా ఏర్పడి మాకు ఈ అధికారాలు ఇవ్వాలని అడగడం, ఆందోళన చేయడం, సత్యాగ్రహం కూడా చేస్తామని బెదిరింపులు వచ్చిన తరువాత ఈ అంశంగురించి నాగేశ్వరరావుగారు అసెంబ్లీలో రెయిజ్ చేశారు. ఇందులో 27, 28 అంశాలగురించి చెప్పారు. వాటిగురించి కామెంట్ చేసి ఊరుకుంటే కాదు, దీనిపై చర్చించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే 294 మంది శాసన సభ్యులు కూడా – అందులో కొన్ని నియోజక వర్గాలు తప్ప అంతా రూరల్ కానిస్టిట్యుయోన్సీల నుంచి వచ్చినవారే. అందువల్ల సర్పంచుల అధికారాలను గురించి మా అభిప్రాయాలను వినాలి; అందులో చర్చించవలసిన అంశాలు అనేకం వున్నాయి కాబట్టి వివరంగా చర్చించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. నోడల్ , ఆఫీసర్స్ పేరుపెట్టి పంచాయతిరాజ్‌లో వున్న నిధులన్నీ కూడా

12.50 మ. సక్రమంగా వారు చెప్పిన ప్రకారం ఖర్చు చేయాలనే విధానం ఇది మంచిది కాదు. మీ దృష్టికి అన్ని రాజకీయ పక్షాల వారు తెచ్చారు.

డా, కోడెల శివప్రసాదరావు:– ఎలా ఖర్చుచేయాలో స్టేట్‌మెంటులో చెప్పాను. మళ్లీ ఎందుకు చెపుతున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– వీరికి అధికారం లేదు. న్యూడల్ ఆఫీసర్‌ను పెట్టి యీ పనులు చేయాలి. డీసెంట్రలైజేషన్‌కు సంబంధించింది.

డా. కోడెల శివప్రసాదరావు:– గౌరవసభ్యులు దీనిపై చర్చించాలంటే మాకు అభ్యంతరం లేదు. బి డిస్కస్ ఎట్ లెంత్...

శ్రీ గాదె వెంకటరెడ్డి:– నేను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు. వారికి చెప్పరు.

ఛైర్మన్:– మీకు యిచ్చిన టైమ్ అయిపోయింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– రాజ్యాంగం యిచ్చిన అధికారాలను హరించి వేశారు. మీరు మమ్మల్ని సంతోషపరచాల్సింది పోయి మాట్లాడనీయడం లేదు. గ్రామ పంచాయతీలకు సంబంధించి ఏకగ్రీవంగా ఎన్నిక అయితే రు.5 వేలు ఇస్తామని అన్నారు. ఇంతవరకు ఇవ్వలేదు. ఇంకా ఇస్తాం, ఇస్తాం అంటున్నారు. ప్రభుత్వ కన్‌సిడరేషన్‌లో వుంది అంటున్నారు This is what he has stated on the statement. I have to speak on that.

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, నేను చేసిన ప్రకటనలోనే ప్రతి అంశానికి ప్రాధాన్యత వున్నది. నేను దాచి పెట్టి చేసింది కాదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– కోపరేటివ్ సొస్పైటీలకు సంబంధించి కూడా రు.5 వేలు ఇస్తామని చెప్పారు. పంచాయితి ఎన్నికల్లో కూడా ఇస్తామని చెప్పారు. ఈ దేశంలో ప్రజలకు ఒక మాట చెప్పడం, అసెంబ్లీలో ఒక మాట చెప్పే పద్ధతి మాకు చేతకాదు. మీకు చేతనవుతుంది.

డా॥ కోడెల శివప్రసాదరావు:- గ్రామ సర్పంచులుగాని, వాటికి ప్రాధాన్యం వహించేవారుగాని, వివిధ స్థాయిలలో, వివిధ ప్రాంతాలలో, వివిధ సమయాలలో మా దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన అంశాల మీద నిర్ణయాలు తీసుకోవాలి. సర్పంచులు, గ్రామ పంచాయతీల మేరకు నిర్ణయం తీసుకునేదానిపై చర్చ వున్నది. ఇది ఏ వ్యక్తికో, ఒకవ్యక్తి కోసం చేసింది కాదు. సర్పంచులు వారు తెలియచేసిన వాటిపైన రియాక్టు అయి మార్పులు చేసే సౌకర్యాన్ని పటిష్టవంతంగా, సమర్ధనీయంగా చేయడానికి అవకాశం కల్పించడం జరుగుతున్నది. ఆయనకు కడుపులో ఏమి బాధ వున్నదో నాకు తెలియదు. గ్రామ సర్పంచుల కోరిక మేరకు మాత్రం యివన్నీ కూడా చేయడం జరిగింది.

ఛైర్మన్:- నాగేశ్వరరావు మాట్లాడండి?...

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అటు మినిష్టరుగారు లేచారని మర్యాద కోసం కూర్చున్నాను.

ఛైర్మన్:- ప్లీజ్ కోపరేట్.... యు ఆర్ సీనియర్ మెంబరు ...

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అడ్డు తగులుతుంటే ఏమి మాట్లాడను. At every stage you are coming in my way. No, no. This is not good. I am sorry. ఒక్కమాట మనవి చేస్తున్నాను. ఏది మాట్లాడినాకూడా ప్రతి దానికి అభ్యంతరం చెప్పాలనే ధోరణి, దృక్పథంతో చేయడం యిది మంచి సంప్రదాయం కాదు. నేను ఏమీ తప్పుగా మాట్లాడ లేదు. వ్యతిరేకంగా మాట్లాడలేదు. రెఫ్యూజ్ చేయలేదే, వున్న ఫ్యాక్టులను చెప్పుతున్నప్పుడు బాధపడితే ఎట్లా? దిస్ యీజ్ నాట్ గుడ్...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. అశోకగజపతిరాజు:- పొద్దుటి నుంచి టైమ్ ఎవరు వేస్టు చేశారు. పొద్దున 45 నిముషాలు క్వశ్చన్ అవర్‌లో ఎవరు వేస్టు చేశారు. యీరకంగా అర్ధ గంట వేస్టు చేశారు. పైగా మమ్మల్ని అంటున్నారు.

Sri P.Ashok Gajapathi Raju:- This I cannot understand. Rules are very clear. Instead of seeking clarifications, he is making speeches, wasting valuable time and people's money and blaming us. This is not correct, Sir.

Chairman:- We have given sufficient time for clarifications please cooperate. You are a senior Member. You were a Minister. You know how the clarification will be as a senior Member of the House.

(Interruptions)

*Sri Gade Venkat Reddy:- I strongly object, Sir..... Sri Ashok Gajapathi Raju, at every stage comes with some rules and regulations. Let him correct himself, Sir. He is the man responsible for the proper conduct of the House. He is interfering at every stage and wasting time. ఇప్పుడు హౌసు నడవాలి ప్రొసీడింగ్స్ నడవాలి. సబ్జెక్టు డిస్కస్ చేసుకోవాలి; దాంట్లో మాకు అభ్యంతరం లేదు. హౌసును మొదట కంట్రోలు చేయండి. శ్రీ అశోక గజపతిరాజుగారు ప్రొవోకింగు స్టేట్‌మెంటు చేస్తున్నారు. ప్లైగా బ్లేమ్ చేస్తున్నారు. ఏది ఏమి అయినప్పటికి ఒక్క మాట మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో సర్పంచుల స్థాయి వున్నది. మీ దగ్గర స్టేటుమెంటు వుంది. శ్రీ కోడెల శివప్రసాదరావుగారి స్టేటుమెంటు వున్నది. ఇది చెప్పేది ఒకటి, ఒక మాట మాట్లాడాలని యీ సమస్యకు పరిష్కారంగా దీంట్లో వున్న వ్యవహారాలను చూస్తే వారికి కొత్తగా ఇచ్చిన అధికారాలు కాదు. వారు అడిగేది వేరు; మీరు చెప్పేది వేరు. అని మనవి చేస్తున్నాను. ఇంత హడావిడిగా స్టేటుమెంటు చేసి దీన్ని సభలోనే తెలియచేశాముఆమోదించండి అనే పద్ధతి బాగా లేదు. వారు ఏవి అయితే కోరికలు కోరారో మేము అంగీకరించాము అని స్టేటుమెంటు చేస్తే బాగా వుండేదని మనవి చేస్తున్నాను. మీరు ఏది అయితే అంటున్నారో యీ సర్పంచుల అధికారాలను గురించి మీ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని చెపుతున్నాను. అంతకంటె ఏమీలేదు అని మనవి చేస్తున్నాను.

(మిస్టర్ డెప్యూటీ స్పీకరు అధ్యక్ష స్థానంలో వున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దీని మీద నోటీసు యివ్వండి మాట్లాడదలచు కుంటె.... రెగ్యులర్ బిజినెస్ వుంది. 304 వుంది; ఇంకా వన్ అవర్ వుంది.

1.00 మ. శ్రీ పి.నాగేశ్వర రావు:- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 22 వేల మంది గ్రామ సర్పంచ్‌లు కోరిన మేరకు మంత్రిగారు స్పందించి, వారితో చర్చలు జరిపి, పరిష్కార మార్గానికి వచ్చినందుకు వారిని సభాముఖంగా అభినందిస్తున్నాను. అదే సందర్భంగా వారు కోరిన ప్రధాన కోరికలు – గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, 10వ ఫైనాన్స్ కమిషన్‌కు అంగీకరించినందుకు అభినందిస్తున్నాను. మంత్రిగారు కన్సిడర్ చెయ్యవలసింది, ఉద్యోగులకు పాత బకాయిలు చెల్లించాలి. వాయిదాల మీదనయినా సరే ఇవ్వండి. 10వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చే ఫండ్స్ డైరెక్ట్‌గా ఇస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాల వారు చాలా మంది ఎన్నికైనారు. వారు కూలీకి పోలేరు. హానరేరియం క్రింద ఎంత వీలయితే అంత ఇవ్వడానికి కన్సిడర్ చెయ్యండి. రు.50 వేలు అన్నారు. హైదరాబాదు వరకూ పర్మిషన్ కోసం రావలసి వస్తోంది. భవిష్యత్తులో అయినా రు.50 వేల వరకూ డిస్ట్రిక్ట్ లెవెల్‌లోనే సెటిల్ చెయ్యడానికి కన్సిడర్ చెయ్యాలి. మ్యాచింగ్ గ్రాంట్

***An astrick made confarmation by the members

ఎం·ఎల్·ఏలు, ఎం·పిలు ఇస్తారు· హైదరాబాద్‌కు సి·ఇ·వద్దకు అని కాకుండా, డిస్ట్రిక్ లెవెల్‌లో ఎస్·ఇకి పరిమితం చేస్తే ఆనందంగా ఉంటారు· పరిష్కారం చేసినందుకు అభినందిస్తున్నాను· గిరిజన ప్రాంతాలలో త్వరగా ఎన్నికలు జరిపి, ఆ ఘనత కూడా దక్కించుకోవాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్·రాఘవరెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికయిన ప్రాథమిక యూనిట్ పంచాయతీ బోర్డు· ప్రజలకు ప్రత్యక్షంగా భాధ్యత ఉంది· అది ప్రజాస్వామ్యబద్ధంగా నడవాలి అంటే అన్ని విషయాలు పంచాయతీ ద్వారానే జరిగితే ఎక్కువ మంచిది· కానీ అదే సందర్భంలో అవినీతి జరుగుతుందనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు కనుక యంత్రాంగాన్ని పెట్టి, తప్పు చేస్తే వారిని శిక్షించే పద్ధతి పెట్టండి· కానీ ప్రతి పనీ పంచాయతీ ద్వారానే జరగడం న్యాయం· గ్రామ అవసరాలకు గాను ఎన్నికయిన వ్యవస్థ అది· మనం ఎట్లా ఎన్నికయి ఇక్కడకు వచ్చి, కేంద్రం నుంచి రావలసినవి అడుగుతున్నామో వారు కూడా అంతే· అరమరికలు ఉండే అవసరం లేదు· సీవరేజ్ ఛార్జెస్, ప్రొఫెషనల్ ట్యాక్స్ ఇతరత్రా వచ్చే విధంగా చూడండి· ఉద్యోగులకు బకాయిలు కూడా ఇవ్వండి· వాటిని బలహీన పరిస్తే, ప్రజాస్వామ్యమే బలహీనపడుతుందని మా అభిప్రాయం· బలహీనపరచకుండా చూడండి· కావలసినవి ఇచ్చే పద్ధతి చూడండి· జీతాలు అయా పంచాయతీల వనరులను బట్టి ఇవ్వాలనేది నిర్ణయించ వచ్చు· కానీ మిగతా విషయాలు తప్పకుండా ప్రజాస్వామ్యబద్ధంగానే ఉండాలి· వాటి ద్వారానే అమలు జరగాలి· జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి, తప్పు చేస్తే శిక్షించే పద్ధతి ఉండాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెగ్యులర్ బిజినెస్ జరగడం లేదు· త్వరగా ముగించండి· డ్రాట్ ఇష్యూ ఉంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:- దానికి 4 గంటల వరకూ కూర్చోడానికి సిద్ధంగా ఉన్నాము· మీరు సహకరించాలి· నాకు ఒక క్లారిఫికేషన్ కావాలి· మీరు ఒక స్టేటమెంట్ పర్మిట్ చేశారు:

"This Government considers that democratic decentralisation of powers and functions is the need of the day. As such, while demanding more and more develution of powers, functions and funds from the Central Government to the State Government it is equally considering devolving of sufficient powers, functions and funds to the Panchayati Raj Institutions to enable them to function as institutions of self-Government."
స్వావలంబన, స్వపరిపాలన గ్రామపంచాయతీకు ఇవ్వాలని 73వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టాన్ని చేసుకున్నాము· ఆ మేర వరకూ అధికారాలు ఉన్నాయి· ఆ అధికారాలు మీరు వారికి బదిలీ చేస్తారా, లేదా అనేది ప్రధానమైన అంశము· చట్టబద్ధంగా ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో గ్రామపంచాయతీలకు 29 అంశాలు ఇదివరకే వచ్చి ఉన్నాయి·

డెప్యూటీ స్పీకర్ ఫరూక్‌గారు మన శాసన సభకు సమర్థవంతమైన డెప్యూటీ స్పీకర్ అని బహిరంగంగా తీర్మానం చేసి చెప్పక్కర లేదు. రెజల్యూషన్ పాస్ చెయ్యక్కరలేదు. ఇది తెలిసిన వాస్తవం. అల్లాగే ఆల్‌రెడీ పంచాయతీరాజ్ చట్టం చేశాము. దానిలో 29 అంశాలు పెట్టారు. దాని గురించి సర్పంచ్‌లు, ప్రభుత్వం కలిసి మాట్లాడుకోవచ్చు. వారి డిమాండ్స్ పరిష్కరించండి. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అధికారాల కంటే ఎక్కువ ఇస్తే ఇవ్వండి. మాకు అభ్యంతరం లేదు. ఉన్న వాటి గురించి మాట్లాడకుండా సర్పంచ్‌లతో అగ్రిమెంట్ చేయడానికి క్రొత్తగా 28 అంశాలు పెట్టారు. అవినీతిపై పోరాటం ఇప్పటి నుంచే, అంటే ఇవాళ నుంచి రాష్ట్రప్రభుత్వం, గ్రామ పంచాయతీలు కలసి చెయ్యడానికి నిర్ణయించడం ఒకటి. అవినీతి గురించి ఇదివరకు గ్రామ సర్పంచ్‌లు సహకరించలేదా? క్రొత్త అంశంగా మెన్షన్ చేశారు. రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన అధికారాలు ఇవ్వకపోతే ప్రజలు సహించరు. ఖచ్చితంగా సర్పంచ్‌లు వ్యతిరేకిస్తారు. వారు వ్యతిరేకించకపోయినా ప్రజలు వ్యతిరేకిస్తారు.మంత్రిగారు సభలో పెట్టింది అప్రజాస్వామికం, రాజ్యాంగ సవరణకు విరుద్ధం కనుక ఉపసంహరించుకోవాలి. సర్పంచ్‌లకు ఇచ్చేవి, చెక్ పవర్స్ వంటివి ఇది వరకే ఇచ్చేవి. క్రొత్తవి కాదు. ఇవన్నీ పెట్టారు. కనీసం ఒక్క రూపాయి అయినా గౌరవ వేతనం ఇస్తారో, లేదో చెప్పలేదు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం వచ్చే 29 అంశాలు రానివ్వము అంటే, అది కూడా చెప్పండి. స్పష్టంగా లేదు. ఈ రకంగా ఉంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను భూస్థాపితం చేసినట్లు అవుతుంది. కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో హైపవర్ కమిటీ వేశారు. మన దగ్గర కంటే అక్కడ ఉండే సర్పంచ్‌ల సంఖ్య తక్కువ. ఏ మేరకు 29 అంశాలు వర్తింపచేయాలి అనే దానిపై మీటింగ్స్ పెట్టారు. రిప్రజంటేషన్స్ తెచ్చుకున్నారు. ఒక కమిటీని మనం వెయ్యలేదు. ఎంతసేపూ మాట్లాడడం, శాసన సభలో స్టేట్‌మెంట్ ఇవ్వడం వల్ల తేలేది కాదు. ఇప్పుడు సభలో చెప్పండి. 29 అంశాలు బదిలీ చేసి, స్వావలంబన, స్వపరిపాలన విధానంగా గ్రామాలను తీర్చిదిద్దుతామని చెప్పడం అవసరం. అది మంచిది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలా సేపు చెప్పారు. నోటీసు ఇవ్వండి. స్టేట్‌మెంట్ మీద ఇంత సేపు డిస్కషన్ ఏమిటి?

శ్రీ సిహెచ్.విద్యాసాగర రావు:– ఉన్న అధికారాలనే మళ్లీ చెప్పి, అధికారాలు ఇస్తున్నామనడం ఏదో మహత్కార్యం చేశామనడం సమంజసంగా లేదు. ఇది సాధారణ విషయంగా వారి–ఛాంబర్‌లో చెప్పవలసిన విషయాలన్నీ ఏదో చేసినట్లుగా ఒక స్టేట్‌మెంట్
1.10 మ. ఇవ్వడం జరిగింది. ఇది గ్రామ సర్పంచులకు కాంప్రెహెన్సివ్‌గా ఇవ్వాలనే పద్ధతి కాదు. ఇది కాన్‌స్టిట్యూషనల్ ఇస్యూ. గ్రామ పంచాయతీల సమస్య. దీని మీద డైవర్ట్ చేయవద్దు. వెంటనే మంత్రి గారు క్లారిఫై చేయాలి. 29 అంశాలు ఇస్తున్నారో, లేదో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ఈరోజు గౌరవనీయులైన మంత్రిగారు ప్రకటించిన స్టేట్‌మెంట్ ప్రకారం చూస్తే ఏదో దయ తలచి పంచాయతీలకు గవర్నమెంట్ ఇప్పుడు కల్పిస్తున్నట్లుగా వారు ఇప్పుడు చెప్పడం జరిగింది. ఎవరి దయతో వచ్చింది

కాదు. స్వతంత్రం వచ్చిన తరువాత గ్రామ స్వరాజ్యం అన్నది ఆనాడే స్టార్ట్ అయింది. ఆనాడు గాంధీ గారు చెప్పింది కూడా అదే. గ్రామాలు పటిష్టంగా ఉంటేనే దేశ వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది అన్నది గాంధీ గారు చెప్పారు. అందుకని పార్టీలకు అతీతంగా ఈ పంచాయతీ ఎన్నికలు నిర్వహించుకోవడం జరుగుతున్నది. గ్రామాల్లోని ప్రజలు సుభిక్షంగా ఉంటే, ఇరిగేషన్‌కు సంబంధించి సమగ్రంగా ఉంటే సుభిక్షమైన వాతావరణం మనం సాధించడానికి అవకాశం ఉంది. రాజ్యాంగం ప్రకారం ఈరోజు పంచాయతీ వ్యవస్థలో ఉండే ఈ స్వపరిపాలనా వ్యవస్థను కూడా గవర్నమెంట్ తొలగించి గ్రామాల్లో పంచాయతీలకు ఉండే ఫండ్స్ డైవర్ట్ చేసి జన్మ భూమి పేరుతో దానిని ప్రకటించడం జరిగింది. దాని మీద సర్పంచులు తీవ్రమైన అభియోగం చేయడం జరిగింది. అందువల్ల మేము డిమాండ్ చేసేది గ్రామ పంచాయతీలకు ఉండే అధికారాలు ఏమి ఉన్నాయో అవి అందరికీ తెలుసు. ఇ.ఎ.ఎస్., జె.ఆర్.వై. ఫండ్స్ జన్మభూమి క్రింద డైవర్ట్ చేశారు. అది ప్రజలకు అందింది లేదు. ఏ విధంగా దుర్వినియోగం అయిందో అందరికీ తెలుసు.

శ్రీ టి.భద్రయ్య:- సర్ ఆవిడకు గ్రామాలకు వెళ్ళే ఏమి జరిగిందో తెలుసుకునే అలవాటు లేదు. గ్రామాలకు వెళ్ళి చూడమనండి.

శ్రీ ఎన్.లక్ష్మీపార్వతి:- గ్రామాలకు మేము వెళుతున్నామో, లేదో, ప్రజలలోకి ఎవరు వెళుతున్నారో వాస్తవాలు అందరికి తెలుసు. ఎన్.టి.ఆర్.తెలుగుదేశం పార్టీ మాస్ పార్టీ. గ్రామ స్థాయి నుంచి పుట్టింది అన్నది కూడా మర్చిపోయి మాట్లాడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- భద్రయ్య గారూ మీరు మీ నియోజకవర్గానికి వెళ్ళండి. ఆవిడ సంగతి మీకెందుకు.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- కరక్ట్ సర్. నా బదులు వారిని వెళ్ళమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పార్వతి గారి ఊసు మీకెందుకు భద్రయ్య గారు?

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- అనవసరమైన విషయాలలో ఎప్పుడూ జోక్యం చేసుకోకూడదు.

ఈరోజు రూలు ప్రకారం ఉండే 29 అంశాలు ఏవైతే సర్పంచులకు ఉన్నాయో వాటి మీద ఈ మధ్యనే మునిసిపల్ ఛైర్‌పర్శన్స్ వివాదం లేవదీసినప్పుడు ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. కాని ఇంతవరకూ హామీ అమలు చేయలేకపోతున్నారు. ఈరోజు జరుగుతున్న తాత్సారం వల్ల సర్పంచులు అనుమానిస్తున్నారు కనుక వారికి చెందవలసిన అధికారాలను గవర్నమెంట్ చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరుతున్నాను.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, you have asked them to raise clarifications, if any. But they are making speeches on the Statement given by the Hon'ble Minister We have lot

of Business left over in the agenda. Further, I have to introduce the Government Bills, matters under Rule 304 are also to be taken up.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చి స్టేట్‌మెంట్‌లో మొదటి దానిలో కేంద్ర ప్రతిపాదిత పథకాలకు సంబంధించి నిధుల నిర్వహణ విషయంలో తప్ప మిగిలిన అన్ని కేసులలో ముందు షరతులు ఏవీ లేకుండా చెక్ డ్రాయింగ్ అధికారాన్ని కల్పించారని చెబుతున్నారు. అంటే ఏదయినా హౌస్ టాక్స్, లేక ఇంకో టాక్స్ వాటిలో తప్ప కేంద్ర ప్రభుత్వం పథకం జె.ఆర్.వై. అందులో వస్తుంది. టన్త్ ఫెనాన్స్ అందులో వస్తుంది. అందుకోసం అందులో గ్రూప్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్‌తో బాటు ఇద్దరిని కలిపి చెక్ డ్రాయింగ్ చేయమని చెప్పినట్లు అర్థం అవుతోంది. గ్రూప్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్స్ ఎస్.సి., ఎస్.టి., మరియు చదువుకోని సర్పంచులను బాగా డామినేట్ చేస్తున్నారు. సర్పంచులకు చెక్ పవర్ అధికారాన్ని ఇస్తే బాగుంటుంది. అందులో దానిని జోడించమని కోరుతున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, ఇందులో నేను ఏవయితే మెన్షన్ చేశానో 29 అంశాలు వాటిలో ఒక్కటి కూడా నేను కాని ప్రభుత్వంలో మీరెవరు కాని రూపొందించినవి కావు. గ్రామ సర్పంచులు వివిధ సందర్భాలలో వివిధ సమావేశాలలో, వివిధ ప్రాంతాలలో వారి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని పరిష్కారం చేయాలన్నప్పుడు రిజనబుల్ అనుకున్నవి మాత్రం నేను చెప్పడం జరిగింది. ఒక్కటి కూడా స్వంతంగా చేసింది కాదు. ఇంకొకరికి సంబంధించి కూడా కాదు. 73వ రాజ్యాంగ సవరణలో పొందుపరచి లెవెంత్ షెడ్యూలులో ఉన్న 29 అంశాలు దాని కోసం స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమీషన్ నివేదికను కూడా హౌస్‌లో పెట్టబోతున్నాము. దానిని మీరంతా చర్చ చేసిన తరువాత 29 అంశాలు ఇంకా ఇవ్వడానికి అవకాశం ఉంది. అనుకుంటే వాటిని స్థానిక సంస్థలకు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అంతే కాదు ఈ రోజున అనేకమంది సర్పంచులు ఈ హౌస్‌లో ఈ స్టేట్‌మెంట్ ఇచ్చేముందు వారి సలహాలు వారు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతానికి మాకు చాలు. మళ్ళీ అవసరం అయితే మళ్ళీ మీ దృష్టికి తెస్తామని చెప్పడం జరిగింది. అంతేకాదు నేను ఇందులో కూడా చెప్పాను. ఈ యొక్క స్థానిక సంస్థల ప్రతినిధుల సమస్య ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ సమస్య అన్నది ఇదే లాస్ట్ కాదు. మొదటిది కాదు. రాబోయే కాలంలో ఎప్పుడు అవసరం అయితే అప్పుడు ఎవరికి అవసరం అయితే వారు చర్చలలో పాల్గొనవచ్చు. స్టార్టింగ్ ఫ్రం గ్రామ్ సర్పంచెస్ టు జడ్. పి చైర్ పర్సన్స్ ఇదివరకు అనేక సమావేశాలు ఏర్పాటు చేశాము. భవిష్యత్తులో ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. రాఘవరెడ్డిగారు చెప్పినట్లు స్థానిక సంస్థలు పటిష్టంగా ఉంటేనే, సమర్థవంతంగా పని చేస్తేనే గ్రామీణాభివృద్ధి జరుగు తుందని మా ప్రగాఢమైన నమ్మకం. దీని కోసం అందరి సలహాలు తీసుకోవడం సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. పరిపుష్టిగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎస్.ఎఫ్.సి ఆర్థిక స్థోమత పెంచెందుకు 11వ షెడ్యూల్‌కు సంబంధించి 29 అంశాలు ఇమిడి ఉన్నాయి. గౌరవ సభ్యులు చర్చ చేయండి. మీ చర్చల ఫలితంగా వచ్చే రిజల్ట్స ప్రకారం వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

అదే విధంగా గౌరవ శాసన సభ్యురాలు మాట్లాడుతూ సర్పంచుల మీద దయతోనో, ఉదారంతోనో ఇస్తున్నారని చెప్పి వక్రభాష్యం పలకడం జరిగింది. ఆ వైఖరే తన ఈ పరిస్థితికి కారణం అని తెలియజేస్తున్నాను. వారి మీద దయ కాదు. వారి సమస్యల పట్ల అవగాహనతో, వారి సమస్యల పైన బాధతో ఈ కార్యక్రమం చేశాము. ఈ రోజు ప్రకటించిన అంశాలు ఏవయితే ఉన్నాయో అవి ప్రజల పట్ల స్థానిక సంస్థల పట్ల బాధ్యతతో చేసిన ప్రకటన మాత్రమే అని తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

## సభాసమక్షములో ఉంచిన పత్రములు

Mr.Speaker:- All Papers are deemed to have been laid on the Table of the House. All papers are deemed to have been placed on the Table of the House.

1. A copy of the 6th Annual Report and Audited Accounts of A.P.State Essential Commodities Corporation Limited for the year 1986-87, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

2. A copy in each of the following Notifications regarding the Elections to Water Users Association/Distributory Committees, as required under Section 43(2) of the A.P.Farmers Management of Irrigation Systems Act, 1997.

i) G.O.Ms.No. 45, Irrigation & CAD Department dated 30-04-97.

ii) G.O.Ms.No.65, Irrigation & CAD (CAD (IV) Department dated 02-06-97.

iii) G.O.Ms.No.95, Irrigation & CAD (CAD. IV) Department dated 03-07-97.

iv) G.O.Ms.No.99, Irrigation & CAD (CAD.IV) Department dated 08-07-97.

v) G.O.Ms.No.124, Irrigation & CAD (CAD.IV) Department dated 30-08-97.

vi) G.O.Ms.No.130, Irrigation & CAD (CAD.IV) Department dated 08-09-97.

vii) G.O.Ms.No.131, Irrigation & CAD (CAD.IV) Department dated 08-09-97 .

[illegible]

[illegible]
[illegible]
కరణ, సబ్బంది తీరును, వేతన స్వరూపమును
హేతుబద్ధముచేయు (రెండవ సవరణ) బిలు.

3. The copies of 36th & 37th Annual Report and Accounts of A.P.State Warehousing Corporation for the years 1993-94 and 1994-95, as required under Section 31 (11) of the warehousing Corporations Act, 1962.

సభాసమక్షములో పెట్టిన పత్రములు

1. A copy of the Statement relating to the irregularities committed in District Rural Development Agency, Nalgonda district in pursuance of an Assurance given by the then ... .

ప్రభుత్వ బిల్లులు:

(1) 1997, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (మూడవ సవరణ) బిల్లు.

Sri P.Ashok Gajapathi Raju (Deputising the Chief Minister):- Deputy Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1997."

Mr.Deputy Speaker:- Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1997.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1997, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ , సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు (రెండవ సవరణ) బిల్లు:

Sri P.Ashok Gajapathi Raju:- Deputy Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Retionalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 1997."

Mr.Deputy Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 1997".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(3) 1997 ఆంధ్రప్రదేశ్ రోడ్ల అభివృద్ధి సంస్థ బిల్లు

Sri S.V.Subba Redd :- Deputy Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Road Development corporation Bill, 1997".

Mr.Deputy Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Road Development Corporation Bill, 1997.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(4) 1997, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు.

Dr.Metla Satyanarayana Rao (Minister for Co-operation):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies '(Amendment) Bill, 1997".

Mr.Deputy Speaker:- Motion moved.

Now, the question is:

Co-operative Societies' Amendment Bill, 1997."

(Pause)

(The Motion was adopted and the Bill was introduced)

(5) 1997, ఆరోగ్యవిజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు.

Sri P.Ashok Gajapathi Raju (Hon'ble Minister for Finance and Legislative Affairs On behalf of the Minister for Medical, Health and Family Welfare sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the University of Health Sciences (Amendment) Bill, 1997."

Mr.Deputy Speaker:- Motion moved.

Now, the question is:

"That leave be granted to introduce the University of Health Sciences (Amendment) Bill, 1997."

(Pause)

The Motion was adopted and the Bill was introduced

Mr.Deputy Speaker:- ఇప్పుడు 304 తీసుకుందాము.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ కొరకు టైమ్ యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో, ప్లీజ్ కూర్చోండి. స్పెషల్ మెన్షన్ ఎప్పుడంటే అప్పుడు యివ్వమంటే ఎలా?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- 30 మంది చనిపోయారు. జస్ట్. మెన్షన్ చేసి కూర్చుంటాము.

మిస్టర్ స్పీకర్:- 304 క్రింద డిస్కషన్ అయిపోయిన తరువాత యిస్తాను.

రూల్-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం:
"గుంటూరు జిల్లాలో మురుగు నీటిపారుదల వ్యవస్థ సవ్యంగా లేనందున సంభవించిన నష్టాన్ని గూర్చి.

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూర్):- అధ్యక్షా, గత మూడు సంవత్సరాలుగా అధిక వర్షాల వల్ల, వరదల వల్ల గుంటూరు జిల్లాలోని మా నియోజకవర్గాలకు సంబంధించిన

ప్రాంతాలలో ఎంతో పంట నష్టం కలగడం, ప్రజలు కష్టనష్టాలకు గురి కావడం ప్రతి ఒక్కరికీ తెలుసు. అటువంటి పరిస్థితిలో మొన్న కురిసిన వర్షాల వల్ల మా ప్రాంతంలో దాదాపు 50 వేల ఎకరాల భూమి ముంపుకు గురికావడం, 35 వేల ఎకరాల భూమిలో రైతులు పంట నష్టపోవడం, వారి చేతిలో ఈనాడు ఒక్క రూపాయి కూడా లేని పరిస్థితి ఈనాడు మా ప్రాంత రైతాంగంలో వుంది.

అధ్యక్షా, ఈ సమస్యకు ఎంతో ప్రాధాన్యత వుంది. అధ్యక్షా, గుంటూరు జిల్లా మొత్తం మీదనే డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుంది. ముఖ్యంగా మా భూములన్నీ తరచుగా వచ్చే వరదల వల్ల, వర్షాల వల్ల నెలరోజుల వరకు ముంపుకు గురి కావడం అందరికీ తెలిసిన విషయమే.

1956 సంవత్సరంలో నాగార్జునసాగర్ ఆయకట్టు రూపకల్పన జరిగింది. ఆనాడు నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో ఎటువంటి డ్రైనేజ్ వ్యవస్థకు గానీ, ఆ వ్యవస్థ రూపకల్పనకు గానీ ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం అనేది. ఎంతో శోచనీయమైన విషయం అధ్యక్షా, ఎందుకంటే ఏ ప్రాజెక్టును తీసుకున్నా ప్రతి ప్రాజెక్టు విషయంలోను మురుగునీటి పారుదల సౌకర్యం కొరకు రూపకల్పన జరిగింది. దురదృష్టవశాత్తు నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో అటువంటి రూపకల్పన చోటు చేసుకోకపోవడం వల్ల దాని ఫలితాన్ని మేము అనుభవిస్తున్నామనే విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. మొట్టమొదటిసారిగా ఈ ప్రాజెక్టు యొక్క రూపకల్పన జరిగినప్పుడు ఆరు తడి పంటలు వేయాలని రూపకల్పన చేయడం జరిగింది. కాలక్రమేణా ఏ భూములైతే ఐడెంటిఫై చేయబడి వెట్ క్రాప్స్ కొరకు రూపొందించబడ్డాయో, వాటిని వదిలివేయడం జరిగింది పై ప్రాంతాల రైతులు అక్రమంగా పైపుల ద్వారా సాగునీటి సౌకర్యాన్ని తీసుకొని వాళ్ళే సాగు చేసుకోవడం జరుగుతోంది. ఏ ప్రాంతాన్నయితే నోటిఫై చేసి నీరు యివ్వాలని ప్రాజెక్టును రూపొందించడం జరిగిందో, ఆ ప్రాంతపు రైతులు ఆరు తడి పంటలు వేసుకోవలసిన అవసరం వుంది.

భౌగోళిక పరిస్థితులను బట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎక్కువగా నాన్ డెల్టా ఏరియాలో వుంది. అక్కడి భౌగోళిక పరిస్థితులను బట్టి చూస్తే భౌగోళికంగా దాని స్లోప్ 1:500 రేషియోలో నాన్ డెల్టా ఏరియాలో వుండగా, డెల్టా ఏరియాలో 1:10,000 వరకు వుంది. అటువంటి పరిస్థితుల్లో మేము కోరేది కొటే. నాగార్జునసాగర్ ఆయకట్టు కొరకు కాల్వలు త్రవ్వారు కాల్వలను చివరి వరకు, అంటే ఎంతవరకు నీరు యివ్వాలో అంతవరకు త్రవ్వకుండా వదలివేశారు. మొన్న వచ్చిన వరదలను చూస్తే, ఎక్కడో వినుకొండ,

మాచర్ల, పిడుగురాళ్ల దగ్గర చెరువులు తెగితే ఆ నీరు నెలరోజుల దాకా మా ప్రాంతాలలో నిలవడం వల్ల మా ప్రాంత రైతులు ప్రజానీకం నష్టపోయారు. ఇందులో ముఖ్యంగా గమనించవలసింది ఏమంటే ఈ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు డ్రైనేజ్ వ్యవస్థ తప్పనిసరిగా కావాలనేది.

1964లో కేంద్ర ప్రభుత్వం దీనికి సంబంధించి మిత్రా కమిటీని వేయగా, ఆనాడు రైతులు కొన్ని సూచనలు చేశారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు సంబంధించి పై ప్రాంతాలలోని వేస్ట్ డ్రైనేజ్ వాటర్ క్రింది పొలాల దాకా కాకుండా చూడాలని మిత్రా కమిటీని కోరగా, మిత్రా కమిటీ దాన్ని పరిశీలించడం జరిగింది. మిత్రా కమిటీ తన రిపోర్టులో డ్రైయిన్ అవశ్యకతను పేర్కొనడం జరిగింది. అందుకు కావలసిన ఖర్చును దృష్టిలో వుంచుకొని ఈ ప్రతిపాదనను ఆమోదించలేకపోతున్నామని ఆనాడు చెప్పడం జరిగింది.

ముఖ్యంగా 1956లో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగినప్పుడు వ్యయం అంచనా రూ. 6 కోట్లు వుంటే ఈ నాడు అది ఎస్కలేషన్ ఆఫ్ ప్రైసెస్ కారణంగా రు. 500 కోట్లు అయింది. ఈనాడు మిత్రా కమిటీ వారు ప్రతిపాదించిన అంశాన్ని పరిశీలించవలసిన ఆవశ్యకత ఎంతయినా వుంది. ఎందుకంటే ప్రతిసారి వరదలు వచ్చినప్పుడు, అధిక వర్షాలు వచ్చినప్పుడు కోట్లాది రూపాయలను పంటల రూపేణా, ఆస్తుల రూపేణా, ప్రభుత్వ రహదారులు కొట్టుకుపోవడం, గుంటలు పడడం వల్ల నష్టపోవడం జరుగుతోంది. మొన్న వచ్చిన వరదల వల్ల 1500 కోట్ల రూపాయల ఆస్థి నష్టం జరిగింది. దాన్ని దృష్టిలో వుంచుకొని డ్రైనేజ్ వ్యవస్థ యొక్క ఆవశ్యకతను ప్రభత్వం గుర్తించవలసిన అవసరం వుంది. నేను మంత్రివర్యులను ఒకటే కోరుతున్నాను. గుంటూరు జిల్లాలో మా ప్రాంతం 10వ బ్లాకులో వుంది. మంత్రిగారు యిచ్చిన నోట్‌లో 15 నుండి 22వ బ్లాక్ వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద డ్రైనేజ్ వ్యవస్థకు అవకాశం కల్పించబడింది అని పేర్కొన్నారు. 1వ బ్లాకు నుండి 14వ బ్లాకు వరకు దాని ఆవశ్యకత లేదు అని పేర్కొనడం అనేది చాలా శోచనీయమైన విషయం. ఎందుకంటే మా ఏరియాలన్నీ 10వ బ్లాకులో వున్నాయి. ఇక్కడ భౌగోళిక పరిస్థితులు అంగీకరించవు. కనుక అవసరం లేదు అని నోట్‌లో చెప్పారు. అలా అనుకుంటే కాలువలు త్రవ్వకుండానే నీరు యివ్వచ్చు కదా. ఎందుకు కాల్వలు త్రవ్వారు? నీరు సక్రమంగా పారాలంటే మార్గాన్ని రూపొందించాలి. నీళ్లు వస్తున్నాయి. పోతున్నాయి. ఆలోచించవలసిన అవసరం లేదు. అనే విధంగా సమాధానం యివ్వడం చాలా శోచనీయమైన విషయం. కాబట్టి అక్కడున్న వాస్థవ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని తప్పకుండా గౌరవ మంత్రివర్యులు ప్రభుత్వం తరఫున ఒక కమిటీని గానీ, ఎక్స్‌పర్ట్సను గానీ పంపించి సరియగు రూపకల్పన (డ్రైనేజ్ వ్యవస్థకొరకు) జరిగే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

వచ్చిన విషయం: గుంటూరు జిల్లాలో
మురుగు నీటిపారుదల వ్యవస్థ సవ్యంగా
లేనందున సంభవించిన నష్టాన్ని గూర్చి.

సి.ఇ.ఆర్.పి. క్రింద డ్రైనేజ్ వ్యవస్థ చేయబడినట్లుగా చెప్పారు. సి.ఇ.ఆర్.పి పనులు కాంగ్రెస్ హయాంలో కొంతమంది ప్రజాప్రతినిధులు ఏ డ్రెయిన్స్ కోవాలని అనుకున్నారో ఆ డ్రైయిన్స్ మాత్రం యింప్రూవ్ అయినాయి. మాది డెల్టా ప్రాంతం. నాన్ డెల్టా ప్రాంతంలో డ్రెయిన్స్ ప్రారంభం అయితే ఆ క్రింది ప్రాంతంలో కూడా డ్రెయిన్స్ త్రవ్వవలసి వుంటుంది. ఈస్ట్ తుంగభద్ర డ్రెయిన్ వద్దగల రైతులు నష్టపడుతున్నారు. ఇ.టి.బి. డ్రెయినేజ్ క్రింద నుండి త్రవ్వవలసింది పై నుండి త్రవ్వి మమ్మల్ని నిలువునా ముంచారు. కాబట్టి నేను మనవి చేసేదేమిటంటో, నల్లమడ, ఓగేరు
1.30 మ. డ్రైనేజ్‌లేర్పడి 10, 15 సంవత్సరాలు పైగా అయింది. ఈనాటి వరకు వాటి మరమ్మతులు చేయలేదు. కాబట్టి మా జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, మా ప్రాంత ప్రజానీకం కోరిక మీద ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని, ప్యానల్‌ను పంపించి, సత్వరమే ఎంక్వయిరీ చేయించి, ఎన్.ఎస్. ఆయకట్టులో ఏదయితే మరచిపోయారో దానిని తిరిగి ప్రభుత్వ పరిగణనలోకి తీసుకొని ఎన్.ఎస్. ఆయకట్టు పరిధిలో డ్రైనేజ్ సిస్టమ్‌ను బాగు చేయాలని కోరుతున్నాను. డ్రైనేజ్ సిస్టమ్‌ను అంతా ఏదో గుండ్లకమ్మ వాగులో కలపాలనే ఆలోచన ఎప్పటి నుండో ఉన్నది. ఆలస్యం చేయడం వల్ల అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈనాడు మేము కోరేది ఒకటే ఎన్.ఎస్.కెనాల్ క్రింద ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను ఆధునీకరించి, రూపకల్పన చేసి, దానికి ఒక రూపాన్ని అందించవలసిందిగా మా ప్రాంతం తరఫున మా ప్రాంత ప్రజానీకం, రైతుల తరఫున నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్.సాంబయ్య (చిలకలూరిపేట) :– సార్, ఈ నాగార్జునసాగర్‌కు సంబంధించి లోకల్ డ్రైయిన్స్ మరి క్రింది భాగాలలో అంటే పర్చూరు గాని, ప్రత్తిపాడు గాని, పొన్నూరు, బాపట్ల గాని ఈ ప్రాంతాల్లో హేవక్ క్రియేట్ చేస్తున్న మాట వాస్తవం. ఎందువల్లనంటే, నాగార్జునసాగర్ ప్రాజెక్టును మొట్టమొదట డిజైన్ చేసినపుడు బ్యాంక్, నాన్–బ్యాంక్ ఏరియాలు అని రెండు రకాలుగా పెట్టారు. నాన్–బ్యాంక్ ఏరియాలో ఇటువంటి సమస్య లేదని చెప్పి గుర్తించారు. బ్యాంక్ ఏరియాలో మాత్రం ఇటువంటి సమస్య ఉంది కాబట్టి డ్రైయిన్స్ కోసం కొంత డబ్బు కేటాయించడం జరిగింది. అది కూడా సరైన మార్గంలో ఖర్చు పెట్టలేదు. ఇప్పుడు ఉన్న పరిస్థితి ఏమిటి? ఎన్.ఎస్. ఆయకట్టు క్రింద ఉన్నటువంటి భూముల్లో అక్కడ వర్షాలు లేకపోయినప్పటికీ పైన ఎక్కడో వర్షాలు పడి క్రింద ఉన్న డ్రైయిన్స్ భాగంలో ఉన్న పంటలకు నష్టం జరుగుతున్నది. ఈ విధంగా ఒకసారి, ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం ఆ ప్రాంతాల్లో వర్షాలు లేవు. వర్షాలు లేకపోయినప్పటికీ, పెద్ద ఎత్తున వరదలు వచ్చి, పంటలు ముంపుకు గురై, చాల నష్టం వచ్చింది. అప్పుడు అక్కడ ఉన్నటువంటి కలెక్టరు, జాయింట్ కలెక్టరులు వచ్చి, పరిశీలన చేసిన తరువాత, ఇంత పంట పోయింది, వీరికి నష్టపరిహారం ఇప్పించండి అని మేము అడిగితే, వర్షం తుఫాను లేనిదే వరదలు రావు, ఒకవేళ వరదలు వచ్చినా, మేము వాటిని గుర్తించం అని రెవెన్యూ డిపార్టుమెంట్ వారు అన్నారు. మన వాళ్ళు ఏదో చెపుతూ

ఉంటారు-పెన్షన్‌దారుడు వెళ్ళి నాకు పెన్షన్ ఇవ్వమని అడిగితే, నీవు బ్రతికే ఉన్నట్లు సర్టిఫికేట్ తేసుకొని రా అన్న చందంగా ఉంది ఇది. ఇక్కడ వర్షాలు రాకపోయినా, నష్టపరిహారం ఇచ్చిన సందర్భాలున్నాయి. వాటర్ మేనేజ్‌మెంట్ సరిగా లేక ఎన్.ఎస్. నుండి వచ్చే సర్‌ప్లస్ వాటర్ డ్రైయిన్స్‌లోనికి పోవడం జరుగుతున్నది. ఈ విధంగా నీరు పొంగి పొర్లకపోతే నష్టం జరగదు. ఇది ఒకటి. రెండవది, ఎవరైన లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు అప్లికేషన్ పెడితే వాగుల్లో నీళ్ళు లేవని చెప్పి, శాంక్షన్ చేయడం లేదు ఓగేరు నుండి పెద్ద డ్రైయిన్ మీదగా చిన్న చిన్న ఎల్.ఐ. స్కీమ్స్ పెట్టి, మెట్ట ప్రాంతాల్లో ఆరుతడి ఏర్పాటు చేయండి అంటే, దానికి కూడ నీళ్ళు లేవని చప్పే చాలా మంది ఛీఫ్ ఇంజీర్లు ఉన్నారు. ఒకవైపున సర్‌ప్లస్ వాటర్ డ్రైయిన్స్‌లోనికి పోతున్నదని చెపుతూ, మరొక ప్రక్క లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పెట్టడానికి నీళ్ళు లేవని చెపుతూ రిజక్టు చేస్తున్నారు. అందుకోసం, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఓగేరు వంటి మేజర్ డ్రైయిన్స్‌ను బాగు చేయడం జరిగింది. అదే విధంగా తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల్లో డ్రైయిన్స్‌ను బాగు చేసినందు వల్ల రైతులకు చాల లాభం కల్గింది. ఎకరానికి 10 బస్తాల అదనపు బియ్యం ఈనాడు రైతులు పండించుకోగల్గుతున్నారు. అయితే గుంటూరు జిల్లాలో మేజర్ డ్రైయిన్ అయిన ఓగేరుకు పెద్దగా మరమ్మతులు జరగలేదు. ఇంకా చాల డ్రైయిన్స్ ఉన్నాయి. మీడియం, మైనర్ డ్రైయిన్స్ గుంటూరు జిల్లాలో చాల ఉన్నాయి. వాటన్నింటికి మరమ్మతులు చేస్తే తప్ప రైతులు బాధలు తప్పవు. ప్రతి సంవత్సరం పంట నష్టం జరుగుతున్నది. ఈ నష్టాన్ని ఆపవలసిన అవసరం ఎంతైన ఉంది. అందువల్ల ఇక్కడ ఉన్నటువంటి అనామలిని సరిదిద్దాలంటే వాటర్ మేనేజ్‌మెంట్‌ను సరిగా చూడాలి – ముఖ్యంగా ఎన్.ఎస్.ఆయకట్టులో. అది ఒకటి. రెండవది, మైనర్, మీడియం డ్రైయిన్స్‌ను బాగు చేయించి, నీరు సక్రమంగా ప్రవహించేటట్లు చేయకపోతే, ఇప్పుడు చెప్పినటువంటి నియోజకవర్గాల్లోని పంట ప్రతి సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఉంది.

ఇంకొక విషయం, ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ వారికి మనవి చేసేదేమిటంటే, ప్రతి సంవత్సరం ఎన్నో నీళ్ళు వృధాగా పోవడం చూస్తూనే ఉన్నాం. ప్రతి సంవత్సరం సర్‌ప్లస్ వాటర్ డ్రైయిన్స్‌లోనికి పోతున్నది. అయితే అదే సమయంలో ఎల్.ఐ. స్కీమ్స్‌కు శాంక్షన్ లేదని చెప్పి దాటవేస్తున్నారు. అందువల్ల ఇది చాల దురదృష్టకరమైనటువంటి విషయం. ఎల్.ఐ.స్కీమ్స్ శాంక్షన్ చేయకపోవడం వల్ల నీరు ఎక్కువగా సముద్రంలోకి పోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి ఎల్.ఐ.స్కీమ్‌లు ఇవ్వడానికి ఒప్పుకొని, దానికి ఫండ్స్ ఏర్పాటు చేసి, ముఖ్యంగా ఈ డ్రైయిన్స్ వ్యవస్థను ఆధునీకరించి, పంటలు ముంపుకు గురికాకుండా చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. శేషగిరిరావు:- అధ్యక్షా, ఇది చాలపెద్ద విషయం. కాని సమయం లేదు. ప్రతి సంవత్సరం లక్ష ఎకరాలకు తక్కువ కాకుండా, రెండు లక్షల ఎకరాల వరకు ప్రత్యేకంగా కృష్ణా డెల్టాలో ఉన్నటువంటి టేయిల్-ఎండ్ అంతా సర్వ నాశనం అవుతున్నది. అధ్యక్షా, ప్రతి సంవత్సరం రెండు లక్షల ఎకరాల వరకు పంట నాశనం అవుతున్నది. మహత్తరమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చిందని ఒక ప్రక్కన సంతోషపడితే సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ ఎన్.ఎస్. ఆయకట్టు క్రింద లేకపోవడం వల్ల పంట ముంపుకు గురవుతున్నది. ఎన్.ఎస్. ఆయకట్టు క్రింద ఇరిగేషన్‌తోబాటు, డ్రెయిన్ సౌకర్యం కల్పించకపోవడం చాల దురదృష్టకరమైన విషయం. అధ్యక్షా, ప్రభుత్వాలు చాల మిస్టేక్స్ చేశాయి. ఇరిగేషన్‌తోబాటు, డ్రెయినేజ్ సిస్టమ్ లేకుండా ప్రభుత్వం డిజైన్ చేయడంలో చేసిన తప్పు వల్ల ఈ 25 సంవత్సరాల నుండి మేము పడుతున్న బాధల్ని ఇప్పుడైన దూరం చేస్తారా అన్నది మొదటి ప్రశ్న. రెండవది, ఈవేళ అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా - వస్తున్నారు, పోతున్నారు, వెళ్ళిపోతున్నారు. అదే విధంగా ఈవేళ ప్రభుత్వం ఇచ్చిన రిప్లయ్ చూస్తూ ఉంటే డ్రెయినేజ్ డిపార్టుమెంట్‌కు అసలు అవగాహన ఉన్నట్లుగా కనపడటం లేదు. వారంటారు అధ్యక్షా, అసలు కావలసినంత నీరే లేకపోతే డ్రెయినేజ్ సిస్టమ్ ఎక్కడ నుండి వస్తుంది అని. ఇది చాల ప్రమాదకరమైన సమాధానం. మంత్రిగారు చాల సమర్థులు ఇక్కడ ఉన్నటువంటి మంత్రుల్లో అర్థం చేసుకోగల సామర్థ్యం గల వారిలో ఆయన ఒకరు. అటువంటి వ్యక్తి కూడా ఈ సమాధానం మీద ఆయన సంతకం పెట్టడం చాలా బాధాకరంగా ఉంది. ఇక్కడే ఈ సమస్య పరిష్కారం అవ్వాలనే ధోరణిలో మాట్లాడటం లేదు. వచ్చే వారం రోజుల్లో ఒక పూట అసెంబ్లీలో కేటాయించి, ఎం.ఎల్.ఎ.లతో కన్సర్న్‌డ్ ఆఫీసర్స్‌తో ఒక చోట మీటింగ్ వేసి ఈ సమస్యకు పరిష్కార మార్గం చూడాలే తప్ప మరొక ప్రత్యామ్నాయం లేదు. ఇరిగేషన్‌తోబాటు డ్రెయినేజ్ లేకుండా ఉండటం అన్నది సాధ్యమయ్యే పని కాదు. ఆ రోజుల్లో కె.ఎల్.రావుగారు మిత్రాకమిటి లేసి ఈ డెల్టా ఏరియాలో ఉన్న మురుగునీటి వ్యవస్థలో ఉన్న లోపభూయిష్టమైన విధానాన్ని తొలగించేందుకు కొన్ని పరిష్కార మార్గాలు చూపించినప్పటికీ ఈనాడు పరిస్థితి అట్లా లేదు. రెండు రోజుల వర్షాలకే రెండు లక్షల ఎకరాలకు పైగా పంట మునిగిపోతూ ఉంటే, దాని వల్ల ప్రభుత్వానికి ఎంతో నష్టం కలుగుతున్నది. కాబట్టి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. కాబట్టి ప్రభుత్వం చేసినటువంటి తప్పులను సరిదిద్దుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? అంటే ఎన్.ఎస్. క్రింద సరైన ఇరిగేషన్ సౌకర్యం కల్పించడంలో వచ్చిన ప్రమాదాన్ని గుర్తించి, దానిని సరిచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? అధ్యక్షా, రెండవ ప్రశ్న

1.40 | ఏమిటంటే, ఎక్కడ ఎంతెంత నష్టపోతున్నాము? ఈ నష్టం వల్ల రైతులు కోట్ల

మ. | రూపాయలు నష్టపోవడమే కాకుండా ప్రభుత్వానికి రావలసిన పన్నులు అనేక విధాలుగా రాకుండా పోతున్నాయి. మీకు కూడా తెలుసు. ఆ రోజులలో సాగరు ప్రాజెక్టు రూ.460 కోట్లు అయితే అది ఈవేళ రూ.970 కోట్లకు పోయింది. అయినప్పటికీ దీనికి డ్రైనేజ్ సిష్టం పెట్టలేదు. దీనికి ఒక సూచన కూడా చేశాము మేము. సాంబయ్య గారు చెప్పినట్లు కొన్ని ప్రాంతాలలో లిఫ్టు ఇరిగేషనుకు నీళ్ళు లేవంటున్నారు. అది కరక్టే. వరదనీరు

ముంపు వచ్చి మూడు నాలుగు రోజులుండి పోతుంది. కాబట్టి పేరలల్‌గా జి.ఎన్.టి.రోడ్డు ప్రక్కన తవ్వి గుళ్లకమ్మలో దానిని కలిపితే శాశ్వతంగా లిఫ్టు ఇరిగేషను పెట్టుకోవచ్చు. గుళ్లకమ్మలో ఒకరోజు కంటే వరద రాదు. అందువల్ల కొంత వాటర్ పోర్షనును ఈ ఏరియా నుంచి డైవర్టు చేయాలి. అందుచేత దీన్ని గురించి ప్రత్యేకమైన మీటింగు ఒకటి ఏర్పాటు చేయాలి. నిపుణులను పిలవాలి. ఎమ్మెల్యేలను పిలవాలి. అలాగే ప్రకాశం, గుంటూరు జిల్లాల కలెక్టర్లును పిలవాలి. వచ్చేవారంలో ఒక మీటింగును పెట్టి ఈ సమస్యను పరిష్కారానికి కృషి చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నరేంద్రకుమార్, శేషగిరిరావు, సాంబయ్య గార్లు చెప్పారు. టైము తక్కువగా వుంది కాబట్టి సంక్షిప్తంగా రెండు మూడు పాయింట్లు చెబుతాను. నాగార్జున సాగరు ప్రాజెక్టు క్రింద ఈ డ్రైనేజి ప్రాబ్లం చాలా ముఖ్యమైన విషయం. ఒక విషయం దృష్టిలో వుంచుకోవాలి. నాగర్జునసాగరు కట్టేటప్పుడు కెనాల్సు, డ్యాము స్కైమల్టేనియస్‌గా నిర్మాణం చేశారు. అప్పుడు డ్రైనేజి సిస్టం గురించి అసలు ఆలోచించలేదు. దానిలో ఒక మేజర్ మిస్టేక్ జరిగింది. దానిలో 1 నుంచి 14 బ్లాక్సు 15 నుంచి 22 బ్లాక్సు డిఫరెంటుగా వున్నాయి. 1 నుంచి 14 డ్రైఏజికి సంబంధించి సిస్టం ఆలోచించలేదు. 15 నుంచి 22 వరకూ ఆలోచించారు. అది డ్రైనేజి సిస్టం కొంతవరకూ పరిష్కారం కావడానికి ఉపయోగపడింది. నాగర్జునసాగరు క్రింద 4 లక్షల ఎకరాలు ప్రకాశం జిల్లాలోనూ, 6 లక్షల ఎకరాలు గుంటూరు జిల్లాలోనూ వుంది. సీపేజి వాటర్ ఎగ్జిస్టింగ్ డ్రైనేజిలోకి పారడం వల్ల డ్రైనేజి ప్రాబ్లం ఈ మధ్య సాల్వ్ అయింది. మా ప్రాంతంలో హెవీ రెయిన్సు కారణంగా చాలా నష్టం జరిగింది. కాని ఒక్క విషయం, 1990లో ఆనాడు స్కైక్లోను వచ్చినపుడు కోస్తా జిల్లాలలో డ్రైనేజి ప్రాబ్లం సాల్వ్ చేయాలని ప్రపంచ బ్యాంకు నుంచి రూ.750 కోట్లు తీసుకురావడం, అది యిప్పుడు వెయ్యి కోట్లు అయిందనుకోండి. మేజర్ మిస్టేక్ ఎక్కడ జరిగిందంటే, డ్రైనేజి సెస్సు కట్టిన చోటనే డ్రైనేజి వర్క్సు చేపట్టాలని వరల్డు బ్యాంకు నుంచి రెస్ట్రిక్షన్సు ఏమీ లేవు. కాని ఆనాడు ఇంజనీర్సు డ్రైనేజి సెస్సు కట్టిన ప్రాంతాలలోనె ఈ వర్క్సు టేకప్ చెశారు మెజర్ డ్రైన్సు పర్చూరువాగు సాగివాగు అలేరు అప్పేరు వంటివి పర్చూరు నియోజకవర్గంలోనే వున్నాయి. లెఫ్ట్ ఆర్మ్, రైట్ ఆర్మ్ వాటన్నింటికి గుంటూరు జిల్లా నుంచి క్యాచ్‌మెంట్ ఏరియాలకు వినుకొండ, మాచెర్లలో వర్షాలు కురిస్తే సముద్రంలో కలవాల్సిన పరిస్థితి వుంది. అటు చీరాల నియోజకవర్గం, యిటు బాపట్ల నియోజకవర్గం, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాలకు యివి పెద్ద డ్రైనేజి సమస్యగా అయిపోయింది కాని 1990లో సి.ఆర్.పి. క్రింద సగం వాగుల పని చేసి, వదలిపెట్టేరు. అందువల్ల ఈ సమస్య ప్రధానమైన సమస్య అయింది. 1990లో ఇన్‌కంప్లీట్‌గా వదలిపేసినవాటికి టాప్ ప్రియారిటీ యివ్వాలి. తమ దృష్టికి తెస్తున్నాను. మైనర్ డ్రెయిన్స్ వున్నాయి. వరల్డు బ్యాంకు డైరెక్టుగా టేకప్ చేయలేదు. ప్రతిసంవత్సరం రూ.15.20 కోట్లు మైనర్ డ్రెయిన్సుకు ఎలాట్ చేస్తున్నారు. కాని ఖర్చు కావడం లేదు. మైనరు డ్రెయిన్సు రిపేరు చేయకపోతే మేజరు డ్రెయిన్సు చేసినా వచ్చే ఉపయోగం లేదు. ఇచ్చిన

స్టేట్‌మెంటు చదివి వినిపిస్తాను, as there is no drainage flow problem in 1 to 14 block it is very very wrong statement. మేము 10వ బ్లాకులో వున్నాము. టెయిల్‌ఎండ్ ఏరియాలో పర్చూరు, అద్దంకి, మార్టూరు ఏరియాలలో వున్నాము. అప్పేరు, అలేరు, సాగి, కప్పల వాగు యివన్నీ మా ప్రాంతంనుంచి పోవల్సిన అవసరం వుంది. అన్నికూడా 10వ బ్లాకులో వున్నాయి. డ్రైనేజ్ ప్రాబ్లం లేదని డిపార్టుమెంటు వారు చెప్పడం సరికాదు. దీనిని ఆలోచించవలసిన అవసరం వుంది. శేషగిరిరావు గారు సజెస్టు చేశారు, యిది మేజర్ ప్రాబ్లం నాగార్జునసాగరు క్రింది డ్రైనేజి సిస్టం కంప్లీట్ చేయాలంటే అప్పుడు రూ.150 కోట్లు కావాలని ఎస్టిమేటు తయారు చేసినారు. అది రూ.200 కోట్లు కావచ్చునిప్పుడు. Now it may go up for Rs.200 crores. Unless and until you take-up and solve the problems, there is no solvation for this area గుంటూరు, ప్రకాశం జిల్లాలలో నాగార్జునసాగరు కింద డ్రైన్సు రిపేరు చెయకపోతె పొల్యూషను లేదు. అనుకున్న ఉత్పత్తి రాదు. నాగార్జునసాగరు కింద రూ.700-800 కోట్లు ఖర్చు పెట్టాం. డ్రైనేజి కింద మరో వందా యాభై కోట్లు ఖర్చు చేయకపోతే ప్రయోజనం లేదు. ఈసమస్య పరిష్కారం చేయడానికి కోడెల శివప్రసాదరావు గారు మంత్రిగారున్నారున్నారు. మా ప్రకాశం జిల్లాలో మంత్రి లేదు. అందుకని ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలను, కృష్ణా డెల్టాలో ఉన్న అందరు ఎమ్మెల్యేలను సమావేశపరచి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం వుంది. డబ్బేమీ యివ్వడం లేదు. చిన్న చిన్న చేసిన పనులకు కూడా రూ.10-20 లక్షలు బకాయిలు యింకా వున్నాయి. సమగ్రంగా చర్చించి న్యాయం చేయడానికి ఈ సమావేశాల్లోనే ఒక రోజు మీటింగు ఏర్పాటు చేసి పరిష్కారం చేయడానికి కృషి చేయల్సిందిగా కోరుతున్నాను.

(శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఛైర్మన్:- హౌసు 2 గంటలకు ఎడ్జర్న్ చేస్తాను. ఎక్కువ సమయం తీసుకోవద్దు

డా.ఎం.పెదరత్తయ్య (ప్రత్తిపాడు):- అధ్యక్షా, డ్రైనేజి సమస్య మా గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఏ విధంగా వుందో ఒకసారి చూస్తే గాని మీకు తెలియదు. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో సి.ఇ.ఆర్.పి. కింద వరల్డుబ్యాంకు లోను తెచ్చి రూ.700 కోట్లు పెట్టారు. అయితే సరిగ్గా ప్లానింగు చేశారా లేదా అని ఆలోచిస్తే, ఈ యిష్యూ టేకప్ చేయడమే సరైన పంథాలో జరగలేదని వ్యక్తిగతంగా భావిస్తున్నాను. హైలెవెల్ ఎక్స్‌పర్టు కమిటీ వందల కోట్లు ఖర్చు చేసేటప్పుడు థరోగా చేసి, డ్రైనేజి సిస్టం ప్లాను ప్రకారం చేసి వుంటే యిన్ని అనర్థాలు వచ్చివుండేవి కావు. తర్వాత మేజరు డ్రైనేజి మాత్రమే టేకప్ చేస్తామని, మీడియం మైనరు టేకప్ చేయమని అన్నారు. ఇదేం పద్ధతి? ఒక ప్రధానమైన

మీడియం మైనర్ డ్రైనేజీని టేకప్ చేసి, చేసినంతవరకూ అయిన సంతృప్తికరంగా చేసివుండాల్సింది. కాని అది జరగలేదు. టైం బౌండు ప్రోగ్రాం పెట్టి ల్యాండు ఎక్విజిషను లాంటివి, డ్రెయిన్సు రిపేరు చేయడం ఒక పాయింటుగా పెట్టి ఆ విధంగా లోపభూయిష్టంగా వర్కు చేయడం జరిగింది. ఆ తర్వాత, పెద్దలు చెప్పిన విధంగా, ఎప్పుడైనా డ్రెయిన్స్ క్రింది నుంచి వర్కు చేసుకుంటూ పైకి రావాలి. కాని యిప్పుడు బాపట్ల నియోజకవర్గంలో సముద్రంలోకి పోయి డ్రైన్సు చేయకుండా పైన చేయడం జరిగింది. ఈ విధంగా ఒక పద్ధతి అనేది లేకుండా వేలకోట్లు ఖర్చు చేస్తూ, బాధ్యతాయుతమైన ప్లాను, కమిట్‌మెంట్‌తో టేకప్ చేయకపోవడం వల్ల యిటువంటి అనర్థాలు వచ్చాయి. తర్వాత ఆ డ్రైనేజ్ వర్కు జరిగేటప్పుడు లేనిపోని సమస్యలు అంటే, స్ట్రక్చర్సు, బ్రిడ్జిల వంటివి చాల వరకూ డ్యామేజీ కావడం జరిగింది. చిలకలూరిపేట ఒక బ్రిడ్జి కేవలం డ్రైనేజీ వర్కు జరగడం వల్ల డ్యామేజీ జరగడం, దానికి కోటి ముప్పైలక్షలు ఈ ఆరేడు సంవత్సరాల నుంచి చూడగా, చూడగా నాబార్డు శాంక్షను చేస్తామని చెప్పడం జరిగింది. ఏదో
1.50 మ చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఈ విధంగా ఒక పద్ధతి లేకుండా లెవెల్స్ మెయిన్‌టెయిన్ చేయకుండా పనులు చేపట్టడం చాలా దురదృష్టకరం. ప్రాక్టికల్ ఇబ్బందులు ప్రభుత్వం ఏమి చెప్పినప్పటికీ, ఈ రెండు జిల్లాల శాసనసభ్యులు, అధికారులను పిలిచి సమావేశం ఏర్పాటుచేసి డీప్‌గా స్టడీచేసి ముందుగా ఒక ఒపీనియన్‌కు వచ్చిన తరువాత టేకప్ చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. ఇంతకు ముందు జరిగిన సి.ఆర్.పి వర్క్సుకు పేమెంట్ చేయాల్సి ఉంది. అవి కూడా పూర్తి చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఇ.సీతారామమ్మ:- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో డ్రెయిన్లు అంటూ వుంటే అవి నా నియోజకవర్గంలోనే వున్నాయి. నాగార్జున సాగర్ నుండి గానీ, కృష్ణాకెనాల్ నుండి గానీ వచ్చే డ్రైన్లు అన్నీ నా నియోజకవర్గంలోనే నిజామ్‌పట్నం వద్ద బంగాళాఖాతంలో కలుస్తాయి. గతంలో సి.ఆర్.పి. ద్వారా డ్రెయిన్లు త్రవ్వించారు. మేజరు, మైనరు కడా త్రవ్వించారు కానీ ఆనాడు వచ్చిన ఎక్స్‌పర్ట్సు అవి రైతులకు అనుకూలంగా లేకుండా వారి ఇష్టం వచ్చినట్లు డ్రెయిన్లు త్రవ్వడం వలన కొద్దిపాటి వర్షం వచ్చినా కూడా లక్షలాది ఎకరాలు ముంపుకు గురి అవుతున్నాయి. ఈ డ్రెయిన్లు మీద బ్రిడ్జీలు కూడా కొన్నికూలిపోయి, పగలిపోవడం వలన రైతులు అటు ఇటూ వెళ్లేందుకు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. వారి వ్యవసాయ కార్యక్రమాలకు రోజువారీ చాలా ఇబ్బంది కలుగుతోంది. కాబట్టి ఇమీడియట్‌గా ఈ బ్రిడ్జిలు, కట్టాలని రైతులు కోరుకొంటున్నారు. కాబట్టి రైతాంగం కోరికమేరకు వెంటనే ఈ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. సముద్రంలోనికి వెళ్లే డెయిన్లు పై నుండి ఈ చివరకు త్రవ్వడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విధమయిన పరిస్థితి వలన ముంపు వలన జరిగే నష్టం చాలా ఎక్కువగా ఉంటున్నది. ముంపుతో నా నియోజకవర్గం రైతులు నష్టపోతున్నారు కాబట్టి ఈ సంవత్సరం దాళవా పంటకు అనుమతి ఇస్తున్నారా లేదా? రైతాంగాన్ని ఆదుకొనేందుకు గాను దాళవా పంట ఇస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరుతున్నాను. మీరిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె·బాపిరాజు:- అధ్యక్షా, మీరు దయతో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ త్వరగా ముగిస్తాను· ఈ సమస్య చాలా భయంకరమైనది· డెల్టాప్రాంతాలకు అగ్నిపరీక్ష లాంటిది· ఈ సమస్య గురించి సి·ఆర్·పి· వర్క్స్ సుమారు 100 కోట్ల వరకు ఖర్చుచేయడం వల్ల దీనికి కొంతవరకు న్యాయం జరిగింది· కానీ కొంత ప్రాక్టికల్ డిఫికల్టీస్ ఉన్నాయి· మేజర్ డ్రైయిన్సు త్రవ్వారు గానీ మైనర్ డ్రైయిన్సు త్రవ్వలేక పోయారు· త్రవ్విన మేజర్ డ్రైయిన్లకు న్యాయం జరగలేదు· మైనర్ డ్రైయిన్సు త్రవ్వాలనే నిర్ణయానికి వచ్చాము· గత సంవత్సరం వరల్డ్ బ్యాంకు నుండి వచ్చిన డబ్బుతో టేకప్ చేయాలని ముఖ్యంగా వెస్ట్ గోదావరి జిల్లాలో నిర్ణయించి తరువాత, జన్మభూమి కార్యక్రమాలకు లింక్ పెట్టి ఆఖరుక్షణంలో టెండర్లు పిలిచిన తరువాత వర్క్ ఆర్డర్ ఇచ్చిన తరువాత పోస్ట్‌పోన్ చేయడం జరిగింది· జిల్లా డి·పి·ఆర్· మీటింగ్ కూడా ఈ విషయం గురించి ఏర్పాటుచేయడం జరిగింది· గత సంత్సరం అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తూ డెల్టా డ్రైనేజిలకు జన్మభూమి కార్యక్రమానికి ముడి పెట్టవద్దని కోరాము· మాకు సంత్సరానికి నెలా పదిరోజుల టైమ్ మాత్రమే ఉంటుంది కాబట్టి ప్రాక్టికల్‌గా ఇబ్బంది ఉంది అంటే శాసనసభలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు· డెల్టాలలో చేసుకోవచ్చు అని చెప్పి ఆఖరుక్షణంలో క్యాన్సిల్ అయినందున చాలా ఇబ్బంది కలిగింది· ముఖ్యంగా గొతేరు డ్రైయిన్ వలన 10 వేల ఎకరాలు మునిగిపోయే ప్రమాదం ఉంది· డెల్టా డ్రైయిన్లలో ఒక విచిత్రమయిన పరిస్థితి ఉంది· రవీంద్రగౌడ్ గారు కూడా ఈ విషయం చెప్పడం జరిగింది· పంటకాలువలలో ఎంత నీరు వుంటుందో డ్రైయిన్లలో కూడా అంతేనీరు ఉంటుంది· వాడిన ఎక్స్‌ట్రానీరు వీడిపెట్టి ఫ్రెష్‌గా వుండాలని డ్రైయిన్ వదులుతారు· ఖమ్మం జిల్లా నుండి గానీ, వరంగల్ నుండి కాని డ్రైయిన్సు కొల్లేరు మీదుగా మాకు వస్తాయి· మంత్రిగారు మా ఇబ్బందిని నివారించాలని కోరుతున్నాను· డ్రైనేజి విషయంలో పెదరత్తయ్యగారు ఒక సలహా ఇచ్చారు· ఈ సమావేశాలు పూర్తయ్యేలోపల శాసనసభలోని కమిటీహాలులో ఈ విషయం గురించి విశదంగా చర్చించేందుకు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను· టెక్నికల్ కార్యక్రమాలన్నీ కూడా డిసెంబరు 31 లోపల పూర్తిచేసి, మే నెలవరకు పనులు పూర్తి చేయిస్తామని గతంలో ముఖ్యమంత్రిగారిని అడిగితే వారు ఈ విషయంలో హామీ ఇవ్వడం జరిగింది· ఆ హామీ ప్రకారం ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను·

శ్రీ కె· సుబ్బరాజు:- అధ్యక్షా, గౌరవసభ్యులు, గుంటూరు జిల్లా నుండీ ఇతరప్రాంతాల నుండి చాలా విలువయిన సూచనలు చేశారు· ప్రధానంగా డ్రైయినేజి వ్యవస్థను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో రైతాంగం పెద్దఎత్తున ఆందోళన చేస్తున్న విషయం ప్రభుత్వం గుర్తుంచుకోవాలి· ఒక సలహా ఇస్తాను· ఒక టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకొని ఆయా జిల్లాల శాసనసభ్యులను, టెక్నికల్ ఎక్స్‌పర్ట్లను కూర్చోబెట్టిదశలవారీగా

ఏ రకమయిన పథకాల ద్వారా అభివృద్ధి చేయాలి అనే కార్యక్రమం తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా జాప్యం జరగకుండా నిర్దిష్టమయిన సమయం కేటాయించి ఆ రకమయిన పద్ధతిలో ఈ వ్యవస్థను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.రామచంద్రరావు (తాళ్ళరేవు):- స్పీకర్ సర్, ఈ డ్రయినేజీ వ్యవస్థ చాలా ముఖ్యమయిన సబ్జక్టు. డెల్టా ప్రాంతాలలో ఈ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన మనం ఎంతోపంట నష్టపోతున్నాము. 1993-94 సంవత్సరంలో సి.ఆర్.పి ద్వారా మేజర్, మైనర్ డ్రైన్లు త్రవ్వారు. మైనర్ చాలావరకు త్రవ్వలేదు. రెవిన్యూ, లోకల్ డ్రయిన్లు కూడా త్రవ్వలేదు. వీటికి ప్లాన్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఎంత తక్కువ వర్షాలు కురిసినా పంట మునిగిపోయి, పండించేపంట నాశనం అవుతోంది. ఎన్ని వందల కోట్ల రూపాయల పంట నష్టపోతున్నామో ప్రభుత్వానికి అంచనా ఉందా? వేలాది కోట్ల రూపాయలు నష్టపరుస్తున్న ఈ వ్యవస్థకు వెంటనే నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. తూర్పు గోదావరి జిల్లాలో చాలావరకు మీడియం, మైనర్, లోకల్, రెవిన్యూ డ్రయిన్లు త్రవ్వవలసిన అవసరం ఉంది. గతములో అడిగినపుడు వరల్డ్
2.00 మ. బ్యాంకులో పెట్టామని అన్నారు. సంతోషమే. లాస్టు ఇయర్ త్రవ్వలేదు. లాస్టు ఇయర్ తక్కువ వర్షాలకు పంట నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పుడు నవంబరు నెల నడుస్తోంది. బాపిరాజుగారు చెప్పినట్లుగా డిసెంబరు నెలలో టెండర్లు పూర్తి చేసుకోకపోతే నెక్స్టు ఇయర్‌కు ప్లాన్ చేసుకోలేము కాబట్టి టెండర్ల పని ఈ డిసెంబరులోనే పూర్తి చేసుకోవాలి. గవర్నమెంటు నుంచి ఎక్కువ నిధులను కేటాయించినట్లయితే రైతాంగాన్ని ముంపు బారినుంచి కాపాడుకోవడానికి అవకాశం వుంటుంది. గత నాలుగైదు సంవత్సరాల నుండి వరల్డ్ బ్యాంకు నుంచి వచ్చే నిధుల పైన ఆధారపడడమే తప్ప ప్రభుత్వ పరంగా ఎటువంటి నిధులు కేటాయింపూ చేయడం లేదు. అందువల్ల ముంపు ప్రాంతాలలో వుండే రైతులను ఓదార్చలేకపోతున్నాము. రైతులు చాలా బాధ పడుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని తాళ్ళ రేవు నియోజకవర్గం ముంపుకు ముందుగా వుంటుంది. సముద్ర తీర ప్రాంతం కాబట్టి అక్కడ ఎక్కువ నిధులను కేటాయించాలి. గతంలో మేము ఎన్నో సార్లు విన్నపాలు చేశాము. దొర్లకాలువ మీడియం డ్రయిన్ ఇంతవరకు త్రవ్వలేదు, అది త్రవ్వాలని కోరుతున్నాను. అలాగే నక్కతిప్ప, మేమవరం గునిపూడి డ్రయిన్‌లను ఇందులో ఇన్‌క్లూడ్ చేయలేదు. వాటిని కూడా ఇందులో ఇన్‌క్లూడ్ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ కె.వెంకట్రావు (మల్లేశ్వరం):- అధ్యక్షా, కృష్ణా జిల్లాలోని మల్లేశ్వరం నియోజక వర్గంలో మేజర్ డ్రయిన్ అయిన లజ్జబండ అనే డ్రయిన్ వుంది. దాని క్రింద 2, 3 సంవత్సరాల నుండి 15,000 ఎకరాలు ముంపుకు గురవుతోంది. ఇటువంటి పరిస్థితులలో గత 2 సంవత్సరాలనుండి ఆ డ్రయిన్స్ రిపేర్లగురించి ప్రభుత్వాన్ని కోరడం

జరుగుతోంది. కాని. ఈ డ్రెయిన్‌ను గతంలో నేను 1985లో శాసన సభ్యుడిగా వున్నప్పుడు మొట్టమొదటిసారిగా త్రవ్వించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకూ వాటికి మరమ్మతులు జరగలేదు. 63 మైనర్ డ్రెయిన్లు 4 మీడియం డ్రెయిన్లు, 1 మేజర్ డ్రెయిను వున్నాయి. ఈనాడు జన్మభూమి కార్యక్రమం క్రింద అనుకోని విధంగా కొన్ని డెయిన్లు త్రవ్వి అందులో మురుగునీరు వదలడం జరుగుతోంది. అది ఎఫెక్ట్ అయిన పరిస్థితులలో 25,000 ఎకరాలలో వున్న క్యాచ్‌మెంట్ ఏరియాలలోని మురుగునీరు ఇందులోకి దిగుతూ వుంది. మొన్న కూడా డి.డి.ఆర్.సి.లో మంత్రులను కోరడం జరిగింది. ఆ డ్రెయిన్లు రిపేరు చేసి నా నియోజక వర్గంలో ముంపును నివారించవలసిందిగా నేను కోరుతున్నాను. మంత్రిగారు ఆ డ్రెయిన్స్ రిపేర్స్ చేయడానికి హామీ ఇవ్వవలసిందిగా కోరుతూ మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ పి.రామారావు (చీరాల):- అధ్యక్షా, ప్రకాశం జిల్లాలోని మా చీరాల నియోజక వర్గంలో డ్రెయినేజ్ వ్యవస్థ సరిగా లేని కారణంగా జరుగుతున్న పంట నష్టం గురించి మాట్లాడే ముందు రొంపేరు డ్రెయిన్ కోసం ప్రపంచ బ్యాంకులో రు.6.00 కోట్లు శాంక్షన్ చేయించినందుకు ప్రప్రథమంగా మంత్రివర్యులకు నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. తరువాత చీరాల నియోజక వర్గంలో ప్రతి సంవత్సరం కూడా రొంపేరు డ్రెయిన్స్, అదే విధంగా పర్చూరు వాగు ఆపైన వున్న మార్టూరు నియోజక వర్గంలోని సంతమాగులూరు, బల్లికురువ, ముండ్లమూరు ఆపైన వినుకొండ, మాచర్ల ప్రాంతాలనుండి వచ్చే నీరు అంతా కూడా పర్చూరు వాగు, రొంపేరు డ్రెయిన్లనుండి సముద్రంలోకి చీరాల నియోజక వర్గం ద్వారా పోతుంది. గత 40, 50 సంవత్సరాల నుండి ఈ విధంగా జరుగుతూ వుంటే, ప్రతి సంవత్సరం కూడా 20,000 ఎకరాలు మునిగిపోతున్నాయి చీరాల నియోజక వర్గంలో the Drainage Department utterly failed to highlight the problem to the Government చీరాల నియోజక వర్గంలో డ్రెయినేజ్ వ్యవస్థ సరిగా లేని కారణంగా ఇంత నష్టం జరుగుతోంది, వీటిని ఇంప్రూవ్ చేయవలసిన అవసరం వుందని ప్రభుత్వాన్ని కన్విన్స్ చేయడంలో డ్రెయినేజ్ డిపార్ట్‌మెంట్ అట్టర్‌గా ఫెయిల్ అయిందని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే మొన్న ఒకటిన్నర నెలలు, రెండు నెలల క్రితం పడిన వర్షాలలో రోజున్నర పాటు పడిన వర్షానికి లక్షల ఎకరాలు మునిగిపోవడమే కాకుండా పర్చూరు, కారంచేడు, వేటపాలెం మండలాలు జల దిగ్బంధంలో వుండిపోయాయి. ఆర్.అండ్.బి. రోడ్లు కాని, పంచాయత్ రోడ్లు కాని కంప్లీట్‌గా నీటిలో మునిగిపోయాయి. ఆ నీరు అంతా వచ్చి చీరాల పట్టణంలో 9 వార్డులను దాదాపుగా 6 నుండి 7 అడుగుల మేరకు ముంచివేసింది. కంప్లీట్‌గా ఇళ్ళు మునిగిపోయాయి. 50,000 మంది జనాభా దాదాపు 10 రోజులపాటు ఎక్కడో వేరే చోట షెల్టర్‌లో తల దాచుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఇటువంటి విపత్తు దాదాపుగా 4, 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతూనే వుంది. ఒక రోజు వర్షానికే అంత విపత్తు జరుగుతూ వుంటే,

నాగర్జునసాగర్ రైట్ కెనాల్ ఆయకట్టునుంచి వచ్చే నీరు రొంపేరు డ్రెయిన్ ద్వారా సముద్రంలోకి పోవలసిన అవసరం వుంది. ఆ రోజున రొంపేరు డ్రెయిన్‌కు పారలెల్ డ్రెయిన్ త్రవ్వాలని గవర్నమెంటు ప్రతిపాదించి ఈ ఎక్సపిండచర్ తట్టుకోలేని కారణంగా డ్రెయిన్స్ త్రవ్వలేదు. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ డ్రెయినేజ్ వర్షపు నీరు వచ్చి చీరాల పట్టణాన్ని ముంచివేస్తుంటే ఎందుకు డ్రెయినేజ్ డిపార్ట్‌మెంట్ పట్టించుకోలేదు? జనాభా చనిపోయే పరిస్థితి వుంది, ఇళ్లు కూలిపోయే పరిస్థితి వుంది. దీనికి ప్రయారిటీ ఇచ్చి వర్క్స్ చేయించవలసిన అవసరం వుండగా డ్రెయినేజ్ డిపార్ట్‌మెంట్ ఎందుకు ప్రభుత్వాన్ని కన్విన్స్ చేయించలేదని అడుగుతున్నాను.

ఇకనైనా సరే ఇప్పుడున్న వేటపాలెం స్ట్రెయిట్ కట్, ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్, ఈ 2 స్ట్రెయిట్ కట్‌లే కాకుండా చీరాల నియోజక వర్గంలో ఇంకొక స్ట్రెయిట్ కట్ కావాలి. సి.ఇ. నియోజకవర్గంలో పర్యటన చేశారు ఆ సందర్భంగా వారికి, ఎస్.ఇ.గారికి ఇ.ఇ.ఇ.గారికి మేము ఎక్స్‌ప్లెయిన్ చేశాము. వారు వ్రాసుకున్నారు. కప్పల వాగును రొంపేరులో కలపకుడా ఒక స్ట్రెయిట్ కట్‌ను త్రవ్వని పక్షంలో ప్రతి నాలుగైదు సంవత్సరాలకూ మా పట్టణాలు మునిగిపోవడం, పంట విషయం ప్రక్కన పెడితే ఇళ్లు కూడా మునిగిపోయి ప్రాణ నష్టం జరగడానికి అవకాశం వుంది. డ్రెయినేజ్ డిపార్ట్‌మెంట్ వారు ఒక ప్రత్యేకమైన ప్లాన్ గీసి గవర్నమెంటు చేత అప్రూవ్ చేయించవలసిన బాధ్యత వుంది. రొంపేరు లెఫ్ట్ ఆర్మ్ త్రవ్వి ఇప్పటికి 40 సంవత్సరాలు అయింది. 40 సంవత్సరాల నుంచి .... ఇప్పుడు వర్క్స్ శాంక్షన్ అయి వున్నాయి. వచ్చే సంవత్సరం త్రవ్వుతారనే ఆశాభావంతో వున్నాం. రొంపేరు డ్రెయిన్స్ త్రవ్వకాలలో పారలెల్ డ్రెయిన్‌ను ఇన్‌క్లూడ్ చెయ్యలేదు. పారలెల్ డ్రెయిన్‌ను త్రవ్వకపోతే ఇదే పరిస్థితి పునరావృతం అయ్యే అవకాశం వుంది. కాబట్టి పారలెల్ డ్రెయిన్‌ను దీంట్లో కలపాలని కోరుకుంటున్నాను.

ఈ రొంపేరు డ్రెయిన్ సిస్టమ్‌ను ఈపూరిపాలెం స్ట్రెయిట్ కట్, వేటపాలెం స్ట్రెయిట్ కట్ ను ఒక అదనపు స్ట్రెయిట్ కట్‌తో కలుపుకుని ఒక ప్రత్యేకమైన పథకం తయారు చేయకపోయినట్లయితే చీరాల నియోజక వర్గంలో ప్రతి నాలుగైదు సంవత్సరాలకు ఒకసారి పట్టణంలో వరద ఈనరు వచ్చి, మా దగ్గర వర్షం పడకపోయినప్పటికీ, ఎక్కడో గుంటూరు ప్రకాశం జిల్లాలలోని అప్‌లాండ్స్‌లో వున్న నీరు మా నియోజక వర్గంలోని పట్టణాలను ముంచేస్తున్నాయి కాబట్టి దీనిని అత్యవసరమైన విషయంగా తీసుకుని ప్రత్యేకమైన పథకం తయారు చేయవలసిందిగా కోరుకుంటున్నాను. మొన్న వచ్చిన
2.10 వరదలప్పుడు మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీ రామకిషన్ రావు వచ్చి చూడడం జరిగింది
మ. అరడుగుల నీరు నిలిచిపోయి ఉంటే వారు జీపులో ప్రయాణం చేయడం జరిగింది. మీకు అవసరమనుకుంటె వారి సలహా కూడా తీసుకోండి. ఇటువంటి ఇబ్బంది మా ప్రాంతములో ఉంది కాబట్టి వెంటనే మా సలహాలు తీసుకొని మేము చెప్పిన అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో నాగార్జునసాగర్ క్రింద భాగంలో ఉన్న డెల్టా ప్రాంతంలోని వర్షం నీరు, మరియు నాగార్జునసాగర్ సీపేజ్ వాటర్‌తో సహా లక్షలాది ఎకరాలు ముంపుకు గురౌతున్నాయి. నాగార్జునసాగర్ సిస్టంలో డ్రెయినేజ్ సిస్టం ఇంక్లూడ్ చేయకపోవడం వల్ల ఈ నీరు ఆ నీరు వల్ల పంటపొలాలు ముంపుకు గురి కావడం తద్వారా రైతులకు తీవ్ర ఇబ్బందులౌతున్న విషయాలు సభ్యులు చెప్పారు. గతంలో ప్రపంచ బ్యాంకు నిధులతో చేసిన మేజర్ డ్రెయిన్స్ అన్నీ చాలా భాగం త్రవ్వడం జరిగింది. మీడియం డ్రెయిన్స్‌లో కొన్ని భాగాలు చేయలేకపోయాము. స్ట్రక్చర్స్ కూడా డిస్చార్జ్‌కి తగ్గట్లు డెవలప్ చేసుకోలేకపోయాము. ఆరోజులలో ఉన్న సమయానుకూలంగా కేవలం ఎర్త్ వర్క్స్ మాత్రమే పూర్తి చేశారు. స్ట్రక్చర్స్ ఇంప్రూవ్‌మెంట్ జరగలేదు. మిగిలిన భాగాలను పూర్తి చేసుకోకపోతే త్రవ్వినటువంటి డ్రెయిన్స్ ఉపయోగంలోకి వచ్చే పరిస్థితి లేదని గౌ.సభ్యులు గుర్తించాలని మనవి చేస్తున్నాను. మైనర్, మీడియం డ్రెయిన్స్ పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. దాని గురించి ఈ ప్రభుత్వం మొన్న వచ్చిన సైక్లోన్ ప్రాజెక్టులలో వాటికి పూర్తి కేటాయింపులు చేయడానికి రూ.77 కోట్లతో డెల్టా సిస్టంలో ఉన్న మైనర్ డ్రెయినేజ్ సిస్టంకి కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. పైసలు వచ్చాయి. పెద్దలు చెప్పినట్లు వాటిని త్వరితగతిన పూర్తి చేసుకొంటే కొంత కార్యక్రమానికి వెసలుబాటు వచ్చే అవకాశం ఉంది. రొంపేరు, ఈపూరు, వేటపాలెం, ఓగేరు మిగినవి మొత్తం డ్రెయిన్లలో కొంత భాగం పూర్తి చేసుకోలేకపోవడం వల్ల ఆ ప్రాంతాలు వరదముంపుకి గురౌతున్నాయి. ఈ సంవత్సరం గుంటూరు జిల్లాలో 310 డ్రెయిన్స్‌కి గాను రూ. 610 లక్షలు, ప్రకాశం జిల్లాలోని రొంపేరు, ఈపూరు, వేటపాలెం డెయిన్స్‌కి రూ.616 లక్షలు కేటాయించాము. ప్రకాశం జిల్లాలో మైనర్ డ్రెయిన్స్‌కి రూ.130 లక్షలు కేటాయించడం జరిగింది. ఇంకా మేజర్, మీడియం డ్రెయిన్స్‌కి సంబంధించి సవివరమైన వివరాలు రావాలంటే ఆ శాసనసభ్యులతోనూ సంబంధిత అధికారులతోనూ సవివరమైన సమావేశం ఏర్పాటు చేయాలని సభ్యులు చెప్పారు. దీర్ఘకాలికమైన ఈ సమస్యను తీర్చడానికి ఆయా ప్రాంతాల శాసనసభ్యులతోనూ నేను ఈ సమావేశాలలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి దానికి కావాల్సిన ఎక్స్‌పర్ట్ కమిటీని నిర్ణయం చేసి ఆ ప్రాంతాలకు పంపించి ఆ ప్రాంతములోని డ్రెయిన్స్ ఏకీ సకాలంలో పూర్తి చేయాలన్నది నిర్ణయించి ఆ రకముగా మాస్టర్ ప్లాన్ తయారుచేసి కావల్సిన నిధులు సమకూర్చుకొని ఒక పద్ధతి ప్రకారంగా చేయడానికి మీతో సమావేశం ఏర్పాటు చేసి తదుపరి నిర్ణయాలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తూ వెంటనే ఈ సమావేశ కాలంలోనే నేను సమావేశం ఏర్పాటు చేస్తానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనికి కావలసిన పూర్తి వివరాలలో అందరినీ రమ్మని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Chairman:- Now the House is adjourned to meet again at 9.00 A.M. on 24th November, 1997.

(The House then adjourned at 2.14 P.M. to meet again at 9.00 A.M. on Monday, the 24th November, 1997.)

పేజి నెం.


9. ప్రభుత్వ బిల్లులు:

(1) 1997, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (మూడవ సవరణ) బిల్లు. : 448

(2) 1997, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు (రెండవ సవరణ) బిల్లు. : 448

(3) 1997, ఆంధ్రప్రదేశ్ రోడ్ల అభివృద్ధి సంస్థ బిల్లు. : 449

(4) 1997, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు. : 449

(5) 1997, ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వ విద్యాలయ (సవరణ) బిల్లు. : 550

10. రూల్-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము: : 550

"గుంటూరు జిల్లాలో మురుగు నీటిపారుదల వ్యవస్థ సవ్యంగా లేనందున సంభవించిన నష్టాన్ని గూర్చి." :

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."